శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః.

ధర్మరాజవిజయము

నెల్లూరుజిల్లా దర్శితాలూకా చిన్నగూడూరు నివాసుం డగు శ్రీ సీతారామచంద్ర వరప్రసాదలబ్ధకవితా విద్యా విశారదుడగు నారాయణ సుబ్రహ్మణ్య కవి ప్రణీతము.

చిన్న గూడూరు నివాసులగు బ్రహ్మశ్రీ శ్రీమాన్ ఆళ్వార్ల గోవర్ధనం నర్సింహాచార్యులగారి చేతనున్ను కోటపాటి నివాసుండగు నూతలపాటి అప్పయ్యగారి చేతనున్ను ప్రమాదిజనిత దోషంబులు లేకుండునట్టుల బరిష్కరింపబడియె.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాల యందు
బి. కే. స్వామిచే ముద్రింపం బడియె.

1913.



శ్రీరాములు.
శుభమస్తు.
శ్రీలంబోదరాయ నమః.
శ్రీశారదాంబాయనమః.

ధర్మరాజవిజయం.

శ్రీమద్యంజనిసూను ఘంఘ్రియుగముల్ సేవింప సద్భక్తిచే। సౌమిత్రుం డొకవైపునందున మహీజాదేవి వామాంకమం। దామోదింపగ తమ్మలూరిపురమం దానందుఁడౌ రాముఁడున్। బ్రేమన్ రాఘవ రాయు బ్రోచు శిరులన్ బెంపొందగన్ నిత్యమున్.

శ్రీవైదర్భియురాధికార మణియున్ సేవించి వింజామరల్। వీవన్ వేణువుపాణిపల్లవమునన్ వేలంగ గోపాంగనా। భావంబుల్ రమియింప యోగిజనముల్ పద్మాక్షుదేవేశయం। చేవేళ న్నుతిశేయవెల్గు హరి రక్షించున్ రాఘవామాత్యునిన్.

దర్వు - శంకరాభరణం - అటతాళం.

వేణుగోపాలా ఆశ్రిత దీనపాలా శ్రీ॥ వేణుగో॥
గానలోలా కాంచనచేలా మానిత గుణజాలా బ్రోవవదేలా॥ వేణుగో॥
యిందిరానందా నందకుమారా మందరగిరిధారా యిందురావేరా॥ వే॥
వినుత సూరిజన తమ్మలూరీ వనజాక్షా శౌరీ దనుజవిదారీ వేణుగో

చ. రవికుల పుంగవుండనుచు రంజిలుచుం జని సాగరంబునున్
జవమున దాటి లంకనవి శంకితబుద్ధినిజొచ్చి యందు తా
నవనిజగాంచి యుంగరము నాయమకిచ్చియు వేగవచ్చి భూ
ధవునకుదెల్పు వాయుజుడు దద్దయు రాఘవరాయుబ్రోవుతన్.

లక్ష్మీ స్తుతి.

క. హరివక్షస్థలవాసిని సరశిజదళనేత్రి చంద్ర సమవదనాయిం
దిరయిందిందిరవేణీ వరములొసగు మమ్మ రాఘవామాత్యునకున్.

సరస్వతి స్తుతి.

క. పలుకులవెలదిరో నిను మది
దలచెద మద్వాక్కునందు దయతో నిలుమా
వలశిన శబ్దంబులు నా కలవడగానిమ్ము వాణి యళికులవేణీ.

విఘ్నేశ్వర స్తుతి.

క. గజవదన పాశుహస్తా త్రిజగన్నుత దివ్యచరణ దీనశరణా
భుజగాభరణా నేనీకు జోహారులొనర్తు బ్రోచికోరక లీవే.

కవి స్తుతి.

క. పన్నుగను కాళిదాసుని నన్నయభట్టార్యు దిక్కనను సోంభుని పె
ద్దన్నను భాస్కరుసోముని సన్నుతిగావింతు నాంధ్ర సత్కవివరులన్

వ. ఇట్లు దేవతా స్తుతియు సుకవిజననుతియుం గావించి యీ ధర్మరాజ విజయంబను నాటకంబు శేయ నారంభించి తందు కథా వృత్తాంతంబు సభికులకెరుంగింప ముందు సూత్రధారి ప్రవేశము.

దరువు.

రామరమావరకామితఫలదా సామజవరదా దేవేశా
రామదనుజవీరామరవికులాబ్ధి సోమతమ్ములూరి ధామ శ్రీరామా.

మాటలు.

ఎవరయ్యా మీరు? వరే నేను సూత్రధారిని. ఇందులకెందు కరుదెంచిన వారలు? యీరోజు జరుగు నాటక కథావృత్తాం తంబు సభికుల కెరుంగింప వచ్చినవాడా. అయితే కానిమ్ము. వరే యింకను నటీ రాదాయె. ఓనటీ రమ్ము. వచ్చుచున్న దానను.

నటీ ప్రవేశము దరువు.

రామచంద్ర ప్రభో మహారాజ్ రామచంద్ర ప్రభో మహారాజ్ భీమవిక్రమో ద్ధామ తమ్ములూరి రామచంద్ర ప్రభో మహారాజ్ ఖండన పండిత మార్తాండ వంశదీపనే దండవరద రాదా వాదా రాదా దయ రామ.

దీనపాల గానలోల మానిత గుణజాల జ్ఞానశీలము నిజనాను కూలా చలా మేలర రామ చంద్ర.

పరగ సుబ్రహ్మణ్య కవిని నరశివరము లిచ్చు రామచంద్ర.

మాటలు.

సూత్రధారి నటిం జూచి నటీ యింత కాలయాపనం బేల జరిగె. సూత్రధారీ నేను నాటకపాత్రలను తయారు చేయుచు నాటకం బేదియైనది యెరుంగక యోచించు చున్నదాన.

సూ॥ నటి॥ యెరుగవా భారత మందలి నరణ్య పర్వములో నుండు సైంధవ పరిభవంబును ధర్మరాజు విజయంబును అను కథ మరచితివా ఏమి. ధర్మరాజ విజయంబను క్రొత్త నాటకంబె వ్వరు రచియించిరి? నటి చెప్పెద విను.

కవి వంశావళి.

సీ. వైదికాచార సద్వర్తన ధీరుండు నారాయణాన్వయార్ణవహిమాంశు । డతిశాంతుడమలుండు, హితమతి కౌండిన్య గోత్ర పవిత్రుండు పాత్రధనుడు । పిచ్చయార్యుండన బెంపొంది యల్లమాంబను వివాహంబయి ఘనత నిష్ఠ । సద్వ్రతంబులు సల్ప సరసు లుత్తము లిరువురుచు సుబ్రహ్మణ్యవర నృశిహ్వలలితరూపుల వేంకట లక్ష్మమాంబ । లక్ష్మి నరసమ్మలనుగాంచె లలితయుతుల । నందు నగ్రజు డార్యపూజాగ్ర ఘనుడు । శ్రీరమావరు సత్పాద శేవ పరుడు.

వ. వా రిరువురును ప్రవర్థమానులై,

ధర్మరాజ విజయం.

క. దనరగసుబ్రహ్మణ్యం డును కవితన్మశింహ్వాశాస్త్రి యురుతర కావ్యం
బును నేర్చిరి వినయాపను
లనఘులు నారాయణాన్వయంబు వెలుగగన్.

వ. అందగ్రజుండగు.

క. వర సుబ్రహ్మణ్య కవీశ్వరుడు జయద్రథుపరాభవంబను కథతా
ధరచింతలవుడి వంశోద్ధరు రాఘవమంత్రికంకితంబుగ నిచ్చెన్.

మాటలు.

ఏమీ సూత్రధారి ఎవ్వరా పురుషుండు మహా పుణ్యుండు కృతి నందెగా తత్సుకృతం జేమనవచ్చు.

చ. చెరువులు ద్రవ్వయుటన్ ధనము జేర్చియు దాచుట బ్రాహ్మణాళికిమం
దిరముల నిల్పి సంపదలు తీరనివిచ్చుట దేవళంబు లే
ర్పరచి ప్రతిష్ఠ శేయుటయు భాసురమా వనిబెంచుటన్ కృతిన్
స్థిరమతి నందుటన్ జలసుదీర్ఘిక నుంచుట సప్తసంతతుల్.

మాటలు. ఇట్టి సప్త సంతానములలో చిరకాలంబు నిలుచు కృతి సంతానంబు వడశగా నమ్మహాత్ము చరితంబు పాపహారంబుగాన నంతయు నెరింగింపు.

సూత్రధారి వాక్యం.

నటి వక కృతి సంతానంబే కాదు సప్త సంతానంబులు వడశె నట్టి దశ దిశ ప్రకాశమాన సమాన యశోవిశాలుండగు శివ్వసుంధ రామరశ్రేష్టుని చరితంబు అరుమ నహా నెరింగించెద విను.

గీ. శ్రీకరంబగు నెల్లూరి జిల్లయందు
ధర్మపరులుండు నాదశీ తాలుకాలో
మేటి నగరంబు యాశ్రిత కోటికాట
పట్టునై యొప్పు తమ్మలూర్పట్టణంబు.

దర్వు - జంఝూటి - అట.

వారి జాతిరోవినవె తమ్మాలూరి పట్టణ వాసులూ
ధీరులమల కృపాపరులు నౌదారులార్య చరిత్రులూ
స్నాన సంధ్యాద్యనుష్టాన ధుర్యోలు పూరి బ్రాహ్మణుల్
దీనజన రక్షకులు సంతస మానసుల్ సత్ క్షత్రియుల్
కోటులకు పడుగెత్తి వెలశిన మేటి ధనికులు వైశ్యులూ
మాటదప్పక విబుధ శేవల తోటి మెలగెడు శూద్రులూ
కోరి రాఘవరావు నేలిన ధీరుడౌ శ్రీరాములన్
జేరిగీతముపాడి మంగళహారతులు నిడుకాంతలున్॥ వారి॥

వ. మరియును.

గీ. శ్రీ సమృద్ధి పరులు శ్రితజనపోషులు
సత్యధర్మరతులు శాంత మతులు
దళిత దురితులన్న దాన ధురీణులు శా.
వినుతయశులు నారువేల వారూ. స్త

వ. అట్టి యార్వేల వారియందు.

శా. శ్రీమత్కౌశికగోత్ర సంజనితుడక్షీణప్రభావో దయా
దామోదారుడరాతి భీకరుడు సద్ధర్మాత్ముడా నందుడున్
భూమిన్ చింతలపూడివంశ కలశాంభోరాశిసోముండనన్
గామాన్యుండయి రాయలప్ప వెలశెన్ గంజాక్షు శేవార్థియై.

సీ. ఆరాయలప్ప కులసతి సారసదళనేత్రి భర్తృ సౌఖ్యాన్విత సదా
దార సుగుణాఢ్య గౌరి పారాయణ నాకుస్థిపి పాపను దేవి.

వ. అట్టి సుగుణ సంపదభిరాముయగు.

క. జాయా సహితుండై యా
రాయులు సంతసము ధర్మరక్షణ వ్రతముల్
ధీయుతుడు శేయగలిగెన
పాయము లేకుండ సుబ్బయా మాత్యుండున్.

ధర్మరాజ విజయం.

వ. ఆకుల పావనుండు.

ఉ. సంతత దానశీలుడతి శాంత తపోనిధి నిర్మలాత్ముడ
త్యంత కుతూహలుండు పరదార వివర్జితుడార్య సేవనా
చింతనధీవిశారదుడు సింధురవైరిబలుండటంచు వ
ర్ణింతురు సుబ్బరావు గుణ బృందము గన్గొని ధర్మరాజుగాన్.

గీ. అమ్మహాత్ముని రాణిసుగుణముల దొంతి
చారుతమ హేమవల్లిభా స్వాతసుశాంత
పద్మనేత్రులకెల్ల మేల్బంతియనగ
వెలయు లక్షణకాంతాంబ వెంకమాంబా.

క. వారి రువురుగాంచిరి సుకు
మారుల ధీరుల సుపుణ్యమహిమోన్నతులన్
చారుల వంశోద్ధారుల
నారుగ్గురు సుతుల చక్కగానందముగన్.

వ. వారల నెరింగించెద.

సీ. దర్పదూరుండు శ్రీయుత ప్రతిచరితంబు లెప్పుడు పఠియించు నప్ప
మంత్రి । సూర్యమంత్రి యాస శుభవాగ్విశారదుం డొప్పుల కుప్ప
రాయప్ప మంత్రి । యెక సక్కెమునకైన వికటంబులాడక నిక్కం
బు బలికెడు యక్క మంత్రి । హితమతి నాశ్రితతతి బ్రోచు చతు
రుండు నతినీతిశాలి సీతయ్యమంత్రి । సుగుణములదొంతి వేంకట
సుబ్బమంత్రి । కార్యసాధకుడైన వేంకయ్య మంత్రి । యనెడు
నార్వురవడశె సన్వయమును వెలుగు । సుతుల ప్రవిమల తేజుల
సుబ్బరావున్.

వ. అందగ్రజుండగు నప్ప మంత్రి.

సీ. శ్రీమీర భువికీర్తి చెన్నొంది వెలిగెడు । నార్వుల వారిలో నతి
శయించి । సత్యక్షమాశాంతి శౌచదానంబుల సరిలేరనెడు నీతిపరత
మించి । సంతత హరిపదచింతన తత్పరుండంచు నార్యులచే నుతించ

మించి । చింతల పూడ్వాం శక్తీశాంబునిధి సుధాకర మూర్తియన యశస్ఫురణ బెంచి । యంచితాకమ సూక్తి పఠించి విప్ర । సంచయంబుల బోషించి సకల భూత । సమత మదినెంచి క్రోధంబు సంహరించి । బరగె గుణముల దొంతి యప్పయ్య మంత్రీ.

క. పాత్రుడగు నప్ప మంత్రి క
ళత్రము మహాలక్ష్మిదేవి లావణ్య సుచా
రిత్రను గని పొగడుదురా
యత్రికి ననుసూయలకు సమంబని జనముల్.

ఉ. వీరల కుద్భవించి రతి వీరులుగాన కళావిశారదుల్
కూరిమి పుత్రు లిర్వురును గుర్వయకోటయ మంత్రులంచు
సిద్ధారుణి పేగు జెండి నగధారును గొల్చుచు మాత్రు పిత్రుశే
వారతులై వెలింగిరల వారిజ మిత్రశశాంకులోయనన్.

గీ. మరియు నప్పయ్య మంత్రి సన్మార్గవతుల
గనియె ముగ్వురి దుహితలఁ గాంతి తనుల
పరమపాతివ్రత ప్రౌఢి బరగువారి
సుబ్బమాంబను వెంకమ న్సుబ్బమాంబన్.

గీ. గనెను సీతయ్య ముగ్గురు తనయు లందు
రమ్య గాత్రుండు పెద్ద గుర్నాథరావు
వినయమున రాము నెడల లక్ష్మునుని యట్ల
భక్తిచే గొల్చు కృతిపతిన్ బాయ కెపుడూ.

వ. మరియు శ్రియః పతిప్రియ భక్తుండగు నాయప్ప మంత్రి పుత్ర ద్వయంబు.

క. ఉర్వీశ పూజ్యులరిదో
గర్వ హరణ శౌర్యధుర్యులార్య చరిత్రుల్
సర్వజన ప్రియులు శాంతులు
గుర్వయకోటయల కీర్తి కొమరొందె భువిన్.

క. బలరాము నట్లు గుర్వయ
నల కృష్ణుని రీతి కోటయామాత్యుండున్
బల రాముకృష్ణులనగను
వెలసిరి సత్కీర్తి మైత్రి విభవములందున్.

క. అందు గుర్వయ్య కార్గురు
నందనులు న్నొక్క పుత్రినయ నానందం
బొందగను గల్గిరిల వా
రందరు సద్ధర్మ చరితు లార్యులు మెచ్చన్.

వ. నటీ వీరిలో మేటియైన వేంకట సుబ్బారావు సుగుణ శ్రేష్ఠుండై యనవరతంబు.

క. జననీ జనకుల బ్రోచుచు
ననుజుల కనురక్తుడగుచు నాయాపనులన్
పినతండ్రి మాటదాటక
వినయ పరుండనుచు ధరను వినుతియు గాంచెన్.

వ. నటీ. యింక కోటయా మాత్య వృత్తాంతం బెరింగించెద సావధానంబుగా నాకర్ణింపుము.

క. ధీరుడు కోటయ్య యు
దారుడు సద్ధర్మ పరుడు తగనూరి ప్రియుం
డా రోగ్యుం డమలుడు శ్రీ
నారాయణ పాదసేవ నాతత్పరుడున్.

గీ. అట్టి కోటయ్య మంత్రి పెండ్లాడె రత్న
ణా త్రిజనకోటి మృదువచస్ఫూర్తి మేటి
దానధర్మ దయాశాంతి దముల ధాటి
విమల గుణపేటి: లక్ష్మిదేవి వధూటీ.

వ. యిట్టి జాయా సమేతుండై కోటయామాత్యుం డనేక సుకృత కార్యంబు లాచరించి యీ కృతి కధిపతియయ్యె.

మాటలు.

అనిన నటి సూత్రధారిం జూచి యేమేమీ యన్నతంబు లాడె దవు మొదట కృతిపతి రాఘవరావని యెరింగించి యిప్పుడు కోటయా మాత్యుండనియెదవు యేమీ నీచిత్తవైకల్యంబు వింతగా యున్న దే.

సూ.—నటీ! కోటయా మాత్యుండను నామంబు నామకరణ నామంబు. ఈయుత్తమునకే రాఘవరావను పౌరష నామంబు గలదు. అన్నామంబు బ్రాపించిన తెరంగెరింగించెద.

సీ. శ్రీమీర నర్థిజన చింతామణియనంగ రహింమించు నైజాము రాజ్య మందు। పరహిత పరులార్యచరితు లుత్తమధీర గణముండు నావరం గల్లు జిల్లా।ఫల పుష్ప సస్య సంపత్సమృద్ధియు మాను కోట తాలూ కాలా మేటి నగర।మనదీన జనములకనుకూలకల్పకతరువు యల్లంపేట ధర్మకోట । నట్టి పట్టణ మేలేటి హరి సమాను । డరయ దామిడి వారి వంశాబ్ధిహైమ । కరుడు బిదునూళ్లగోత్ర ప్రకాశ యశుడు । వెలశె వేంకట నరసయ్య వినుత బలుడూ.

క. అలవేంకట నరసయ్యకు
గలిగిరి మువ్వురుకుమాళ్లు గంధర్వనిభా
లలితులు శౌర్య ధురీణులు
జలజాక్షుని పాదభక్తి సలిపెడు సుగుణుల్.

వ. అందగ్రనందనుండు.

సీ. శ్రీ విష్ణుపాదసంసేవ వర్తనలందు ప్రహ్లాదురీతి. భూపాలనందు । ధర్మరాజునిరీతి ధైర్యంబు నందున దనరు గాంగేయ భూధరమురీతి । నర్థులబ్రోచుచో నమర భూరుహారీతి హితుల బ్రోవను శంభు హితు నిరీతి । శరణు జొచ్చినవారి వరకృపనేలుచో దశరధరాజనందనుని రీతి । ధారుణీ స్థలి వేంకటనారసింహ్యు తనయులందున తొలిభార్య తనయుడైన । సీతరామాభి ధానుండు చెల్వుమించి । జగతి సత్కీ ర్తి గాంచె సజ్జనులు బొగడా.

గీ. మరియు నీ నృపుసాపత్ని మాత సుతులు
భద్రయశులందు పెద్ద గోపాలరెడ్డి
రామ చంద్రుని బోలిన రామచంద్ర
నృపతి యనువారు ననుజులై నెగడిరిలనూ.

గీ. మరియు ముప్వురు పుత్రికల్ మాన్యయశులు
ధర్మచారిత్రులును గల్గి ధర వెలింగి
రట్లు వేంకటనరసయ్య నాగుగురను
తనయ తనయులగాంచి సంతసము జెందే.

గీ. మాన్య చరితుండు సీతరామయ్యగారి
పత్ని ధర్మవతీకులపావ నీయు
దారమతి భర్తృపాదశేవారతియును
నర్ధి కల్పకదంబయాయచ్చమాంబా.

వ. ఇట్టి సాథ్వీమణితోడంగూడి సీతారామ భూపాలుండు.

గీ. దేశముఖులందు మేటియై దేజరిల్లి
సోదరుల తోడగూడియు సాధురక్ష
ణములు దాన పరోపకారములనేక
మనుజుల కొనర్చె సీతరామయ్య రేడూ.

ఇట్లు సత్కార్యంబు లనేకంబు లాచరించి.

గీ. అనుజులను నన్యదేశాల కధిపులుగను
జేసి తానిహ సుఖములరోశి వనజ
నాభు మదిలోన మరువక నమ్మిభూమి
సురలకును నగ్రహారవు శిరులొసంగి.

క. వినుతయశుడు నాకమునకు
జన సీతారామరెడ్డి సతిసహ గమనం
బును జేయగ బూనిన పుర
జనములు మేమొత్తుమనిన జనుటకుమానెన్.

వ. అట్లు జన సంప్రార్థితయై సహ గమనోద్యోగంబు మాని.

క. మానిని భర్తను దలచుచు
తానె ప్రజాపాలనంబు దగ జేయుచు
సన్మానితయై సత్కార్యము
లానందము తోడయచ్చమాంబ యొనర్చెన్.

సీ. ధరను జయపురిని సీతారామస్వామి క ధ్యయన కళ్యాణంబు లా
చరించె। దినము తన్నాశ్రయించిన దీనులకు నన్న వస్త్రాది దానము
ల్ వరుసనేసె। గంగ గోదావరి కావేరి కృష్ణవేణ్యాసింధులను
తీర్థయాత్రసేసె। శాంతమానసమున ప్రశాంతంబు వదలక భక్తిచే
రామ జపంబు జేశె। పూర్ణభక్తిని వైష్ణవ పూజజేశె। కలుష
హరణంబులగు పుణ్యకథలు వినియె। బంధుజనములు వెరగంద ప్ర
జలనేలె। సచ్చరితయైన దామిడి యచ్చమాంబా.

వ. యివ్విధంబున నా యచ్చమాంబ సుకృతకార్యబు లాచరించుచు జనరక్షణ దక్షయై మెలంగుచు దగిన ప్రధాన శేఖరుండు లభింపడాయెనని యోచించు చుండే,

క. బోటిరో విను చింతలపుడి
కోటీశ్వరరావు తీర్థకోటులు గన న
చ్చోటికి జన నచ్చతురుని వా
గ్ధాటికి సద్ధర్మమతికి ధైర్యంబునకున్.

వ. మనంబున నచ్చెరువడి యా యచ్చమాంబ మందిరంబునకు బిలువ నంపి నీయుదారసాహస ధర్మంబులు మత్పరిచారకుల వలన నెరింగితీ.

చ. బలమున దేజమందు ననుభక్తి జపంబుల దానధర్మ ని
శ్చలమతి కాంతి సత్యమున శౌర్యతధీరసుశాంతులందు నా
హాల ధరుభానుపార్థశుకునర్కజు నయ్యమనూనునింబలిన్
కలువలరేని రాము హరి కాంచన గ్రావదధీచి బోలుదా.

క. కావున నిప్పురి పాలన
కీవె సమర్థుండ విచట నెవ్వరు లేమిఁ
బ్రోవుము ప్రజలను రాఘవ
రావు యనెడు పేరుతోడ రహిమిగులంగన్.

వ. నటి—నాటనుండి రాఘవరావు యను నామంబు ప్రశస్తి
జెంది వెలింగె నంత రాఘవామాత్యుండు,

గీ. భాగినేయున యుప్పలపాటి వంశ
జనితు శ్రీరాములను సాధుచరితు తమ్మ
లూరి పురమున కాపురంబుంచి సర్వ
కార్యములకును నధికారకర్త జేశి.

వ. రాఘవా మాత్యుండు సతీ సమేతుండై యల్లంపేట యం
దు ప్రధానాధి కారంబు వహించి.

క. తన మాతృభగిని వెంక
మ్మను తోనుంచుకొని మాతృ మర్యాదను స
ద్వినయంబున నాయమ చె
ల్లిన పనులను మెలగి బ్రజల బ్రీతిన్ బ్రోచున్.

సీ. జనక నృపాలు భంగిని సర్వజనముల నొప్పింపకను దయ నొప్ప
నేలె । పరశురాముని భాతి బలుదుష్ట చిత్తుల గర్వమణంచియు
ఘనతబెంచె । పాండవాగ్రజు రీతి పరమభక్తిని బ్రహ్మ బృందం
బులను ధర్మబుద్ధిబ్రోచె । నంబరీషునివలె నతి దృఢమతితోడ దగి
లి సద్వ్రతముల దనిపె సురల । మించి సర్కారులోన జయించి
తనదు పాలనకు జాలవని కొన్ని యూళ్లుగొనియె । వసుధ చింతల
పుడి వంశవార్థి సోముడైన రాఘవురావు సద్ఘనతతావ్రా.

వ. యిట్టి ధర్మనిధియైన రాఘవరావు మంత్రిగా నాయచ్చ
మాంబ ప్రజా పాలనంబు శేయుచు దన వంశంబు నుద్ధరించు కులపావ
నుండగు తనూజుని కొరకారయు చుండె.

నటీవాక్యం—— సూత్రధారీ అప్పుణ్యాత్ముతరాలి మనంబునక నుకూలుండైన తనయుండు సంభవించెనా.

సూ——నటీ తొందరపడకు తెల్పెద.

సీ. మాని వాసంబగు మానోకోట తాలూక కుమ్మరకుంట శ్రీ కో
ట్లపంట। నాపురి సర్వభోగ్యంబుల సుత్రామురీతిగా జనముల బ్రీతి
నేలు। నరవరవరుడు జన్నారెడ్డి వారివంశాంబుధి రాకా విహార
సముడు। సంకటదూరుండు వేంకట నరసయ్య దేశముఖుగారన
దేజరిల్లి। ధర్మమతిజేశె విష్ణు సంతర్పణములు వన తటాకంబు
లును వేశె వినుతయశుల। వడశె నార్యూర నాచక్రవర్తులట్టి। సు
తుల నిర్యూర తనయల హితవుగానూ. వారల నెరింగించెద.

సీ. పంకజాక్షుని పాదభక్తి తత్పరమతి చెలగు వేంకట నారసింహ్వా
రెడ్డి। వలయు నర్థంబు నర్థులకిచ్చు కలియుగ బలిచక్రవర్తి గోపాల
రెడ్డి। రమణీయ వాగ్విశారదుడు లేఖన దక్షు డెలమి వేంకటరెడ్డి
యిలను దాత। సజ్జనసాంగత్య సమ్మోద కలితమానస మూర్తి
యగు జగన్నాధరెడ్డి। ప్రకట గుణశాలిశాంతుండు సకల శాస్త్ర
ప్రౌఢిగల్గిన వేంకట రామ నార। సింహ్వాభూపతి శ్రీ విష్ణుశేవ
రతుడు చన్న కృష్ణాభిధానరాజ న్యనుతుడూ.

వ. ఇట్లు షట్చక్రవర్తుల యశోధనంబులం బొడజూప నీయని సద్నడతలెగల నార్యూరు కొడుకుల వేంకట నారసింహ్వా పుడమీశుండుగాంచెనందు నిగమ విదులైన ధరామరులచే పొగడొందిన సగర చక్రవర్తియోాయన దశదిశ ప్రకాశిత యశోవిభవాభి రాముడగు, వేంకట్రామ నరసింహ్వా భూపాలశేఖరుని తనకు దత్త పుత్రునిగా నీయచ్చమాంబ గైకొనియె నా సత్పురుషుండు దామిడివంశ పయఃప్పారావార రాకా విహారుండనయశః ప్రకాశితుండయ్యె. నటీ.

దరువు.

మానిని విను వేంకటరామ నారసింహ్వా భూపతీ

దీనజనాపాల నఖీనిధానగుణమతీ
మాన ఘనుండాంధ్రతురకహూణ విద్యలన్
గాన మమ్మాహాత్ముని సరిజగాన శక్తియుక్తులన్
బియే బియల్ వరకు పట్టున ప్యాసుజెందెనూ
వెయ్యార్థులకిచ్చి విస్తరించి నెగడెనూ
యోచనశాలి కలెక్టరు హేూదాచే పరులబ్రోచుచున్
నీచులసిక్షించి సద్ధర్మాచరణము గాంచుచున్
మానితమగు పూర్వరాజ ధాని యల్లంపేటనూ
పూని రాఘవరావును దీవానుగ నియమించెనూ.

వ. నటీ యిదే రాఘవరావు అమాత్యాధి కారంబున యల్లంపేట యందు నివశించుటకు కారణంబు ఇంక కృతిపతి యగు ఈ రాఘవరావుచేయు ధర్మంబులు పెక్కులు గలవు.—అయినను కొన్ని నే విన్నవించెద యన్నియని యన్న వెయినోళ్లున్న పన్నగాధిపు కెన్న నశక్యంబు నటీ.

గీ. అవనిలో రాఘవా మాత్యుడాచరించు
ధర్మదాన పదార్థక తతిప్రశస్త
సుకృత కార్యంబు లివియని చూపిచెప్ప
నలవిగా వాక కొన్ని నేదెలుపువాడా.

వ. నటీ—మంత్రి కులశేఖరుండగు రాఘవా మాత్యుండు జన్మస్థానంబగు తమ్మలూరి పురంబున తన పూర్వులు ప్రతిష్ఠించిన శ్రీ వేణుగోపాల స్వామికి నిత్యసేవ శేయుచు నప్పురంబున తానాచరించిన సుకృత కార్యంబులు దెల్పెద వినుము.

సీ. ఏ మహాత్ముడు కాశి రామేశ్వరాది యాత్రలు సకుటుంబుడై
యులచరించె । నేపుణ్యుడాలయం బేర్పరించియు రామ కృష్ణాది
సురల బ్రతిష్టజేశె। నేచెతురుడిద్ధర నా చంద్రతారకంబుగను సత్క
వులచే బాగడ బొణగె । నేయుదారుడు ధీరుడయ్యు మేలగు సర్వ
వృక్ష నారామంబు వృద్ధిజేశె ॥ నే సధర్ముడు పురిమధ్య నెల్లరులకు

ముఖ్యపావనార్థ్యముగ కూపమును సృజించె । అట్టి రాఘువరావు
సాహస మెరుంగ । తరమె దురితాపహారుడార్య చరిత యశుడూ.

సీ. కట్టించె గోపుర గర్భాలయము ముఖమంటపంబుల రామ మంది
రంబు। పెట్టించె షడ్రశోపేతంబులుగ నిరంతర భోజనము బ్రహ్మత
తినుతింప । పుట్టించె దేవతాపూజల తీర్థయాత్రోత్సాహమును నెల్ల
రులకు మదికి । కొట్టించె సాధు జనకోటికపాయంబు గలుగ వర్తిం
చెటి కలుష మతుల । చేసె కళ్యాణ పట్టాభిషేక గీతభాగవత
మాది పౌరాణ పఠనవస్త్ర । పాత్ర కాంచన దానముల్ బాడబు
లకు । నిలను రాఘువరావు కేవలుడె తలపా.

క. ఇలగల వారలు తనుగని
కులపావనుడనుచు బొగడ కోరి వివాహం
బులు నుప నయనం బులు తా
పలువురకుఁ జేసె ధర్మ పరహిత బుద్ధిఁ.

సీ. వేణుగోపాల పృథ్వీసుతా విభులకు పూజార్చకులను కాపురము
లుంచె । వేణుగోపాల పృథ్వీసుతా విభులకు చక్రప్రతిష్టలు సలిపె
నిష్ట । వేణుగోపాల పృథ్వీసుతా విభులకు గరుడాశ్వ వాహన గణ
మొనర్చె । వేణుగోపాల పృథ్వీసుతా విభులకు సర్వాంగములను
నొసంగి దొడగె । మరియు శ్వేతాభ్రభ ఛత్రచామర పతాకములను
యుత్సవ విగ్రహములకు దగిన। వస్తువుల నిచ్చి కళ్యాణవైభవంబు
లెల్లగావించె లక్ష్మమ్మ వల్లభుండు.

వ. యిట్లు శ్రీమద్రమారమణ చరణ సరశీరుహ శేవాపరుం
డై శమదమాది షట్కసంపత్తియుతుండై దేహత్రయ సుఖత్రయ
కర్మత్రయ కర్తృత్రయ బుద్ధిత్రయ శ్రద్ధాత్రయ ధృతిత్రయ గుణత్రయ
శక్తిత్రయ కాలత్రయ లోకత్రయ దేవత్రయ మూర్తిత్రయవృత్తిత్రయ
స్థానత్రయజీవత్రయ యీశ్వరత్రయ విరక్తిత్రయ భక్తిత్రయ దీక్షాత్ర
య నేత్రత్రయ లక్ష్యత్రయ జ్ఞానత్రయాదుల యందు గల మర్మ ధర్మం
బులువిబుధోత్తములచే వినుచు నబ్జబాంధవునకు తమంబు లేని తెరంగుని

పాప రహితుండై గృహస్థాశ్రమ ధర్మంబున వర్తింపుచు ఋతుకాలంబున ధర్మపత్నియం దనేక సంతానంబువడయుచు ధర్మ కార్యంబులన సదృశుండై జగద్వ్యాప్తాంత కీర్తిపరుండై గణకకుల సార్వభౌముడై, పుత్ర మిత్ర కళత్ర బాంధవ సమేతుండై యొక్కనాడు తమ్మలూరి పురమ్మున ప్రతిష్టించిన శ్రీ సీతారామచంద్ర మందిరంబున పండిత సద్గోష్టినుండి.

క. ఎంచి తనకీర్తి ధర వ్యా
పించగ వలెననుచు కవినిబిలుపించియు పూ
జించి కుతూహలమున నతి
చంచత్కృపదోప బలికె చాతుర్యముగన్.

క. నిరుపమ వైదిక నిష్టా
పర సుబ్రహ్మణ్య సుకవివర శింధుధరా
వరు ధర్మరాజు గెలుచుట
చరితము కృతి మాకొసంగు సరసగుణాఢ్యా.

వ. అని బహుమాన పురస్సరంబుగా కర్పూరతాంబూలం బొసంగినం గైకొని యమ్మహానుభావు వంశవరంపరాభి వృద్ధిగా రచియించిన ధర్మరాజు విజయంబను చరిత్రం బీ దినంబున సభాజన మనోరంజ నంబుగా నాడువారము.

నటీవాక్యం—సూత్రధార! యింకొక సందేహము గలుగుచున్న దేమనిన సత్పురుషుండగు రాఘవా మాత్యుండార్యులచే విను మర్మ ధర్మంబులు నీవు వినుపించుచో మర్మంబుగా నాకు వినుపించితివా దేహత్రయాది జ్ఞానత్రయ శబ్దాంతవరకు మదీయ బుద్ధికి జ్యోతకమగు నటుల యాశ్రయింపుము.

వ. నటీ నీకు తెలియదా వివరించెద చెవియొగ్గి విను దేహత్రయ స్థూలసూక్ష్మకారణ శరీరములు సుఖత్రయ విషయానంద వాసనానంద బ్రహ్మానందము. కర్మత్రయ మనగా పుణ్యము పాపము మిశ్రమ కర్మ లేక విధినిషేధ ప్రాయశ్చిత్త కర్మలు కర్తృత్రయ జీవేశ్వర ప్రత్య

కర్తృత్వములు బుద్ధిత్రయ సాత్వత రాజస తామస బుద్ధులు శ్రద్ధా త్రయ గురుశాస్త్ర నిష్టలయందు విశ్వాసములు లేక రాజస సాత్వీక తామస శ్రద్ధలు ధృతిత్రయ సత్వరజస్తమోధృతులు గుణత్రయ సాత్వీక రాజస తామసములు శక్తిత్రయ ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియా శక్తులు కాలత్రయ భూతభవిష్య ద్వర్తమానములు లోకత్రయ స్వర్గ మర్త్యపాతాళములు దేవత్రయ వసురుద్రాదిత్యులు మూర్తిత్రయ బ్రహ్మ విష్ణు రుద్రులు వృత్తిత్రయ శాంతఘోర మూఢవృత్తులు స్థాన త్రయ నాభిహృదయ భ్రూమధ్యములు జీవత్రయ విశ్వతైజస ప్రాజ్ఞులు విరాడ్ఢిరణ్యగర్భావ్యాకృతులువిరక్తిత్రయఐహికాముష్మికమిశ్రవైరా గ్యములు భక్తిత్రయ బాహ్యభక్తి అనన్యభక్తి ఏకాంతభక్తి దీక్షా త్రయ దృగ్వాక్స్పర్శదీక్షలు నేత్రత్రయ వామ దక్షిణ నాసాగ్రములు లక్ష్యత్రయ అంతర్మధ్య బాహ్యములు జ్ఞానత్రయ సంజ్ఞాన విజ్ఞాన ప్రజ్ఞానములు.

నటీ వాక్యము.

సూత్రధారి యివి అన్ని నాకు మునుపే తెలుసును నీకు తెలి యవేమోనని యడిగితిం గాని ఇకముందు నేమి జరుగవలయు.

వ. నటీ యింక నీవు జని పాత్రలను తయ్యారు చేయుము.

వ. అనిన సూత్రధారిఁ జూచి మహాసంతోషంబు మనంబున కావహిల్లే కృతిపతికి రాఘవరావు యను పేరు నిస్సంశయంబుగా చెల్లదగు నెట్లనిన.

నటీ—దరువు.

చింతనపూడి రాఘవరావు మంత్రీదాతారే
సంతస సుస్వాంతా సీతాకాంత స్మరణారే
వాపికూప తటాక విత్తా స్థాపన మహారాజ్
శ్రీ పతికృతి బ్రహ్మప్రతి ష్టాపన విరాజ్
సత్యవాక్య మంగళ గీతా నృత్యమందిరార్
నిత్యకళ్యాణోత్సవ దాంపత్యసురపూజార్

ధరను తమ్మలూరి పురీ వరసదావిహార్
పరగసుబ్రహ్మణ్య కవీ శ్వరసుపాలనార్.

మాటలు.

సూత్రధారీ ఏనువెళ్లుచున్నదాన నింక కధావృత్తాంతంబు సభి కుల కెరింగింపు అని నటిజనిన తదనంతరంబా సభంజూచి సూత్రధా

సూత్రధారి—దరువు.

ఆహాహా వేడుకాయె నీ సభాస్థలిఁ
యూహింప నలవిగాదు వీరి యుజ్వలాగుణంబులఁ
వినయా పరూలన ఘులన్యవనిత దూరులూ
ఘనపుణ్యు లుత్తమాజ్ఞాన జనితులార్యులూ॥ ఆ॥
పరోపకారులూడురీత హారులు శాంతులూ
ధరాను తమ్మలూరి పురీ హారి దలంచు వారలూ.

మా ట లు.

యిట్టి పుణ్య పురుషులాగా నామనవి నాలకింపుడు.

క. శ్రీధరు పద శేవకునకు
సాదరహిత వచనరచన చతురునకధికా
మోదునకుఁ విబుధ జనా
హ్లాదున కమలునకు రాఘవామాత్యునకుఁ.

వ. కృతిగా నొసంగిన ధర్మరాజ విజయంబును సింధు దేశా ధీశ్వరు పరిభవంబును అను కధను.

ఉ. కంపిని డ్రామ నాడుటకుగా నిదుబూనితి మార్యులార కో
పింపక నృత్యతాళలయ భేదముగల్గిన తప్పులుండినఁ
పెంపుడు చిల్కరీతి గనుప్రేమతో మీ సుతులట్లు మమ్ముల
న్నింపె సగంగ గావదగు నీదినమందున వేగు నంతకుఁ.

వ. ఈ నాటకంబున మాకన్ని పాత్రలు తయారుగానే యు

స్నవి. యుండినను మీా సహాయంబు కొంత గావలయు నది యెయ్యది యంటిరేని.

చ. గుసగుసలాడకర్ మది జుగుప్సవహింపక నిద్రజెందకర్
వెస పర కాంతలర్ గదియవెళ్లక కంపెని శాలలోపలర్
పసగనగోరి మీారలు సభాస్థలియందున గూరుచుండి సం
తస మతులయ్యు నాటకము తాత్పరియంబు గ్రహింపుడందరుర్

వ. ఇదియేమి సహాయంబు.

క. పరనింద కపరనారీ
పరధన హారణులను నిట్లు బలికితి దెలియర్
ధర సుగుణులార మీారలు
మరువుడు నాపలుకుల న్యమతి దలపకుడీ.

వ. నింక ముందు జరుగబోవు వృత్తాంతంబు నెరింగించెద సావ ధానులై వినుండు.

క. రామా రఘుకుల సాగర
సోమాదనుజారివినుత సుత్రామర మా
భామా మనోహరా శ్రిత
కామాధర తమ్ములూరి కమలాక్ష హరీ. అని నమస్కరించి.

వ. సింధు దేశంబేలు సైంధవుండను భూనాధుండు సాల్వరాజ తనూజను స్వయంవరంబున వరియింపంగోరి కరితురగ స్యందనభట సమేతంబుగా సాల్వదేశంబున కరుగుచుండ ఘోరాటవిలో తృణబిందు నాశ్రమంబున ద్రుపద నందన నొంటినుంచి పాండవు లడవులకు మృగ వధార్థంబరిగిన సైంధవుండా మార్గంబునం బోవుచు పాంచాలినిం గాంచి పంచ శరశరపీడితుండై చేరంజని కవయంగోరుటయు నన్నారీ రత్నంబు నీవు నాకు సోదరుండ విట్లనుట ధర్మంబు గాదని సామభేదం బులం బలికిన వినకనతండు బలాత్కారంబుగా నెత్తుకొని గొంపోవు టయు కౌంతేయు లడవులనుండి యాశ్రమంబున కరుదెంచి పరిచార

కుల వలన నంతయు నెరింగి కోపోద్దీపితులై యాపాపాత్ముని నెంట నంటి నిశిత శరంబుల నరిబలంబుల ధరపాలుగావించి సింధుపతినవమా నించి చంపక విడుచుటయు నతండు మేశునుద్దేశించి పాండవుల భండ నంబున జయించ గోరి తపంబు శేయుటయు నమ్మహా దేవుండు సన్ని హితుండై పార్థుని దప్ప తక్కిన వారలనొక్కనాటి కయ్యంబున నోర్వ గలవని వరంబిచ్చి పరమేశ్వరుండు జనుటయు నను వృత్తాంతంబు గల ధర్మరాజ విజయంబను నాటకం బీదినం బాడువారము అందు ముందు గా విఘ్నేశ్వరుండు వచ్చుగాన సభికులందరు గూరుచుండి విని చూచి సంతసింప వలయునని కోరువాడను.

దరువు—రామ అనే పూర్వపు రీతి.

విఘ్నేశ్వర ప్రవేశము.

వ. మీరెవ్వరు స్వామి ఓరీ నే విఘ్నేశ్వరుండ నురా అయితే దేవా వందనములు.

దరువు.

లంబోదర బ్రోవూ గజానన లంబోదర బ్రోవూ
లంబోదర హేరంబగణాధిప అంబాప్రియతనయా గజానన॥ లం॥
మూషక వాహన శేష.భూషణా దోషహారణ దేవా గజానన॥
శక్రాది సుర సేవితచరణా వక్రతుండ దేవా గజాననా॥ లం॥
వాశిగ తమ్మాలూరీశస నాతనదాసజనాభోష గజాననా॥

వ. సూత్ర—దేవా నాటకంబు విఘ్నంబు గాకుండు నటుల నేరవేర్చవలయు నని వేడుకొనియెద.

గణ-వాక్యం—వరె నిర్విఘ్నగా పూర్తి పొందగలదు నేను కైలాసంబునకు వెళ్ళి వచ్చెద.

సరస్వతీ ప్రార్థన ప్రవేశము.

మందరాద్రిధారిణం నంద కుమారిణం బృందవన విహారిణం యిందు శేఖరాసఖం రమావరం శుభాకరం.

సూత్ర— అమ్మా తామెవ్వరు వరే నేను సత్యలోకంబున నుండు దానను బ్రహ్మదేవుని భార్యను మన్నామంబు సరస్వతి యందురు.

సూత్రధారి—దరువు.

వంద నమరవింద సంభవు సుందరీమణీ
నంద మధురవచన శరాదిందు దేహినీ॥ వందన॥
వాణి బద్మజురాణి బంభరవేణి గీర్వాణీ
ఎణిలోచన పోషితామర శ్రేణి సుశ్రోణి॥ వందన॥
అంబ పృధునితంబ దివ్యాంబర ధారీ
కంబుకంఠి భక్తజన కదంబసుకుమారీ॥ వందన॥
ధరను తమ్మలూరి పురీవర విహారిణీ
పరగ సుబ్రహ్మణ్యకవీశ్వర సుపాలినీ॥
వందనమరవింద సంభవు సుందరీ.

సరస్వతి మాటలు.

ఓరీ భక్తాగ్రేసరా నీప్రార్థనకు నామనం బత్యంతానందంబు నొందె. భవదభి మతం బెరింగింపు.

సూ—క. జననీ ధర్మజ విజయం
బను నాటక మాడువార మందులో లోపం
గను పడనీకను మద్వా
క్కున వశియింపంగవలయు గుణరత్న నిధీ.

సూ—మాతా యీ రాత్రి వేగునంతకు నృత్య గీత తాళల యాదులు భేదంబులు గాకుండ సభాజనంబుల మనంబులు పల్లవింప సమయోచిత వాక్యంబులు దోచునట్లుగా నను గ్రహింప వలయు నిదియే మదీయ ప్రార్థన.

వ. సరస్వతి దాస శిఖామణి నీవు కోరినట్ల యేలోపంబులు దోపకుండ సాహాయ్యనై యుండెద యింకనే సత్యలోకంబునకు వెళ్లి వచ్చెద.

సైంధవ ప్రవేశము దరువు శంక—ఆది.

దశరథ తనయ నను బ్రోవరారా
రారా మురాహర దశసుందరకారా
యిందిరావర సంక్రందనవందిత పదయుగ
దీ యిమ్మహిలో తమ్మలూరి పురి సమ్మతి నిలచిన కమ్మవిల్ జనక

ద-వ. సైంధవుండు ప్రధాని శేఖరుం జూచి.

సంవాదం - దరువు - తోడి - ఆది.

రా— మంత్రీవరా హేమాద్రిధీరా చింతలు లేకా యత్యంత సుఖం బులు గాంతురే రాష్ట్రి జనులంతా సంతసముగ మంత్రీవరా.

మం—సింధు భూపా కందర్పరూపా చింతాలులేకా నత్యంత సుఖం బూలు గాంతురు రాష్ట్రి జనులంతా సంతసముగ సింధుభూపా

రా— చోరాగ్ని దుర్భిక్ష మారీభయంబూల దూరస్తులై యున్న వారె కుటుంబులై మంత్రీ చోరాగ్ని దుర్భిక్ష మారీభయంబుల దూరస్తులై యున్నవారె కుటుంబులై॥ సిం॥

మం—ధనమణి వస్తువాహన సమృద్ధిగల్గి అనయాము దేవపూజనలు సల్పుదురే ధనమణివస్తువాహన సమృద్ధిగల్గి అనయాము దేవ పూజనలు సల్పుదురు.

రా— ధర తమ్మలూరి శ్రీహరి మనంబున మరువాక నిరంతరంబు స్మరియించు చుందూరె. మంత్రీవరా ధరతమ్మలూరి శ్రీహరి మనంబున మరువాక నిరతంబు స్మరియించు చుందురు॥ సిం॥

మంత్రి వాక్యం.

రాజేంద్రా తమ రాష్ట్రింబున సర్వవర్గంబుల వారును తమ తమ కులాచారంబులు దప్పక వర్తించుచున్న వారలు నెలకు మూడు వర్షంబులు వర్షించి వసుధ సస్యసమృద్ధియై యే వుపద్రవంబులు లేక పశుపుత్ర మిత్రకళత్రాదులతో గలశి మందిరంబుల సమస్త జనంబులు సుఖంబు లనుభవింపుచున్న వారలు.

రాజు వాక్యం.

ప్రధాన శేఖరా సంతోషము నా ప్రియ సఖులగు గోటకాస్య కాళింగ సురధ సుధన్వులను సభకు పిలువ నంపుము॥ ప్ర॥ చిత్తము రాజేంద్రా.

దరువు—పూర్వపుది.

రామా రమా అనునది.

వ. వారలు బలంబులతో కనుదెంచిన సైంధవుండు సఖులారా మీరలీ సింహాసనంబులపై గూర్చుండుడీ.

ధారుణీ పతులారా మీమీ సుత దారహిత మంత్రి సామంత విద్వత్పురోహిత కవినట భట గాయక వందిమాగధ రాష్ట్రజన రధ గజ తురగ పదాత దాసదాసీజనంబులు సుఖులైయున్న వారె.

మం—రాజా సుఖులై యున్న వారలు.

సైం—పరాక్రమ ధుర్యులారా.

ఉ. శత్రువులం జయించి యనిశంబును కోరిన కోర్కెలెల్ల స
త్పాత్రుల కర్థినిచ్చిహితబంధుల దీనులబ్రోచి బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రులను సత్పధముల్ విడువంగ నీకయీ
ధాత్రియు నేలుచుండుదురె ధర్మము దప్పక సంతసంబునన్.

వ. సింధుభూవర మేమెల్లభంగులన్ క్షేమము. మీరందరు క్షేమముగా యున్న వారలె.

రా— మేము క్షేమం.

రాజులవాక్యం—మమ్ము సైన్య సమేతముగా నిందులకు బిలుపించిన కారణము దెలుపుడు.

సైంధవుని పద్యం.

చ. విను డొకకేను దెల్పెదను వీరయ శోధనులార సాల్వభూ
జనపతి ముద్దుపుత్రికకు సత్యము వింటి స్వయంవరంబునా

వనిత సురూపశీలయని నాడుదురెల్లరు లట్లుగానవేవే
చని మనమాశుభాంగినిక చయ్యన దోట్కొని నిందుదెత్తమా.

రాజుల వచనం.

ఓహోహో కళ్యాణంబు చేకూరుట పరాక్రమంబు ప్రసిద్ధి జెందుట తటస్తించె. నింతకంటె గొప్ప కార్యంబులు రాజులకుం గలవా ఇదియునుం గాక.

రా—చ. సమరముల న్పరాక్రమముసల్పి జయించిన కీర్తిభోగముల్
సమకురు నట్లుగాక ఘనసాయక బృందముచేత ప్రమందిన
న్నమర నివాస సౌఖ్యముల నందగవచ్చును రెంటదప్పిభూ
రమణుడు సద్గతిౕ వడయరాదు తపంబులచే గృశింపకౕ.

వ. కావున భూచక్రంబునం గల పరాక్రమధుర్యులకా కార్యంబున కరుగు దెంచెదరు వారల తోడంబోరి యావారిజాననను దెచ్చుటమాకందరకు సమ్మతంబు లెమ్మిక నాలస్యంబేల.

సంధి వచనం.

అనిన సైంధవుండు మంత్రిం జూచి.

సైం— మంత్రివర్యా మనదండనాథుల సైన్యసమేతంబుగా గదల నాజ్ఞాపించితివా.

మం— ధారుణీ వల్లభా అందరు సన్నద్ధులై యున్నవారు.

సైం— మంత్రివర్యా మే మరుగుదెంచు నంతకీ శిఖా పుంగరంబు గొని ధరణీ రక్షణాం బరయుచుండుము.

మం— చిత్తమా లాగె నడుచుకొను వాడ రాజా.

రా— మంత్రీ పోయి వచ్చెదము.

సంధి వచనం.

అని సైంధవుండు సైన్యసమేతంబుగా బయిలుదేరి దినదిన ప్రయాణంబున నదీనద పట్టణంబులుగడచి పాండవులున్న యరణ్యంబు దరియం జొచ్చి వచ్చుచుండ.

ధర్మజ భీమార్జున నకుల సహదేవ ద్రౌపది ధాత్రిక ప్రవేశము.

దరువు - హిందు తోడి - చాపు తా.

సారసాక్ష భవవిదూరమార సుందరా
కార శత్రువీర మేరుధీర మురహరా॥ సా॥

ధర్మరాజు వాక్యం—సోదరులారా తొల్లి యింద్రప్రస్థపురంబులో రాజసూయ కాలంబున చూడ సుందరంబుగా నుండు మీదేహంబులు యిప్పుడు శుష్కించి చాలా వన్నెదిరిగి యున్నవి. మిమ్ములజూడ దుఖంబు లొదవెడు హా.

ధర్మరాజు—దరువు.

కొండ గుహాలయందు సతత ముండు టాయనూ
దండి రాజ్యసుఖములరీ తండములకు జేరెనూ.
నిరత మిటుల పులులగలశి దిరుగవల శెనూ
ధరను తమ్ములూరి రాముడు కరుణ వదలెనూ.

భీముని వాక్యం—రాజేంద్రా యింత విచారంబు మీకేల.

గీ. ఇండనుజ్ఞనాకు నిదే పోయి మద్దదా
దండమునను దుష్టధార్తరాష్ట్రి
గుండెలెల్ల బగుల గొట్టెద నద్ధరా
మండలంబునేలు మాన్య చరితా.

మాటలు—అన్నా ధర్మరాజా యోచింప నేల.

దరువు.

1. కురువర నన్నుబంపు సునిశిత శరములనరికెద• పరిభవకారుల అరులకు వెరచియు నిరతము నడవుల గిరులదరుల దిరుగనేలా॥

మహాప్రభో! తమకరుణ నాయందు నిండారగలిగి శలవొసంగితి రేని యీక్షణంబ హస్తిపురంబున కరిగి.

ద— మదగజ బృందము నుడుగ భీషణ కదనమరులు మెచ్చజేశి
గదచె మెదడు లదరబొడిచీ పృధివిపాలు జేతుడాశి॥ కురు॥

2. అర్జునుండు లేచి అన్నా ధర్మనందనా వందనంబులు.

క. చేరి సుయోధనునకు నా
ధారంబై మనల వెడల దరిమించిన యా
క్రూరుని రాధేయుని మ
ద్ఘోర శరంబులను గూల్చు గొను రాజ్యంబుల్.

వ. దుర్యోధనుండు తనకు కర్ణుండు గలడని గర్వించి మనతో విరోధంబునకు బూనె గానిబో నింత ధైర్యంబు వానికిం గలదె గావున నన్నంపితి రేని యేనుజని.

ద— పరిపరి విధముల కురుసైన్యంబులు గెరలి దిశలకురుకగా
శరములరి మురి బరపి కర్ణుని శిరము దరిగి మెరతుగా॥ కురు॥

3. నకులుండు—దేవా నమస్కారములు.

గీ. నీదు ధర్మగుణము నెరిగియు దుర్యోధ
నాదులకు సహాయు లగుచునుండు
సకల ధరణి పతుల సమయింతు రాజ్యంబు
పూజితముగ నేలు పుణ్యచరిత.

వ. ఆ దుర్యోధనుండు దుర్మార్గుండని యెరింగియు నట్టి తులువ తోఁగలశి మెలంగు గుణహీనుల జయింప మీరు నాకు శెలవొసంగితి రేని వేగంబునం జని.

నకులుని దరువు.

గడగడ వడకుచు పుడమిపతులు బడలినల్ గడల నడువా
జడిసి దుర్యోధనుని యాశలడుగుబట్టి మిడుకుచేద్వ॥ కురు॥

4. సహదేవుండు లేచి—యగ్రజా వందనములు.

క. మోదంబుచేత మాయా
జూదంబున సకల రాజ్యసుఖములు గొని యీ
భేదము వారికి మనకా
పాదిల్లగ జేయు శకునినని బడవైతుల్. అన్నా.

వ. రణంబుగలచో చికిత్స శేయ నది మానును మనకీ దురవస్తలకు కారణంబు జూదంబు గదా. అట్టి జూదంబునకు మూలంబు శకునిగదా నాకాజ్ఞయొసంగితి రేని.

దరువు.

సురచిర భక్తిని తమ్ములారి హరిని మదిని దలచెదర
దురిత మతుల తలలు దునిమి ధరణికి బలిజేశెదర॥ సురు॥

వ. అనిన ధర్మజుండు తమ్ములం జూచి.

ధ-గీ. అనుజులార మీరలాడిన తెరగున
జేయ జాలువారు జెప్ప నేల
సమయభంగమగు నసత్యదోషము గల్గు
కాలమొచ్చు వరకు గాచియుండ్రూ.

వ. సోదరులారా ధర్మజు తమ్ములు ధర్మపరులని లోకంబుగాని యాడు గాన మనకు మంచికాలంబగు నంతవరకు నిడుములకోర్చి పిదప నరివధంబున కరుగుదము శాంతి పొందుడు.

సంధి-అను ధర్మనందను శాంతవచనంబులు తనకు కర్ణకఠోరంబులై ద్రౌపది యజాత శత్రుని దిక్కు మొగంబై కరంబులు మొగిచి యిట్లని విన్నవించే.

దరువు.

మనుజేంద్రా నా మనవి వినుమా మనుజేంద్రా
అనయముదుస్తర వనవాసంబున ననుజులతో నిటులడగ నేలా
ఘోరారణ్య సంచారముమాని వైరులనిర్జింపా నారంభింపవె॥
శాంత తపస్వులచెంత జేరి ధీమంతుడవై రాజ్య చింత మరచితిరి
ధరను రాఘవమంత్రీ వరదు తమ్ములూరీ
పురి రాముడు గల డరులకు వెరవనేలా॥ మనుజేంద్రా॥

ధర్మజుని వాక్యం—ద్రుపద నందనా విను.

క. సరశిజ ముఖిరో వినవే
త్వరపడినను కష్టదశలు తలగునె జన్మాం
తర దుష్కృత పుణ్యంబులు
హరి హరులకు దప్పబోల వనుభవమగునూ.

వ. గాన కొంత కాలం బోర్చుకొనుము సాధ్వీ. నాథా! నేనోర్చు కొనునది నోర్చు కొననిది మీ మనంబునకే దెలియును.

చ. పరమ మునీంద్ర మంత్రముల పావనమౌ జడబట్టి యీడ్చియా
కురుసభ కేకవస్త్రయని కొంకక మీరలు జూచు చుండగా
పరుసత మానభంగమును పల్వుర సన్నిధిజేయు దుర్మతిన్
దురమునదృంప నీమదికి దోచదు నాబ్రతుకెంత నీచమో.

వ. నాథా అరి భయంకరులగు మీరేవురు పతులుగలిగియు ఘోరాస్త్ర ప్రయోగ ప్రవీణులయిన కుమారులు గలిగియు పదు నాలుగు భువనంబు లుదరంబుననొదిగియుండు మధుసూదనుండు తో బుట్టువై యుండియు నన్నట్లు బెటుతనంబు నరదట్టడిచేశిన దుష్టాత్ములు నష్టంబు గాకుండుటకు నామనంబున వగచెదగాక నేనేమి శేయుదాన.

సంధి—అని ద్రౌపది పలుకుచున్నంత భీముండు కోపంబుతో పాండ వాగ్రజుం జూచి యిట్లనియె.

క. తరుణిని దుర్మదమున తన
కురులెక్కగ నన్నజేయు కుటిలుని నిపుడే
కరకర నమలక తినియెద
కురువర నాకాజ్ఞ నొసగు కరిపురికేగన్.

వ. అన్నా మదగజంబుల బొదవు కొదమ శింగంబువలె గదిశి నదయులగు ధార్తరాష్ట్రుల మెదడులు చిదుపలుగా, మర్దదచే పృథివి పాలుచేసి, యీ సుదతీ రత్నంబునకు ముదంబొదవించెద శలవొసం గుము ధర్మజా

ధర్మరాజు వాక్యం.

అయ్యో శాంతినొందిన భీమశేనుని వస్త్రాపహరణ ప్రస్తాపంబు

చే ద్రౌపది నితని౯ మరల కోపపరుం జేశె నితని కోపంబెట్లు చల్లా రున్నో కదా॥ భీమసేనా సోదరా,

గీ. నీవు కోపించి గదబూన నిలచువారె
రణమునందున నలధార్తరాష్ట్రి బలము
నీరు శేయవె పాండవుల్ మేరదప్పి
రనుచు నిందింపరే సరిఘనులు వినగా.

వ. గాన కోపంబుపసంహ్వారించు భీమా.

భీ—చిత్త మాలాగే ప్రవర్తించెదను.

మాటలు—సంధి.

ద్రౌపది మనంబున అక్కటా యీ ధర్మ ప్రభుండు తాను నరివ ధంబున కరుగకుండుటయె గాక పోవదలచు సహోదరులను వారించు చున్నవాడింక నేనేమి సేయుదాన నయినను యీభీమ పార్థుల ప్రార్థించి చూచెద.

ద్రౌపది దరువు జంఝూటి రూ.

పార్థ భీములారా యీ పార్థివేంద్రుడూ యీ పార్థివేంద్రుడూ మిము వర్థిలానిడూ॥ పార్థ॥

మేటి వీరులనుచు వారిమాట మీారడూ మాట మీారడూ యిచ్చోటు వీడడూ॥ పార్థ॥

నీచు లటుల వలువ లొలువ జూచుచుండెనూ జూచుచుండెనూ మిమ్మోచ మానెనూ॥ పార్థ॥

ధరను తమ్ములూరి రాముడు కరుణదప్పెనూ • కరుణ దప్పెనూ మనకీ కష్ట మొదవెనూ॥ పార్థ॥

మాటలు—సంధి.

భీమా ర్జునులు—ద్రౌపదితో.

గీ. పరమ సాధ్వీరో యీ ధర్మపరునివలన
లోకములు నిల్చునట్టి సుశ్లోకుడితని

యాజ్ఞ మీరంగజాల మీయవనియందు
ధర్మపరుడంచు కీర్తిసిద్ధరణి వెలశె.

వ. గావున సుదతీ యీ పృథివీపతి యనుగ్రహంబునకు మే మందరము విధేయులము మమ్ము నీవీరీతిదూరిన మేమేమి జేయువారము ద్రౌపతి హా నామాటలు యెవరికి రుచింపవాయె నేమి దుష్కాలంబు సంఘటించెను పాండవులు ధర్మంబును వదల జాలరు కదా.

ధర్మజుండు.

ద్రౌపతి ఖిన్నమతియయ్యె యీ బిడ నూరార్చెద.

గీ. కాంత మనకిది కాలంబుగాదు గాన
కాని కాలంబుననుపనుల్ గావుశేయ
సమయమగు డెల్ల శత్రుల సంహరించి
సుఖము జెందెద మొగవకు సుందరాంగీ.

వ. ఇంతీ నీవిటు చింతింప మాయంతరంగంబుల కత్యంత సంతాపంబు వాటిల్లుచున్నది గాన శాంతి పొందుము ద్రౌపదీ అనిన.

నాథా——నా విన్నపం బాలింపుము.

ఉ. నీవు క్షమింపగా నకట నీదురవస్త్రల సంభవిల్లెనా
డా వివిధాస్త్ర శస్త్రముల యర్జునుడున్ గదచేత భీముడున్
ధీవిమల ప్రతాపముల దివ్య సభాంగరణాంగమందు
దుర్భావుల ధార్తరాష్ట్రులను బల్విడి ద్రుంచరె జూద మప్పుడే.

వ. నాథా సకల సౌభాగ్య సంపదలకు నిలింప నగరంబునకు సరియగు నింద్ర ప్రస్తపురంబు శత్రువుల కొసంగి గారాబు కుమారులగు ప్రతి వింధ్యాదులను ద్రుపదుపురంబుననుంచి యీ ఘోరారణ్యంబుల కూరగాయలు నమలి క్రూర మృగంబులం గలసి కష్టంబులను పొందవలసె గదా ఇంకనైనను శాంత గుణంబుల న్విడచి కర్ణా శకుని దుర్యోధనాది దుష్ట లోకంబు నష్టంబు గావింప నీ సహోదరులకు అనుజ్ఞ యొసంగుము ప్రాణేశా అనిన ధర్మజుండు ద్రౌపతిం జూచి.

ధర్మరాజు దరువు హిందుస్తాని—చాపు.

యింతగా ననుదూరనేలా దంతిగమానా వంతువచ్చువేళ నను భవింతు రెంత వారలైన॥ యింత॥

కాలగతి త్రిశంక భూ పాల సుతుండడలడే ఆలినమ్మి కాశిపురిని మాల కొలువు గొలువడే॥ యింతగ నను॥

వంచన సతియర్ధవస్త్రము జించికట్టడె కొంచగాడె నలుడు పడి పంచ నుండడే॥ యింత॥

ధరణిలో వర తమ్ములూరి ధాముడు శ్రీరాముడూ తరుణిని గోల్పోయి వానరుల నాశ్రయించడే॥ యింతగ॥

యిదియునుం గాక.

గీ. గురు పితామహ కృపులునన్ గూర్చి
సత్య వచనుడని సంతసింతురు వారి జాక్షి
ప్రాణహానియు గలిగిన పాడిదప్ప
నెల్ల కోపంబు నుడుగు నీ యుల్లమందు.

వ. ద్రౌపదీ ఆపదలు వదలక కాపురంబులు సేయునా యీ కష్టంబుల కోర్చి అరణ్యాజ్ఞాతవాసంబులు మేర దప్పకుండా నెరవేర్చుకొనిన యనంతరంబ నీ కప కారంబుజేశి కుపథ ప్రవర్తకుల జయించి రాజ్యము చేకొనియెదము కష్టంబు లొందవెనని వగవకుము.

ద్రౌపది మనంబున అయ్యో యీ మహాత్ముని నింక నింతకంటె నిర్బంధించ కూడదు మనస్సున కెంత ఆయాసంబు గలిగించితినని ధర్మజుం జూచి నమస్కరించి ప్రాణేశ్వరా.

గీ. మీకు లేనట్టి కష్టంబు నాకు గలదె
గురు పితా మహసన్నిధికుచ్ఛితులచె
భంగ మందితిగాన నప్పాపమతుల
భండనంబున దెగటార్ప బడుటకంటె.

వ. యింతియె కాని అతి సుకుమారులగు మీకు లేని వనవాస

యాసంబు నాకుగలదె మీ పాదసేవ నిరంతరముజేసి నావలన మీరు సంతుష్టులగుటయె నాకు దేవేంద్ర భోగంబు నాయజ్ఞానంబు సహించుడు మీ మనంబులకు రుచించిన తెరంగున మెలంగుడు నాథులారా.

సంధి.

ధర్మజుండు ద్రౌపదిం జూచి సంతోషము సంతోషము నా మనంబునకు చాలా ఆనందంబుగలిగించితివి॥ సతి॥ సుగుణమతి॥ సంధి అని యిట్లు పాండవులు వెనుక తాముపడిన యవమానంబు దలంచుకొని తత్సంభాషణంబు లాడుకొనుచుండిరంత నచ్చటికి క్రోశ మాత్రాంతరంబున నున్న మునిపల్లెలో సోమయాజి యిదేమి ఆశ్చర్యంబు రోజు రాత్రి కాలంబు జనుదెంచు మృగంబులీ దివసంబు పగలే వచ్చుచున్నవి. సమీపంబులో సింహ గర్జితంబు వినబడుచున్నది వరే రామశాస్త్రి రండోయి.

దర్వ్యా-బ్రాహ్మణుల సంవాదం-శం-జుల్వా.

ఓరి కాపురమెట్లజేతమురా కడ తేరెమార్గంబేదో గానమురా రారవెంకటశాస్త్రి రారతిమ్మాభొట్లు రారరామాజోషి రారదీక్షితుల్ యీరీతి మృగములూ దారులూగొట్టుచూ మీరికుటీరముల దూరుచుండేనింక- ఓరి-౧.

మాటలు. అయ్యో మన స్త్రీలందరు నదికి స్నానార్థంబుగా బోయిరే అని పెద్దగా.

దర్వ్యా. ఓసీవెంకిరావే ఓసీక్రిష్టీరావే- ఓసిశేషీరావె-ఓశితిక్కామా- ఓసి యల్లదె పల్లెజాశ సింహముకేక- వేస్ప్రాణామోస మాశ యుండాదింక- ౨.

కోరిరాఘవరావు కోర్కెదీర్చితమ్మ। లూరి సీతారాము చేరివేడుచునూ- ధారుణిలో పెద్దలేరుపరచినవనితీరె నేటిరుణామేరు రక్షింతురు- వోరి.

యెంతకాలంబయినను మనమొరాలించే భూపాలుండు లేడాయె.

పట్టణప్రాంతంబులకరుగుదమనిన పెద్దలనాటినుండియున్న స్థలంబని పుణ్యాశ్రమంబని విడువ మనంబుజొరదాయె. నింక జరుగువిధంబు యెట్లో తెలియదు. మనపరికరంబులన్ని మొన్నటిరోజు మర్కటశూకరంబులు గొంపోయె. నాహా యేమికాలంబు అనిన సోమయాజులం జూచి రామశాస్త్రి ఓహో నేను మరచితి నొకసదుపాయంబున్నది.

ఉ. ఏటికిచింత జూదమున నెల్ల ధనంబులనోడి దీనులై
బోటిని వెంటబెట్టుకొని పుణ్యవనంబులు సంచరింతురి
వ్వీట నెనున్న వారు తృణబిందునియాశ్రమమందు పాండవుల్
మేటిబలాస్త్రశస్త్రముల మిన్నకదృంతురు వారివేడినన్.

మాటలు—యేమిరామాశాస్త్రి పాండవులా ఈ మన తృణబిందుఆశ్రమంబులో యున్నారు. యెంతపుణ్యులు వారిసొమ్ము నొకసంవత్సరంబు రాజసూయకాలమందు అనుభవించినవాడ. అహా ద్రౌపది వచ్చియున్నది. ఆమహాతల్లిని చూచైనా రావలెను. వారు బ్రాహ్మణరక్షకులే. అయితేయికమృగంబులకు తెగుకాలంబు సమీపించినదిలె. నిజముగా నీవు చూచితివారా. జగన్నాధసోమయాజి మొన్నటిరోజు ద్వైతవనంబునందుండి మన మునిపల్లెకు వచ్చుచు మార్గంబున వారలున్న పుణ్యాశ్రమంబున నారాత్రి వారలతో గలసియున్నవాడా.

క. ఏమనిచెప్పుదు వారలు
భీమబలులు శత్రులోకభీకరు లార్యుల్
యేమోయనబోకుడు పో
దాముపదం డందరము సుధర్ములకడకున్. వ. అనిసోమయాజి.

వ. ఓ కాంతలారా మేము పాండవులకడకరిగి మనవెతలు వారలకెరుంగించి మృగవధోత్సాహకులగావించి మధ్యాహ్నమునకు తిరిగి వచ్చెదము. మేము వచ్చునంతవరకు మీరలు కుటీరంబులలోనే యుండుడు. వెలుపల కరుగనలదు. బహుజాగ్రత. మృగములు తిరుగుచుండడము తెలుసునుగదా పోయివచ్చెదము.

దర్వు-జంఝూటి-ఆది.

భయము జెందాకుడు - సాధులారా - భయమేల భూసురలారా-
భ. చండమృగముల చెండాడెదాము - వాటి - కొండగుహలందూ
దరిమేదాము- భయ-

పెద్దపులులా ఖండించివై చేము-బహు-కొద్దిటిసీడ్చి తెచ్చేము-భయ.
పోతుసింగముల బాతీవేతూము - అడవి - జాతార జేసీవత్తూ
మూ- భయము.

తమ్ములూరీధామూన దాలంతూ - మిమ్ము సమ్మతీజేసీ మెప్పిం
తూ- భయమూ.

వ॥ అనిన బ్రాహ్మణులు.

క. ఎడ లేదు వేగ లెండీ
తొడగుడు వర్మములు చాపతూణీరులరై
కడగి మృగసంఘముల వెం
బడిబడి బడవై చుడిపుడె పార్థివులారా.

వ. మేమాశ్రమంబునకు వచ్చెదమని చెప్పివచ్చితిమి. అగ్నిహో
త్రంబులు చేసుకొనవలయును గాన నింక నరిగెదము రాజా.

మాటలు—ధర్మరాజు వారలంజూచి.

చ. వెరువకుడార్యులార బలవిక్రమధైర్యజితారులైన సో
దరులును తోడురాగ నతిదర్పసమగ్రత కాననంబులో
నరశి మృగాళినిక్కమనిమి యందరిబ్రోచెదమింక వేగ మీ
రరుగుడు యాశ్రమంబులకు నాహ్నికకాలముమించకుండగన్.

వ. అనిన వారలు ధర్మనందనా మీకు జయంబుగలుగుగాక.
మేము వెళ్ళివచ్చెదము. అని వారలు జనినయనంతరంబా.

ధర్మరాజు తమ్ములంజూచి.

మత్తేభవిక్రీడితం. వినుడీ సోదరులార యీయడవిలో వేదండభల్లూకసిం
హనికాయంబులుగూడి యొక్కమొగమై వారింపగానోడకన్

మునిసంఘంబులబాధ సేయుచును సమ్మోదంబుతో నుండెడుక
మినమాదుష్టమృగంబుల న్శరములన్మర్దింపగా బోదమా.

అనిన భీమాదులు ధర్మరాజుంజూచి.

వ. బహుకాలంబునుండి వేటలాడకుంటిమి. లక్ష్యంబులు దప్పె గాన నీక్షణంబ మనయరదంబులెక్కి యింద్రశేనాది సారధిసహితంబుగా జని మృగంబుల వధించి వేగంబ యాశ్రమంబున కరుగుదెంతమగ్రజా. అనిన, ధర్మరాజు తమ్ములారా మంచిది రథంబులెక్కుడు.

(ద్రౌపదింజూచి).

వ. భామా మే మేపుర మరణ్యంబునకరిగి కురంగమాంసంబునుం గొనివచ్చెదము. ఆశ్రమంబున బహుజాగ్రత. నొంటరిగా నెచ్చటికేగకుము. పర్ణకుటీరంబున నేధాత్రికసమేతంబుగా నుండుము. ధౌమ్యమునీంద్రుండు మౌనముచే భగవధ్యానంబుననుండు. మేము వచ్చునంతవరకు సప్రమత్తవై యుండవలయు పోయివచ్చెదము. ద్రౌపది పోయిరండు నాధులారా.

ధర్మరాజు- సోదరులారా.

గీ. ఏను దేవేంద్రదిక్కున కేగువాడ
సురపతికుమార నీవేగు వరుణదిశకు
పావనీనీవు దక్షిణపథముకరుగు
జనుడు సహదేవనకులుడు సౌమ్యదిశకు.

వ. అని నియమించి వారలందరు నొక్కట రథంబులెక్కి కొంతదూరంబరిగి యరణ్యంబుగాంచి యచ్చటచ్చట దృగ్గోచరంబులగు మృగంబుల సోదరులకుంజూపి ధర్మజుండు తమ్ములారా.

దర్వు-కమాచి-ఆది.

శరభసింహంబులూ- కరిభల్లూకంబులూ- శరబృందాముల సోదరులార దృంచుడూ-

ఉరుపుండారీకముల్ - పరుగెత్తెనేకుల్ - నరుగుడద్దము వాటి - యురువాడిగండమూ.

మాటలు—తమ్ములారా మన రథంబులధ్వనివిని చల్లాచెదరగు చున్నవి.

దర్వు. చదగాకుండాగనూ- పొడవ్రూడందారునూ-నదె వృక్షా గుల్మామూల నొదిగెగుంపులునూ॥

తమ్ములూరీశూనీ- నమ్మూడూమాదీని - దొమ్మిగానీటాలాచే గ్రమ్మూడూవాటీని. అనిన తమ్ములందరు ధర్మజుంజూచి.

క. ఒక్కటియునుజిక్కకను నలు
దిక్కులకును బారుచుండె తెగి మొత్తంబై
యిక్కడ మనముండకనలు
దిక్కులకరిగినమృగాళి దివమెదొరుకుర్.

వ. అట్లేని తమ్ములారా, మొదట బయలుదేరునప్పు డాశ్రమం బున నియమించుకున్న రీతి మన మాయాదిశలకరిగి సమస్తమృగంబు ల వధియించి మధ్యాహ్నమున కిచటికరుగుదెంత మందరము మొత్త ముగా నాశ్రమంబున కరుగవలయు. ముందుగా నెవ్వరిచ్చటికివచ్చినను అందరు గలయునంతకు నిక్కడనేయుండవలయు. ప్రొద్దెక్కె పదండు. అని పాండవు లాయాదిశల కరిగినంత.

సైంధవుండు ప్రవేశించి.

సఖులంజూచి యీయరణ్యం బెంతదూరంబునడచినను అంతు లేకయున్నది. ఆహా యేమీవృక్షంబులు. సూర్యప్రకాశంబు మరుగున డ జేయుచున్నవే.

దర్వు-శంకరాభరణి-ఆది.

నింబపనసతింత్రిణీకదంబశోకముల్ - జంబుజంబీర వటారంభవ కుళముల్.

నారికేళఖర్జూరతాళచూతవృక్షముల్ - మీరిగగనమందుకొనగ
భారసాచుశాఖలుగ్.

వ. ఈ యుగ్రాటవి దాటునంతవరకు సైన్యంబులు చెదరకుండా
పొదవుకొనిరండు. అని కొంతదూరంబరిగి నెచ్చెలులారా సిచ్చటికొక
క్రోశడుదూరమున బయలుగాన్పించుచున్నది. అందు పథాయాసము
దీర్చుకొని యనంతరం బావలబోవుదముగాన రథంబులు త్వరితముగా
గానింపు. అని యరుగుచుండ. ద్రౌపది యాశ్రమంబులో నుండి

వ. ఆహా యెక్కడనో సైన్యకోలాహలములు వినబడుచున్న వే.
వెలుపలకరిగి చూచెదనని పర్ణకుటీరమునుండి బయలుకుజనుదెంచి
కదంబశాఖ హస్తముంబట్టుకొని సైంధవుబలంబుల నాలోకించి.

దరువు - శంకరా - చాపు.

అయ్యో పరబలంబు లగుపడెంగదా యీ యరణ్య మధ్య
మునకు నెచట నుండి వచ్చెనే॥ డయ్యో॥
పృథివియడరె పక్షితతులు బెదరి చెదల కెగశెనే॥ డయ్యో॥
నొంటెరిగనుంటి నాథు లింట లేని సమయమయ్యయ్యో
ధరను తమ్ములూరి రామూ కరుణలేక నేడిం॥ దయ్యో॥

వ. కానిమ్మా బలంబు లెటుబోవునో యీ తరువరంబు క్రింద
నుండి చూచెద.

అట సైంధవుండు సైన్య సమేతంబుగా నాశ్రమవనంబు సమీ
పించి ప్రియులారా.

సీ. మకరంద వరపాన మత్త చిత్తంబుల చలరేగి ఝుంకృతుల్ సలుపు
తేంట్లు । ఫలములు మెసవియు కలశినెండొంటితో కలకల బలికెడు
చిలుక గుములు । నవ పల్లవంబులు నమలిదంపతులుగా కూడి
యాడుచు బాడు కోకిలములు। సలలిత షడ్యమస్వరము లపించవము
ల్కెకరించి యాడు కేకీవ్రజంబు। పథికజనముల మనములు పల్ల
వింప । జేయు జాలిన మందసువాయువులును గలిగి వేడుకబొడ

మెడు । గనుగొనంగ నివ్వనలలామ నేరిదో నెరుగవలయు.

రాజేంద్రులారా పురందరు నందను వనంబుడిందుపరుపంజాలి నాడెందంబున కానందంబొనరించు నివ్వనంబున నెవ్వరుందురో చూతము.

అని కొంత దూరంబరిగి ఓహో, అచ్చట పర్ణకుటీరంబులు గాన వచ్చుచున్న వే ఆహా అల్లతరువరంబు క్రింద నొక మెరుంగుబోడి మెరయుచున్న దే దండనాథులారా మన దళంబుల నిచట దివియ నియమింపుడు గోటకాస్యా చూచితివా.

చ. కలువలకేరు కన్నులను కార్మొరుగుల్ దులకించు మేను ని
ర్మల శశిబోలు నెమ్మొగము మానితపల్లవపాణి యుగ్మముల్
గులుకుమిటారి గుబ్బలును కుందములల్ హసియించుదంతముల్
వలపుల దీవిమోవిగల వయ్యారి నొక్క తెగానుపించెడున్.

వ. గోటకాస్యా క్రొక్కారు మెరుంగు వసుంధరకరగు దెంచి నదికాబోలు. భూవరా! కాదు ఆకాంతయవ్వరోనవమోహనాంగి యగు భామ కాబోలు. గోటకాస్యా! ఏల నుడివెదవు భామగాదు.

ఉ. చిత్తరుబొమ్మ యచ్చెలువ చెల్వముగన్గొన దేహ మంతయున్
తత్తరమందె మన్మథుడు తాళగ నీడదె పుష్పబాణముల్
మొత్తముజేశి గాఢముగ ముంపదొడంగె నికెట్టులోర్తున
మ్మత్త గజేంద్రగామినిని మానక కౌగిటజేర్చుకుండినన్.
వ. గోటకాస్యా అద్ది బంగరు బొమ్మకాబోలు యట్లనిన.

క. వనజాయతలోచన మో
హన సుందర మేనికాంతి నతి చిత్రంబా
కనక మయంబులుగా ని
వ్వనమంత వెలింగె నహహవశమే పొగడన్.

వ. యిట్టి సుందరి నెందునుం గాన.

దరువు - కమాచి - ఆది.

వహ్వారే పువ్వుబోణి యవ్వరో వహ్వా
నాకు నువ్విల్లూరు దాని ముద్దునవ్వు మోముజూడ॥ వ॥

తుమ్మెదలను దొమ్మిశేయువేణీ అల్ల
కమ్మవిల్లు మెరుగుసాయాకమ్మనదగును॥ వాహ్వారే॥
కెంపూ సొంపూ మాయింపూ కెమ్మోవీ
ఘన చంపాకంబును తిరస్కరింపనగు నాశికా॥ వహా॥
గున్న హరులా మీరు నెన్నడూమూ మేను
వన్నె చిన్నగన్న ధృతిసన్నగిల్లుచున్నాదే॥ వహ్వా॥
భూవియందున చింతలపూడి రాఘవ
గావ్రబోవూ తమ్మలూరీ దేవు కృపయెట్లుందో॥ వాహ్వారే.

వ. ఘోటకాస్యా స్త్రీరూపమేకాని. ఘోటకాస్యుండు.

ఉత్పలమాలకా విక్రీడితవృత్తము॥ పన్నగ భామయో యమర భామయొ కాముని ముద్దుగుమ్మయో కిన్నరసుందరీమణియొ క్రీడజెరించు వనాధిదేవతో యిన్నలినాక్షీ మానుషపు యింతయెగాని యథార్థమేకతం బున్న తెరంగెరింగి ముదమొందగ కోమలి దెమ్మ భూవరా.

దరువు - శంకరాభరణ - చాపుతాళం.

అదె కనుంగొను రాజసుతా అల్లదె కనుంగొను రాజసుతా॥
ముదంబునను తన కెంగేలన్ కదంబశాఖన్ గదలించెన్
పదంబులెత్తుచు నిటుజూచెన్ సుదాతినలవృక్షము నీడన్.

స్థై — త్వరితముగా నీవటు బొమ్మ నెరుగుము నాసతిచేరి తెమ్మా తరుణిని శేయుము నాసొమ్మా మరువను నీయుపకారమ్మా॥ సారసముఖి యిటురాకున్నా మారుడు నిలువగ నీడన్నా నారీరత్నము మనకున్నా వేరే స్వర్గము లేదన్నా॥ రాఘవరావును నేలిన యా మోఘా స్త్రుడు మనయందు దయా బాగుగ నుంచిన భామకుయా భ్యావంతుడను నేనగుదునయా.

వ. గోటికాస్యా యాపాటలగంధి నాకు మనోనాయకియైన త్రిలోక రాజ్య సుఖంబనేక సుఖంబు లనుభవించుచు నేలునట్లు సంత

శించనే తుంట విల్కాని బంటుగా జేసుకొని కంటికింపగు నవ్వాలు గంటితోననంగి పెనంగెదను గాన.

దరువు - శంక - చాపు తాళం.

పోమ్మా భూవరా ఆసతినిటూ దెమ్మా సచివరా
సమ్మాతిగను నాదువృత్తమ్మా దానికెరుగదెల్పు పోమ్మ సచి
కలుగురాజ్య సుఖములు తన ఫలితములని తెలుపు పో పోమ్మ
తమ్మలూరి రాముదలచి నెమ్మతిగను దానికడకు పోమ్మ॥

వ. గోటకాస్యా మేమిా కమలాకరంబు సమీాపంబుననే యుండెదము. నీవు వేవేగయవ్వారిజానన కడకరిగి యెవ్విధంబున నైనను కార్యసిద్ధి గావించుకొని రమ్ము.

సింధు భూపాలా అమ్మాందగమన చందంబెట్టిదో తొందర పడకుము సాధారణ మగువగా నగుపడదు. పోయి వచ్చెద నని, గోటికాస్యుండు వచ్చుచుండ ద్రౌపది వృక్షంబు క్రిందనుండి.

ద్రౌ—బలంబులన్నియు నచటనేయుండి నొక చపలుండిచట కరుగుదెంచు చున్న వాడు కాననంబున పతులెంత దవ్వున నున్న వారలో ఎప్పటి కరుదెంతురో నే నొంటరిగా నాకంటకుని కంటకగపడితి నేమిగతి సంభవించునో కదా హా అన్నా కృష్ణాదేవ రక్షింపు రక్షింపు.

దరువు - హిందుస్థాని తోడి - ఆది.

కామకోటి సుందరాంగా భీమ విక్రమ శత్రుభంగా రాక్షస దనుజవిరామా తారకనామా శ్రీహరీ॥

పరమ పురుష భక్తపాలన దురితహరణ పతితపావన గరుడకేతనా ఉరగశయన సరసిజానయనా॥

సన్నుత తామరసాక్ష రావ నిన్ను నమ్మితి బ్రోవలేవా మున్ను అక్షయ వలువ లొసగి నన్ను గావవా॥

ధరణిజా మనోహరా మురహర కరుణాకరా పరగ తమ్మలూరి పురీవర పరాత్పరా॥ కామ॥

వ. దాసజన హృదయోల్లాస రాసక్రీడా విలాసా నాకే ద్రో సంబు ప్రాపింప కుండునట్లుగా కాపాడవే దయానిధి అనుచుండ. గోటకాస్యుండు చనుదెంచి మెల్లగా.

క. సరశిజ ముఖి దారుణ భీ
కర హరిశార్దూల ఖడ్గగజవానరసూ
కరమృగ సంఘంబులు గల
దురితాటవి నొంటి నుండు తొయ్యలి వెవరే.

వ. నీ రూపంబుజూడ నానందంబగుచున్నది నీవుండు స్థళంబు గనుంగొన దుఃఖంబు బొడమెడు హా.

సీ. కమల సంభవు బాసి కాంతారమును జేరి విహరించు పలుకుల వెలది వేమొ। నందకధరుయురమందుండ కన్నుగీడ సులుప నేతెంచిన చెలియవేమొ। త్రిదశాలయ సుఖంబువదలి యేకతమున దిరుగ బూనిన శచీదేవివేమొ। ధరణి యాకృతినిల్పి తరుణి రూపముదాల్చి నడవిగన్గొనెడు భూపడతివేమొ। కాము భామవో సోముని కాంతవేమొ। లేక వనదేవతవొ యిట్లుగాకయున్న నిట్టి సుకుమారతయు నేర్పులితరయువతు లందు గలుగునే దల్ప పూర్ణేందు వదనా.

మాటలు.

మనుష్య సంచారంబు లేని యీ గహనంబున నేకతంబయున్న కారణం బేమి.

గీ. నిన్ను వరపుత్రిగా గన్న ధన్యుడెవడు
నిరత సుఖముల నినుగూడు పురుషుడెవడు
నీదు నామము వినియెద నీరజాక్షి
శబ్దమెయ్యది నిక్కము జెపుమ దెలియా॥ అనిన ద్రౌపది.

దరువు - హిందుస్థాని - ఆది.

అన్నయ్యా యెవ్వరితన యుడవయ్యా నీవున్న దేశంబేదో దెల్పు మయ్యా॥ నన్ను తాంగ యెందూ జనుచున్న వాడవు ఘోరకాంతార శీమలోపలనూ జేరి యేకతమయున్న దాననూ మేరమీరి యిందు రా తీరుగాదయ్యా॥ అన్నా॥

ధరను తమ్మలూరి హారినీ మరువక దలచెదను మదినీ పరమ పాతివ్రత్యవ్రతము నెరుపూదూనయ్యా॥ అన్నా॥

ఇవ్వనంబున నేకతంబయున్న నాకడ కెందు నిమిత్తంబరుగు దెంచితివి ముందు నీచరితం బెరింగింపుము. అనిన గోటకాస్యుండు.

ఉ. భామిని నా తెరంగెరుగ బల్కెద సర్వము నాలకింపు స
ద్ధామ పరాక్రమప్రకట దర్పుడనే శిబివంశజాతుడన్
నామము గోటికాఖ్య జననాయకుడన్ సురథుండు తండ్రియా
సామజ ఘోటకాది బలసంఘము లెల్లను సింధు సైన్యముల్॥
వారల వేరువేరుగా వివరించెద నాకర్ణింపు.

దరువు - శంకర - ఆడి.

పుండరీక నయనా గను కొండలంటి మత్తవేదండ తండామూల నడుమనుండు బలుడు కాళింగమహీమండలుడు ద్దండుడతడు॥ పుం॥ కనక రథమునందు వెలుగు ఘనుడు క్షేమంకరుడు నిను గనుగొనుచు సొక్కు నతడు వినుతయశుడు సురథ నృపతి॥ పుండ॥

శూరుకా సౌవీరకుమారులు పన్నిరువురుజేరి కొలువ మత్త కరిపై పీరుడగుచూ ధారుణీ తమ్మలూరి విహారునీదలచుచు మెరయు మారాసమాకారుడరి వీరుడడుగో సైంధవుండు॥ పుండరీ॥

వ. మందగమనా ఆసైంధవుండు నీచందంబెరింగి రమ్మన నిం దుల కరుదెంచినవాడ. నిది మదీయ వృత్తాంతము. ఇంక నీ చరితం బెరిగింపు.

ద్రౌపదిపద్యం.

క. హితమతులు పాండురాజుకు
సుతులు పరాక్రములు శత్రుసూదనధీరుల్
పతులుగలదాన నన్నిటు
లితరులప్రియ మాటలాడు టెదియర్హ్వంబే.

అన్నా గోటికాస్యా.

దర్వు-శంకర-చాపు.

నా తెరగెరిగింతూ ధరణీనాయకావినూ- నీతియుతులు పాండుసుతుల- నాతినగుదునూ-

వినుతయశుడు పాంచాలవిభుడు జనకుడుగ్- ననుజనంబు కృష్ణ యనగదనరి నెగడుదుగ్-

సుతవతినీధర్మమతిని నితరకాంతగా- మతినిదలచి పెక్కులాడ హితవుగాదికా-

ధరనుతమ్ములూరిపురీ హరిని దలచుచుగ్ - సురగసుతుడవగుట నిన్నెరిగి యుండుదుగ్.

వ. భూపాలనందనా మత్ప్రాణనాధులు నన్ను యరణ్యంబునం దుంచి. గీ. పూర్వదిశకు ధర్మపుత్రుండు దక్షిణ । మునకు భీమసేను డును పడమర । కర్ణనుండు కవలు నర్ధినుత్తరమును । జనిరి వేటలాడ జనవరేణ్యా.

వ. అమ్మహాత్ములకు మీరు బంధువులగుదురుగదా. బంధుప్రియులగు నాశింధువైరిపరాక్రము లింతకు నరుదెంతురు. వారలు మీకు జేయు సత్కారంబులు గైకొనిన యనంతరంబ యరుగుదురు. నారకొచ్చువర కియ్యాశ్రమసమీపంబున నల్లకమలాకరంబుచెంత నాతరుషండంబున నివసించియుండుడు. అని ద్రౌపది పర్ణకుటీరము ప్రవేశిం

చిన గోటికాస్యుండు సైంధవుం జేర నతండు గోటికాస్యా యవ్వర ప్వ ప్వబోడీ యెరింగింపు రాజా.

మత్తకోకిల. ఆసతీతిలకంబువిను పాంచాలనందనకృష్ణయర్
భాసురాంగియు పాండవేయులభామ నిచ్చటయుంచియుర్
భూసుర ప్రియులంత వేటకు బోయిరు గ్రాటవ్రులకుర్
నాసువిక్రమములో త్తురింతకు నందరిర్ తానిలుమనెర్.

వ. ఆహా ఆసతి పాండవాంగనా. అయితే సంతోషము. రాజేంద్రులారా మనమామానినిని గొనివచ్చితిమేని కర్ణ శకుని దుర్యోధనాదులు విని సంతసింతురు. పాండవులు ధీరులని వాడుకయేగాని సమరమన్న నమిభయంబు గలవారలు. బలసంపన్నులగుదురేని జూదమున నలనాడు కులకాంతవలువలు వలుచుచుండ కలహామునకు జొరజాలక నిలచి చూచుచుందురా. సకలరాజ్యసంపదలు దుర్యోధనున కొసంగినట్లు ద్రౌపదిని మనకు వదలుదురు. కాక యుద్ధమునకు గడంగుదురేని వనవాసాయాసశరీరుల క్షణమాత్రమున జయింపగలము. అదియునుంగాక నవ్వనజాననతో ననంగిపెనంగ నామనంబు గోరుచున్నది. యెన్ని విధంబులనైనా నాయొప్పుల కుప్పను యొప్పించిగాని యొప్పనిచో బలాత్కారంబున గాని గొనివచ్చుట మంచిదిగా నెంచితిని నాయభిప్రాయంబు యింక మీమనింబుల తెరంగెరింగింపుడు.

రాజా-క. మునురాడ నూయమునకై
నని మమ్ముల గెలచి ధనములర్జునుడు గొనెర్
వనజాక్షిని తేవే చను
మనుమానంబేల కయ్యమైనను మేలే.

వ. భండనంబగు నేని మాప్రాణంబులు దాపక నేపగిదినైన నా పాండవుల జయించుదుము గాన నయ్యండజాక్షిని దోట్కొని రమ్ము పొమ్ము. సైం—అయితే రాజేంద్రులారా మీరందరిచ్చటనే యుండుడు గోటికాస్యా పోదము రమ్ము అని యిరువురు నతిత్వరితంబుగా

జని గోటికాస్యా నీవీ కదంబశాఖ మరుంగున నుండుమని సైంధవుండు పర్ణ కుటీరంబుజొచ్చి ద్రౌపదిం జూచి.

క. అలికులవేణిరో కుశలమే
సలలిత సద్భక్తి వినయ సంభ్రమములతో
గొలువగ మెలగెడు నీపతు
లలఘుబలుల్ శుభులె తెలియ నానతియిమ్మా.

వ. మీ ఆశ్రమ మునులు పరిచారకులు అందరు శుభముగా యున్న వారా సుదతి.

ద్రౌపది.

గీ. మాకు కుశలము భూనాథ మీకు శుభమే
మత్పతులు వేటకేగిరమ్మాన్య చరితు
లరుగు డెంచియు మిమ్ముల నాదరించి
పూజ శేతురనిలువుమో రాజవర్యా.

వ. కురు పాండవులకు బంధుండవగు నీవరుగు డెంచుట్క మత్పురుషులు సంతసింతురు యీ పాద్యంబుగొని యీకృష్ణాజినంబుపయిం గూచుచుండి కురంగమాంసమును భుజియింపుము మృగయా వినోదార్థం బరిగిన నా ప్రాణనాథులే తెంతురు. వారునిం బూజింతురు. వారి పూజ నలుగైకొని నయనంతరంబ మీ పరిజన సమేతంబుగా నరుగుదురుగాన వారొచ్చు నంతవరకీ యాశ్రమంబున నుండుడు అనిన సైంధవుండు.

ఉ. అంగన నీవొసంగతిథి యర్చనలం బరితుష్టి జెందితి
న్నంగజు బాణజాలముల యంగములెల్లను చాలనొచ్చెన
న్నుం గరుణార్ద్రి దృష్టిని గనుంగొను మింకిటకాలయాపనం
బుం గలుగింపనేల నికబోదము స్యందనమెక్కు సుందరీ.

వ. సుదతీ మృదువగు నీపదంబుల రుధిరంబులు బొదల కఠిన శిలలం ద్రొక్కుచు నీరీతి నవయనేల భోగహీనులయి కందమూలంబులు నమలి పాదపంబుల నీడలవశియించి బాధలజెందునట్టి మగల.

దరువు—ఆది.

కాంతలు గోరుదురే యిట్టివారి కాంతలు గోరుదురే

చింతచేత పసులచెంతలజేరియూ కాంతారంబుల కష్టించెడు వారీ కాంతలు.

ధనమణి సంపద బాయాదులుగొన మునులయ్యాడవుల ననయు ముండు వారి కాంతలు గోరుదురే.

ధరణీ రాజ్యము పరులపాలుజేశీ పరగ భిక్షులయి ఫలములు దినువారి॥ కాంతలు॥

ధరను తమ్ములూరి హారినిదలంచుచు సరివారలు నగ దిరిగెడు వారల॥ కాంతలు గోరుదురే॥

వ. అతివా నీపతులగూడి యంత కాలంబుండినను కష్టంబు లే కాని సుఖంబులు గలుగ నేరవు. నీపతులరీతిగానే.

చ. కమలదళాక్షి నీవిటుల కానన శీమల కందమూలముల్
నమలుచు పర్ణమందిరములందు వశింపగనేల నింకనన్
గమణునిగావరింపు మదిరంజిలకోరినకోర్కెల్లనీ
కమరుననంత భోగములు నందగవచ్చును సార్వకాలముల్.

వ. అనిన ద్రౌపది మనంబున అయ్యయ్యో యీతం డన్న యని పూజించితి నీ దురాచారుండు క్రూర కర్మంబునకు జొరదలంచిన వాడక్కటా నాపతులెంత తడవు కరుగుదెంతురో కదా వారలొచ్చు నంతకు నయోక్తుల కొంత కాలయాపనంబు జరిపెదను గాకా.

దరువు - హిందు - పీలు - ఆట.

అన్నా సైంధవ అన్నయ్యావు గావా నన్నీటులాడూటా న్యాయమా అన్నా సైంధవా యిది పల్లవి.

కురుపాండవులాకూ గూర్చుచెల్లెలానా బరగీన దుస్సలాపతి వీవన్నా అన్నా సైంధవా.

తోడాబుట్టుననను పాడిదప్పినమాటా లాడేదునావంటి తో డూలులేరా- అన్నా సైంధవా॥

నూరూలుసద్గుణా ధారూలూ ధర్మసంచారూలూ మీరలే మే రాదప్పుదురా అన్నా సైంధవా॥

ధరతమ్ములూరీ శ్రీహరినినుతించేడి తరుణీగదాయా నీకరుణించు మన్నా అన్నాసైంధవ అన్నయ్యా సైంధవా॥

ఉ. కోరగగూడునేయిటుల కోరికగల్గిననీకుకామినుల్
రారెధరాతలంబునను రాజులునవ్వగ వంశవృత్తులన్
మీరుదురేకులాంగనలు మెత్తురెతుచ్ఛసుఖంపునూతులన్
జారుదురేయశంబుజెడు సద్గతిదూరుడవౌదుమానుమీ.

వ. సద్వంశసంభవుండగు నీవే నీతిమాలినపనికి జొరదలంచిన నింక నితరులెట్లు నిలుతురుగాన యీతలంపులుడుగు.
సైంధ—నాతీ తాతకుతగనేర్పునటుల నీతులుబోధించెదవా ?

దర్వు—శంక. ఆది.

తరలాక్షీ రాజధర్మమువినవే సురుచిరసుందర వరకాంతలగని వరుసవెతుకజన దరయన్నృపులకని॥ తరలాక్షీ॥

వనితారత్నములనుమపభోగంబునకై ధరణిని జననమొందిరని॥ తరలాక్షీ॥

వావులెన్న నేల మోవిపానకంబీవెగ్రోలెద కీవిమీరనో ధరను తమ్ములూరీ సరశిజనాభుండెరిగిననించుక వెరపుదోచదో॥ తరలాక్షీ॥

వ. కామినీ లోకంబున కామంభనుభవింప కామినులను కా మంబుదీర్ప బురుషులంగా రెండుజాతుల నాదియందే విధిసృజియించె నెవ్వరివలన నానందముగా సుఖముగలుగునో వతండే నాధుండుగాన నీమాటలవలన ప్రయోజనంబులేదు నీవుసుఖించుకాలంబు సమీపించి యే నేనగుపడితి నింకభోగభాగినివయ్యెదు సమ్మతిగాలెమ్ము పోదము మానినీ అనిన ద్రౌపదిమనంబున యీపాపాత్ముని కెన్ని ధర్మపదంబు

లు బోధించినను రోగికి భక్ష్యభోజ్యంబుల రోగంబు లధికంబులగునట్లు వీనికి దుర్గుణంబు హెచ్చుచున్నది కామాంధుండుగాన సామాన్యవాక్యంబుల జక్కబడడు బెట్టిదంపునుడువుల నిక్కటిలుని తిరస్కరించెద.

దర్వు— బేగడ అట.

వినుముసింధుభూవరా బలవద్విరోధముబూన జెడుదువురా॥ ఇనసమతేజుడు ఘనుడనఘుడుశౌర్య ధనుడగుధర్మనందనుని మార్కొన హిమ వనగజముగనిడాయజని మిళ్ళనుగనుంగొనబోవుటని నవిలోనిశిత శరంబులను తలదునుము నిక ననుమానపడకుము॥ విను॥

తామసగుణనుద్దామభీముసత్వ భీముని నెదురింపగా మది నెంచుట సామజంబును చీరిచంపెడు నామృగేంద్రుని ప్రేమద్రువ్వుటె నామనుణచును గదచేదేహంబోముకొను నిది నిజమునిజముర॥ విను॥

విలశితాంతరవైరి బలమర్దనుడుధీరు డలఘుతరాస్త్రశస్త్రంబులుగలపార్థుని దలపడుట బెబ్బులినిడాశియు కొలచెవేశియు తలగద్రోయగ వలెననుట నిలపాలగుదువే తొలగిపోవలదు వలదుర॥ విను॥

ఘోరాహవవీరులారూఢకవచులపార విక్రములుజితారులాక వలతో బోరదుష్టోరగద్విత యము కోరలను జీరగమకించుటె చేరెదంత కుపురికిరిక చెడకోరి దుర్గుణసత్యమిదిరా॥ విను॥

ధరనురాఘవరావు నరశిరక్షించు శ్రీధరుడుతమ్ములూరి హరి సోదరియని యెరుగకనునాదరికిజేరితివిర దురాత్మక చక్రధారిచేనోరిగెదవు మరువుమీభ్రమ సరిగాదు సరిగాదుపోర॥ వినుము॥

క. ధర్మవతి నన్ను నిట్టుల
ధర్మంబులు బలుకనీకు దగునాబుద్ధిః
కర్మాను సారణీయను
ధర్మమువృథయగున చద్దతలపునకీర్చెః.

మాటలు.

అళికుళీరంబులు తెగుకాలంబునకు చూలుదాల్చినష్టంబుబొందు

రీతి నీకును వినాశకాలంబునకీ విపరీతంబగు గుణంబుగలిగెగాబోలు పాండవావమానంబు జేశి బ్రతుకువారలుగలరె చెడకుము సైంధవా! పొమ్ము అనిన సైంధవుండు.

ఏమేమి ద్రాపదీ నీపతులు బలవంతులా ?

దర్వు—శంకరా. చాపు.

ఎరుగనటేవారిమానినీ నేనెరుగనటేవారి మానినీ॥

ఎరుగననుచుబహు వెరపింపబోకుము సురలకు వెరువనీ పురుషు లెంతవారలు॥ ఎరుగ॥

పంచపతులు గలరంచునెంచెదేమొ వంచించిరణమున చించి చెండాడుదు॥ ఎరుగ॥

శకుని సుయోధనులకునోడి పరదేశకులగు చడవుల నొకచో నుండక తిరుగుటె॥ ఎరుగు॥

పుడమిని చింతలపూడి రాఘవరావు నృడు వేట్క బ్రోచురా ముడురానడలను॥ ఎరుగు॥

ద్రౌపదివాక్యం.

వరే పాపాత్మా ? నాపతులసత్యంబు జగంబుల నిత్యంబు సేయ నత్యంతకష్టంబులకోర్చి నిచ్చట నున్నవారలుగాని శకుని ధుర్యోధను లకు వెరచి యొదిగినవారలుగారు యట్టి సత్యక్షమాశాంతి పరులగు.

దర్వు—శంక. ఆది.

పాండవేయులతూలనాడుదువా చెడిపోదువా॥ పాండ॥

దండిమగలు దండబలులరి తండఖండన పండితులు మార్తాండ తేజులు భండనంబునఁ చెండాడుదురూ శరకాండంబులచేనిను ఘోరశ స్త్రవిహారులంచితో దారులాహవశూరులెందున లేరు సరియస్వీరులతో బోర నీరూపుమాపెదరేరా తగదుపోరా॥ పాండ॥

నోరికొచ్చిన తీరువారల చోరతనమున మీరిపల్కెడు నేరవిక భీపోర పరసతి గోరాకుసద్గతీ దూరాడవయ్యేదు॥ పాండ॥

కోరిరాఘవరావునేలిన ధారుణీవరతమ్ములూరి విహారుడగు శ్రీ రాముపదముల జేరూమూ కడతేరే దారీజూపుమని॥ పాండ॥

వ. అనిన ద్రౌపదీ? నీపురుషులు ధైర్యసమగ్రులే వారు జేసిన పనులే దెల్పుచున్నవి.

సీ. అలనాడు జూదంబునందోడి నిలువగా బలవంతులే నీదు పతులు కాంత। కులసతివలువలు వలువంగజూడగా బలవంతులేనీదు పతులుకాంత। ఆడవికేగుమటన్న నడలుచునేగగా బలవంతులేనీదు పతులు కాంత। కఠినరాలనుద్రొక్కి యటునిటుదిరుగగా బలవంతులేనీదు పతులు కాంత। నారచీరెలుధరియించి పారెరకట। కూరగాయలు నమలుచు కొండగుహల। పులులుగలశిమెలంగు దుర్బలులనింత। వింతవారల నికనెందుగాంతునటవే॥

అనిన ద్రౌపది సైంధవుంజూచి వరే నీతివిహీనా! జగంబుల కుపద్రవంబు గలిగించు నివాతకవచులను దానవుల గీర్వాణ విభుండోర్వజాలక పార్థునింబ్రార్థించిన నమ్మహాత్ముండు మాతలిప్రయుక్తంబైన దివ్యరథంబెక్కి నెక్కుండు దేవలోకంబున కరిగిన మహేంద్రు నర్థాసనంబెక్కి నివాతకవచాది దుష్టునవధియించి దేవదత్తకిరీటంబులు బహుమానంబులు వడశెనుమేశుమెప్పించియు గాంతకాలప్రయుక్తంబగు పాశుపతంబుగొనియె. నట్టిమహావీరుండగు యర్జనునితో జరాసంధబకహిడింబకిమ్మీర జటాసురాధుల నస్త్రశస్త్రంబులులేక మల్లయుద్ధంబున జయించి కుబేరునివాసంబునకరిగి యక్షరాక్షసులనోడించి సౌగంధిక కుసుమంబులు గొనివచ్చిన సిహ్వాబలుండగు భీమసేనునితో॥

దర్వు- ఏకతాళం.

పగబెట్టుకుంటివిక బ్రతుకాగలవా॥ పగ॥

మగువాలగోరూట తగదూతులువా జగమూలుగాల్చేడి చండాతేజులతో॥ పగ॥

పాండావావీరుల దండీశరంబూల భండానముననీదు కండాలు రాలుంగ॥ పగ॥

మదగజబృందముల గదచేజడియగొట్టి పృధివీపాలుసేయూ భీమూనితోడాను॥ పగ॥

హెచ్చుశరంబూల గృచ్చిపాతిపెట్టు సచ్చారిత్రుడు భీభత్సూనితో లేని॥ పగ॥

యిలను తమ్ములూరి జలజాక్షుమనమూన దలచూవారలాని తెలశి తెలశియిట్లు॥ పగ॥

సైంధవుండు భామినీ నిద్రాహారంబులు వర్జించి నడఘుల నిడుములుగుడుచుచున్న వాడేయని పుత్రవాత్సల్యంబున సుత్రాముండు నిర్జరపురి కర్జునను బిలుపించినవాడదియు నెకపరాక్రమంబె వానేల భూషించెదవు.

ఉ. సారసనేత్రిరోవినుము శౌర్యబలంబులు గల్గువాడనా
పేరువినంగభూపతులు భీతిలుచుండుదురట్టినర్షపుదీ
కోరకద్రోచిపుచ్చెదవు కోరికయుండినసంభవించునే
దారయమత్సమానుడొక డన్యుడులేడికరమ్ము ప్రీతితోన్॥

అనిన ద్రౌపది వరేదుగ్మార్గ నేనెక్కడాని నిక్కడచిక్కితిసని పెక్కులుప్రేలకు నక్కమలనాభుండు మిక్కుటమగు తేరెక్కి పాంచజన్య రవంబుతో నిన్ను నెక్కడికేగినను చెక్కలు చెక్కలుగా దునుము నిక్కడనుండక ఛీపొమ్ము.

సైంధవుండు, ద్రౌపది.

క. ఎర్రుగుదుమును మాగధునకు
వెరచి సముద్రంబునందు వీరగుణంబుల్
మరచియొదిగి యుండెడునా
హరిబల శౌర్యములునాకు నహాహావింతల్॥

వ. చిన్ననాడు ఘోషకన్యకల వలువలు వెన్నముద్దలు దొంగిలించె నతనివద్ద స్త్రీలచెరిత్రంబు లనేకంబులుగలవు గాన నతనిని చెలువయనవచ్చునే.

ద్రౌపది.

వరే సైంధవ సకలలోకరక్షకుండగు పుండరీకాక్షు నెరుంగక నాక్షేపించి పలికెదవు నమ్మహాత్ముండుగాడు నీవేయూడు దానవు.

దర్వు- శంకర. ఆది.

తగదుర ఛీపో సైంధవా తగదు తగదుర ఛీపో సైంధవా మగవాడ వెనీవు మగువవుగాక నా మగలు లేనితరి మగువలచేరరా॥ త॥ ధీరులు పాండవధీరులు లేరని చోరుడవై వనీ దూరితివిర ఛీ॥ తగ॥

ధరణిజగొంపోయి దురమునరాముని శరమునబడెదశ శిరుడ ౭వినవా॥ తగ॥

రాఘవరావును రక్షణజేసిన యాఘనుడగు హరికనుజ నెరుగవే॥ తగదురా ఛీపో సైంధవా॥

మాటలు.

పాపి నీవు రావణునిరీతి సైన్యసమేతంబుగా చెడనున్నావు.
అనిన సైంధవుండు ద్రౌపది.

గీ. రామునంతటివారె నీరమణులతివ
గెరలిమాగోటికాస్యుడే గెలువగలడు
వారిగొనియాడ నినుగావ లేరువట్టి
యాస లేటికి నాసొమ్ము వైతివీవూ.
అనిన ద్రౌపది.

మాటలు.

వరే తులువ పలుకనేరవు కలువలరేని కులంబు వెలుంగజేయు పాండవుల బలంబు లెరుంగ నీకలవియే నామాటలివుడు నీచెవినాటున.

దర్వు- శంకర. ఆ.

అప్పుడెరుగనగును సైంధవ అప్పుడెరుగనగును నిప్పులురాల్ల దత్రిప్పుచు భీముడు గొప్పకేకవేసి కుప్పలింపగా॥ న॥

వినుతయశుడుయమ తనయుడనుజులతో ననినినునాపో శనము గొనగబూను॥ న॥

మందునగ్నిగతి గాండీవముచే నుండగవెలుగా ఖండలసుతు గను॥ న॥

ధరనుతమ్ములూరి హరినెంచుచుకవ లరిమురిగా శరవరషము గురుపగ॥ న॥

సైంధవుండు ద్రౌపదియేల బెదరించెదు.

క. నీకాంతు లొక్కరేకా
దేకంబై జగములెల్ల నెత్తివచ్చినన్
బోకార్తుగాని విడువను
వ్యాకులతన్ జెందియెందు నరిగెదతరుణీ.

వ. యీసంవాదంబువలననే వృథాకాలంబు జరుగుచున్నది. వేవేగ నరుగుదమురమ్ము మానినీ అని సైంధవుండు సమీపించుచుండ.

ద్రౌపది మనంబున అయ్యయో! యిద్దురాత్ముండు నావద్దకు నిర్దయుండై తద్దయుజనుదెంచుచున్నవాడు నింకనేమి శేయుదాన నని కోపభయంబులు మనంబున బెనంగొన నుత్తరీయంబు చక్కనొత్తుచు॥

దరువు - శంక. ఏక.

ఓరే దురాత్మా ఛీపోర ఓరీదురాత్మా మేరమీరికోరిపైకి దూరిదూరివచ్చెదేరా॥ ఓరి॥

కలకలనుచు బలుకునీదు బలమునేలపాలుగాను॥ ఓరి॥
కాలపక్వమయ్యె నిప్డేల తూలిపల్కెదావు॥ ఓరి॥
పాండుసుతుల బాణమూల పాలుగానున్నావు॥ ఓరి॥
వావివరుసలేని దుస్స్వభావ చావుగలుగుపోర॥ ఓరి॥
తమ్ములూరిధాముమదిని నమ్మిచెడక బ్రతుకుపోర॥ ఓరి॥

సంధి॥ అనిద్రౌపది యీకుటిలుండుపైకి గవయుబోవుచున్నవాడెంతకయినను సాహసుండె అక్కట! నింకనేమిసేయుదాన అల్ల వృక్షంబుక్రింద యోగసమాధినున్న ధౌమ్యమునీంద్రుచెంతకయిన జేరు

డాన నని జనుచుండ సైంధవుం డడ్డంబుగా నిలచి తరుణీ యెందు బోయెదవు॥

దర్వు - హిందుస్తాని ఏక సంవాదం

వలవనిపలుకులు బలికినదీరదు కలికిరో యిటురమ్మ॥
మాటలు॥ ద్రౌ॥ వరే అడ్డంబురాకు॥

దర్వు॥ తులువాననిన్నిటులనకుము నేనీకలవిగాను రాపొమ్మ॥

మా॥ తరుణీ నిన్ను బలాత్కారంబుగా నెత్తుకొని అల్లకాంచన రథం బునగాని నాభద్రగజంబుపైగాని నిడుకొని మాపురంబున కరిగెద.

ద॥ యోచింపక నిన్నెత్తుక నేగెదనో చపలాక్షిరొచూడు.

సంధిమాట॥ అని హస్తంబుపట్టిన ద్రౌపది ఓరిమదాంధా నా హస్తంబువిడువు విడవరాపాపిష్టా ! ఛీఛీనన్నంటకురా పాపి నీచా చెడుదువురా నేడు అనిహస్తంబుతో గొట్టిన పడి ద్రౌపదీ యెంతబలశాలివే భూమిపైబడునట్లుకొట్టితివి కానిమ్ము అని వెంటనేలేచి కోమ లాంగీ॥

గీ. ఇంతమాత్రంబునకె నిన్ను విడతునటవె
నీడుసైంధవుడరిబల విక్రముండు
యెరుగవేనింకగొంపోదు నెవ్వరడ్డ
పడినవదలను నాదగు బలముజూడు.

అని బలాత్కారంబుగా నెత్తుకొనిన.

ద్రౌపది మాటలు.

ఓరి కులద్రోహి యెంతపాపంబునకు పాలుపడితివి నన్ను దిగ విడువుము. సైంధవుండు ద్రౌపదీ యింక బలుకబోకుము.

వరేగోటికాస్యా రాజా కార్యసిద్ధియయ్యనే వరే పాండవాం॥

నను యెత్తుకవచ్చుచున్నవాడ కలయరమ్మ రాజా యిదేవృక్షంబు క్రిందనుండి వచ్చుచున్నవాడ.

అంత ద్రౌపది దుఃఖించుచు.

అయ్యయో! వీరిద్దరుబారి నెవ్విధంబున దప్పించుకొనియెద ధాత్రిక పుష్పంబులకొరకు వనంబునకరిగి యింకనురాదాయె ధౌమ్య మునీంద్రునయినను బిలుచుకొనియెదనని.

దర్బా- హిందూ- రూప-

శరణు ధౌమ్యమునివరేణ్య కరుణజూడవే పరులపాలయి పోవు దాన నరశికావవే॥ శర॥

పాపి సైంధవుండు నన్ను బట్టిగొంపోయె ఓపిమీరా లడ్డగించి కాపాడారారే॥ శర॥

రమణచింతలపూడి రాఘవరావు నేలినా భువిని తమ్ములూరిశౌరి బ్రోవడాయనో॥ శర॥

మాటలు॥ హాదైవమా! ధౌమ్యమునీంద్రుండు నిండుయోగ సమాధినుండె గాబోలు కాదేని పలుకడే అనిగొప్పగా, ధౌమ్య మునీంద్రా రక్షింపు రక్షింపు.

ధౌమ్యుండాలించి హా! యిది పాండవాంగన నెలుంగుగా నున్నదే హా! ద్రౌపది యేమీ ద్రౌపది తనమనంబున యిమ్మహాత్ముండు యింతకుముందు నామొరాలించియుండడు గాబోలు నాస్థితి యెరింగినేని యేమీయని యేలనుడువును గాన మరల నాస్థితి దెల్పెద ధౌమ్యమునీంద్రా!

ఉ. పాపముకోర్చి సైంధవుడు పయ్యెదబట్టియుకూలద్రోచిసం
తాపము నొందునన్నలిమితాగొని పోవుచునున్నవాడ హా
నాపతులింటలేనితరి నన్నిటుజేశె దురాత్ముడింకనో
తాపసవర్యశిష్య సతితాపముమాన్పను వేగరాగదే.

ధౌమ్యుండు అయ్యయ్యో ? దురాత్ముండింతపనికి వెతకెనా ద్రౌపదీ భయపడకుము వచ్చుచున్నవాడ వరే సైంధవా మదాంధా పోకు పోకు ధాత్రికయు గానరాదెందుబోయెనో.

ఓధాత్రికా నాయనా పుష్పంబులుగోసి వనంబుననుండిదేవచ్చు చున్నదానను. ధాత్రికా నీపుష్పంబులు పృథివిపాలగు పాండవులాశ్ర మంబునలేనితరి మదాంధుండగు సైంధవుండదయుండయి ద్రౌపదిని గొంపోవుచున్నవాడు నీవీకృష్ణాజనపూజాపాత్రాదిపరికరంబులు గనిపె ట్టుకొని యాశ్రమంబుననేయుండుము ఆకులద్రోహుండు పాంచాల నందన యడ నేమిదోసంబు వెతకునో నేను వేగంబవెంటనరిగెద. అడవుల నుండి వారిపుడే నరుగుదెంతురు వారల కీవృత్తాంతం బెరిగింపు మనిన.

ధాత్రిక॥ అయ్యో తండ్రీ మనపాండవాంగన కెంతయాపద సం భవించే హా ! ధౌమ్యుండు ధాత్రికా వగవకు పరమపతివ్రతయగు నాసుదతికొక్క దురితంబుం బొరయదు వారలు బహుదూరం బరగి యుందురు నేనరగుచున్నవాడ.

సంధి॥ అని ధౌమ్యుండతిత్వరిత గమనంబున సైంధవుం జేరవ చ్చుచుండ నచ్చట ద్రౌపది సైంధవుబాహువులలోయుండి దుఃఖితయ గుచు అయ్యో ! ధౌమ్యమునీంద్రుండు కలయరాడాయె !

సీ. బాణాస్త్రసంపూర్ణ తూణీరధరులార నాకడ్డపడరారెనాథులార ।
భండనోద్దండమార్తాండ విగ్రహులార నాకడ్డపడరారెనాథులార ।
శరణాగతత్రాణ శౌర్యసత్వములార నాకడ్డపడరారెనాథులార ।
ఖండితశత్రుకోదండపండితులార నాకడ్డపడరారెనాథులార । విను
తబలులార పాండవతనయులార । ధర్మపరులారనాపదోద్ధారులార
ధీరమతులార సదమలాచారులార । రారెదయజూచిగావరే రమ
ణులారా॥

అనుచుండ ద్రౌపది యింక దుఃఖింపకు ధౌమ్యుండనిదే కలయ వచ్చుచున్నవాడనని సైంధవుంజూచి.

ఉ. ఓరిదయావిహీనయిటులొప్పునె సాధ్వీసుశీలధర్మసం
చారిణియాజ్ఞసేసినవిచారత దోట్కొనియెందుబోయెదొ
శూరులుపాండుపుత్రులతి ఘోరశరంబుల నిన్నుగూల్తురీ
వారిజనేత్రినిన్వదలు వావినెరుంగుముకాత్మ సైంధవా.

వ॥ ఓరికులపాంసనా నన్ను కలయరానిమ్ము చెడిపోకు యింక నామాటలువిని యాపాటలాధరిని వదలు.

అనుచుండ సైంధవుండేమియుం బలుకక ద్రౌపది నెత్తుకొనుచు సత్వరంబుగా జని రధంబుపయిం గూర్చుండబెట్టుకొని గోటికాస్యా నేనుముందు జనుచుండెద నీవాబలంబులం గలుపుకొని దండనాధ సమేతంబుగా నావెంటజనుదెమ్ము అని సైంధవుండాజ్ఞాపించి ద్రౌపది ప్రలాపించుచుండ నదిసరకుసేయక యరదంబు దోలుకొనిపోవుచుండె ధౌమ్యుండు వెంటనంటి వరే తుచ్ఛా యిచ్ఛపలాతీ నెచ్చటికి గొంపోయెదువింక.

దర్వు- శంక. ఆది.

విడువిడు విడువుము సైంధనా యింక విడువిడువిడువుము సైంధవా చెడు కాలమురా ఛీ యీపాండవపడతినిబట్టియు బ్రతుకగలావే పరమపతివ్రత పరిభవఘోరా దురితమునిన్నూ నురణము జేసుర॥ వి॥
సైంధవపాంచాల నందనగొనుట అందనిఫలములకాశించుటఛీ॥ వి॥
ధరచింతలపూడి వరరాఘవరావు నరశిబ్రోచుసీతావరుడిదితగదను॥
విడువిడు విడువుము॥

సైంధవుండు ధౌమ్యమునీంద్రా.

ఉ. ఏటికి వేదపారగుడ వీవువృధాశ్రమజెందె దింకని
చ్చోటికి నాప్తులయ్యమరపుంగవులడ్డమువచ్చి లాగినం
గీటడగింతు నాజిననుగెల్తురె కోవిదధీరునైన నా
బోటినృపాలుతోడపగబూనుట వైదికఛాందసంబొకో.

వ. కాదేని అరణ్యంబుననుండి తపంబు శేయు పారుండవు నీవు

మాబోటి రాజులవెంటవచ్చెదవా, నింక నైనను గ్రహించుకో నీకిమ్మ గుచోట భగవద్ధ్యానంబు జేయుచునుండు పొమ్ము॥ అనిన॥ ధౌమ్య మునీంద్రుండు. వరే నావైదికఛాందసంబు నీరాజమదాంధత్వంబు పాం డవులు నిశితశరంబులు పుంఖానుపుంఖంబులుగా నీపై ప్రయోగించు నప్పుడెరిగెదవు నిదియునుం గాక నీవు రాజవా.

గీ. పరగ పూర్వులచరితంబు పాడుజేసి
రాజధర్మంబు లెల్లను రాలగలపి
యితర కాంతలగోరెడు హీనమతివి
రాజవే నీవహోయెలుక రాజవగుదూ.

వ. వరే యింక నామాటవిని యీ పాంచాలరాజనందనను వదలి పాండవదృగ్గోచరుండవుగాకుండ ప్రాణంబులు గాపాడుకొనుము అనిన సైంధవుండేమియుం బలుకక జనుచుండ. ద్రౌపది సైంధవుం జూచి.

క. చపలమతి పరమధార్మికు
జపపరు నిందింపనగున ఛాఛీతగునా
కృపణుడ వినాశకాలే
విపరీతపు బుద్ధియనుట వినవా చెడవా.

అని ధౌమ్యునితో నెలుగెత్తి.

క. జనకా మీరాయాసం
బును బొందక మందగమనముగ జనుదెండీ
తని బారిగొన కుంతీ
తనయులు రాగలరు నెందు దాగవిడతురే.

అని ద్రౌపది బలుకుచుండ సైంధవుండు సత్వరంబుగా రథంబు దోలుకొని పోవుచుండె.

వ. అంత బలంబులుగలియవచ్చిన ధౌమ్యుండు తొలంగి బలం బులకు వెనకై యాక్రోశవచనంబెల వధియించి మొదల తమరు నియ

ఖించుకొనిన సంకేతస్థలంబునకు ముందుగా ధర్మజుండు సనుదెంచి. సారథితో మార్తాండుండు గగన మధ్యంబున వెలుంగుచున్న వాడు యింత కాలంబైనను అనుజులు రారైరి, యంత దూరంబరిగియుందు రో యని యనుచుండ వారలు జనుదెంచి ధర్మనందనా వందనంబులు జయంబు గలుగు సోదరులారా అన్నయ్యా మేమందర మాయాదిశల కరిగి మాకంటికగపడిన దుష్ట మృగంబులనన్నిటిని నష్టంబుగావించి వచ్చితిమి. అయితే సంతోషము బ్రాహ్మణోపద్రవంబుదొలంగించితిరి. తత్ప్రియుక్తాశీర్వాద పాత్రులమైతిమి మంచిదియె. కాని తమ్ములారా దాహంబగుచున్నది. దుశ్శకునంబులు గానుపించుచున్నవి గంటిరా.

దరువు.

ఇదేమోకదా నేడూ విపరీతామాహాహా అదెపక్షిబృందంబు చదలావా పోయెనీ॥ దే॥ వరుడూ మనడాపల నరచేదిశలందూవావిరి గ్రమ్మె కాలాహివల్మీకామెక్కె॥ ఇ॥ మనమూకలకబారె తనువూ పరవశమాయే మనపై తమ్ములూరి వనజాక్షుకృప లేదిదే॥

ఈతోచు నుత్పాతంబులు చూడగా.

ఉ. సోదరులార యీగతిని సూచకమేదొ పరాభవంబునా
పాదిలనున్నదక్కట సుభావ పవిత్రచరిత్ర ధర్మసం
పాదిని కృష్ణకేమిగనపాయము గల్గునొనొంటినుండు వే
పోదము కాలయాపనముపొందదు యింకిటులెందు ప్రీతితోన్.

వ. క్రూరమతులు ధార్తరాష్ట్రులు మనకపకారంబు శేయ కాచుకొని తిరుగుచుందురు ఆశ్రమంబున నొంటినున్న ద్రౌపదికేమి యుపాధిగలుగునో నామనంబు వికలంబగుచున్నది హా! యిదేమికారణమో తెలియదాయెననిన వారలు ధర్మజుంజూచి.

అన్నా,

చ. పుడమియుసర్వభోగములు బోవగజూదమునాడు వేళలన్
పడతిని నాదురాత్మకులు పయ్యెదబట్టియులాగు వేళలన్

నడలుచు ఘోర కానలకు నందరము౯ జను దెంచు వేళల౯
చెడదు మనోదృఢంబిపుడు చెడ్డదదే మొయెరుంగ మగ్రజా.

వ. అనిన ధర్మజుండు తమ్ములారా ఆయాపదలు మనకొదవినపుడు ద్రుపదనందన మనకడమెలంగుచుండెను. ఇంత కాలంబెన్నడు ద్రుపదనందన నొంటినుంచి కాననంబున దిరిగినవారముగాము. కావున నిదియాలస్యంబు శేయు సమయంబుగాదరదంబులెక్కుడు వేవేగబోవలయుననిన అన్నా ధర్మజా చిత్తమాలాగే వెళ్ళుదము లెండని వారలందరు రథంబులెక్కి కొంతదూరంబరగిరంత. ఆశ్రమవనంబు దవ్వ్వలంగాంచి ధర్మజుండు తమ్ములతో తమ్ములారా ఏమీకాలగతి నానేత్రంబులకంతయు విపరీతంబులుగా దోచుచున్నవే.

సీ. కనుగొనశశిలేని గగనంబుమాట్కి సత్పుత్ర సంతతిలేని పురుషుపో
ల్కి। కమలంబులుండని కమలాకమురీతి పతిహీనయైనయయ్యతివపో
ల్కి। వాసరమణిలేని వాసరచందంబు నరవరుండును లేని పురము
భాతి। వనప్రియలేనట్టి ఘనకృత్తిమక్రియ దీపంబులేని మందిరము
కరణి। జూడకామ్యకవనమంత శూన్యమయిన। యట్లుగాజూడ్కి
కగుపడేనేమిగతియు। సంభవించునోనికను పాంచాలతనయ। క
క్కటాకీడుగలుగునో యనుజులారా॥

వ. జరుగుకారణంబులు జరుగకమానవు ఆశ్రమంబు సమీపించితిమి మనరథంబుల ధ్వనివినియుయినను ధౌమ్యద్రౌపది ధాత్రికలయందొక్కరయినను వెలుపలకురారయిరి. ఆలింపుడు తమ్ములారా! హా అదేమి పర్ణకుటీరంబులో దుఃఖారవంబు వీతెంచుచున్నదే రథంబులు నిలుపుడు.

(ధాత్రికపర్ణ కుటీరంబునందు).

దర్వు - హిందూస్తాని రూపకం.

దిక్కులేనిదాననైతి నక్కటకటా రక్కరించేవారలెవ్వారిక్కడింకిటా॥ ధర్మజుండు ఏమీధాత్రికనాదంబుగానున్నదే ఇంకను కొంత

దూరంబరిగి ఆలింతము పదండు అనుచునరిగి యింక నిలుండు ఆలింతము.

ధాత్రిక దర్వు.

ద్రౌపదీని గొంపోయెడు ధైర్యమొదవెహో పాపి సైంధవుండు యెంతపనికిపూనెహో ?

వ. తమ్ములారా రథంబులు దిగుండు నేననినరీతియేమనపాం చాలనందనకు నేదోనొకయపాయంబు గలిగినట్లు ధాత్రిక రోదనంబు దెలుపుచున్నది అన తమ్ములంగలసి ధర్మజుండు పర్ణకుటిరంబు ప్రవేశించి ధాత్రికంజూచి ధాత్రికా ?

గీ. ఏలనీరీతి నేలపై జాలిజెంది
పొరలిపొరలియు నేడ్చెదవు నీకు
బాధ జేసినవాడెంత బలుడుగాని
భంగపరతును దెలియంగ బలుకుమబలా.

ధాత్రికా లెమ్ము.

ఇంక చింతింపకు ధౌమ్యద్రౌపదులెందుజనిన వారలు నీవిట్లు దుఃఖించుటకు కారణంబేదో దెలియబలుకుము.

ధాత్రిక॥ యిందుకులోత్తములారా వందనంబులు.

దర్వు - హిం- త్రో- ఆది.

ధర్మనందన యేమిదెల్పుదు దైవకృపలేదాయెనూ దుర్మదాంధుడు సైంధవుడు దుష్కర్మమునకును జొచ్చెను.

మాటలు॥ సైంధవుండేమి దుష్కర్మమునకు దలంచె దెల్పుము ధాత్రికా !

దర్వు॥ మగువనొంటిగనుంచి మీరలు మృగవధంబునకేగగా పగతుడాశ్రమభూమిజొచ్చియు భామినినితాగోరగా॥

ధర్మనందనా !

వ. ఏమీా వాడునోడక మత్పడతినిగోరెనా అందులకు పాంచా చాలియేమనియో॥

దర్వు॥ నన్నునిట్టులబల్కనింకేమున్నదన్నరో యంచునూ యెన్నివిధముల వేడనోడక యెత్తుకొనిగొంపోయెను.

వ॥ అయ్యోయో ఆచపలుండెంతపనికిబూనె చెడుకాలంబు గాబోలు అయితే ధాత్రికా ధౌమ్యముసీంద్రులేరి ?

దర్వు॥ ధారుణీవరతమ్మరి విహారుమదిని దలంచుచూ నారిరత్నము వెంటా ధౌమ్యాచారుడరిగెను దూరుచూ॥

వ. అని ధాత్రికబల్క భీముండుకోపంబుతో.

శా. ఏమీాధాత్రికమ్రుచ్చిలించి పగతుండేణాక్షిగొంపోయెనా
భీముండుండుకెరుంగడేమదిని నాభీభత్సునిందల్పడే
భూమీశాగ్రణికెగ్గుజేశి బ్రతుకంబోలంగ లేరెవ్వరుక
కామాంధత్వము కండ్లగప్పెనిపుడే గ్రక్కింతునమ్మూర్ఖునిక॥
అనినధర్మజుండు తమ్ములంజూచి.

తమ్ములారా సర్వసంపదలు దుర్యోధనునకప్పగించి దీనులమై కాననంబున కరుదెంచినను కష్టంబులు కడముట్టవాయెను గదా మృగవరంబులువిని భీతిల్లునట్టి.

దర్వు- హిం- ఆది.

మనసతికెంతా వనటగల్గెనుహా మనమునన న్నేమని దూరునెహా తాళిగట్టినతదారపి కానలపాలయి తుదకీపాటువాటిల్లె॥ మన॥

అడవులలోపల నిడుములకోర్వలే కడలుచునుండా జడుడుగొంపోయె॥ మన॥

ధరనుతమ్ములూరీ హరిప్రియసోదరీ పరులచెనెంతా పరిభవమందెనో॥ మన॥

ఇదియునుండగాక.

ఉ. శత్రుమదాపహారులతి శౌర్యధనార్జితులేవ్వరింకనా
పుత్రికినాథులయ్యిరి సురభోగములందునటంచునుండు స
త్పాత్రుడుసోమకుండు నతిధర్మచరిత్రయునాటనుండియున్
గోత్రమృగాదులంగలశి కుందుచుగోల్పడెసింధునాథుచేన్॥

అర్జునుండు॥ అన్నాధర్మజా నగవకు యింతమాత్రంబునకే చింతిలవలెనా ?

ఉ. పంకజనేత్రి పుణ్యసతి పావనిసాధ్విసుసీలద్రౌపదిన్
గొంకకసైంధవుండుగని గొంపోవనేర్చెనె నేర్చుగాకవా
డింకను నబ్ధిజొచ్చినను నింకెటుబారిన పృధ్విదూరినన్
శంకరుడడ్డగించినను సంయమినీపురి వానిజేర్చెదన్॥

భీముండు కోపంబుతో మీదికార్యంబున కనుజ్ఞయొసంగు ధర్మజా ?

దర్వు- చాపు.

చింతింపనేలను ధర్మజా నీవుచింతింపనేలనూ ధర్మజా॥

యింతీనిగొంపోవునంతకుజాలెనె యెంతవీ నీబలమెరుగాని వాడనే॥ చింతి॥

పంతగించి నొక్కింతలోమూర్ఖుని గొంతువెంటనంటి గట్టుదు రథమున॥ చిం॥

గడగడవడికి మీయడుగూల్లపైబడ్డ విడువాకగదచేత పుడమిపాల్గావింతు॥ చిం॥

ధరనుతమ్మలూరీ శ్రీహరిమదిమెచ్చగ సరసిజముఖినిందు సరగునదెచ్చెద॥ చిం॥

వ. అని భీముండు బలుక నకుల సహదేవులు అన్నా యింక నాలస్యంబేల.

గీ. అరయ భస్మంబులోని పూర్ణాహుతి యును
శునకచర్మపు తిత్తిలో సుదయుమలిన

పంకగతియగు పుష్పంబుపగిది కాంత
దూషితయు గాక మున్నె దోడితెత్తూ.

వ. ఆ పాపాత్ముండుc సహోదరి అంటగూడని సతీయని యనక నొంటరిగా నుండు కాంతనంటి యెత్తుకొని పోయెగదా. యిట్టి వాడెంతకైనను సాహసుండగు గావున వేవేగ నేగుదములెండు అనిన సోదరులం జూచి ధర్మతనయుండు మీారనినరీతి వాడెంతకైనను జాలినవాడెయగు నైననూ.

మ. వరబుత్విగ్జన మంత్ర వాక్చయములన్ వర్ధిల్లి పెంపొందునా
పురుడాశంబును కుక్కకహాణనుగునా బోవచ్చునా వాడికన్
యరదంబుల్ వెసనెక్కుడత్తులువకన్యన్ బాధగావించునే
డరుగంగావలెలెండు కాలగతినాహాదప్పదెవ్వారికిన్.

వ. తమ్ములారా మీామీా వర్మకృపాణబాణాసన శస్త్రాస్త్రంబులు గొనిలెండు ధాత్రిక మేమాదురాచారుని బారిగొని సరశిజానను గొనివచ్చెద మంతకు నీవిచ్చటనేయుండు మని పాండవులు రథంబులెక్కి సన్నద్ధులై సింహ నాదంబులు సేయుచు సైంధవబలంబుల గలయం బోవుచుండ నట ధౌమ్యుండు సైంధవునకు వెనుకయై బోవుచు వరే బలవద్విరోధంబు శుభంబుగలుగదు. అదె శింధువైరి పరాక్రములగు పాండవుల స్యందనంబులు గానవచ్చుచున్నవి.

దర్బు - శం - ఆది.

పాపి సైంధవా పాంచాలి వదలవా కోపంబున పాండవులిక యీాపగిదిన నిను విడువరు॥ పాపి॥

బ్రతుకగలవా ముందు గతియుగానవా అతి వీరుడుపార్థుడు సుని శితశరముల బడనేయుర॥ పాపి॥

వ. అనుచు వెంట జనుచుండ పాండవులు అన్నా ధర్మనందనా బలంబులు వేగిరంబుగా ముందు నరుగుచున్నవి. ధౌమ్య మునీంద్రుండు వెనుక నరుగుచున్నవాడు గంటిరే తమ్ములారా అమ్మహాత్మునికి యెంత

ఆయాసంబు గలిగియుండునో గదా! దురాత్ముండగు సైంధవుండందర మనంబులు కుందజేసె. హా తత్ఫలం బిప్పుడే యనుభవించగలరిడు అని పలుకుచు ధర్మజాదులు ధౌమ్యమునీంద్రు సమీపించి రథంబులు డిగి ధౌమ్యమునీంద్రా నిలువుండు,

క. వందనము మహానివర్యా
సైంధవు బోరిగొనెదమింక శాంతి పడుడుమా
సుందరి దెచ్చెదు నంతకు
నిందుండుం డాశ్రమమునఁ కేఁ ఛదమువలన॥

తాపసేంద్రా మాకొరకై తపంబు వదలి యీ పగిది మీపాదంబులు నొవ్వ బహుదూరంబరుగు దెంచితిరిగదా, యాకంటకుండు మాకంటి కగుపడె నింక నెందుజనువాడు మీ మనంబున కాయాసంబు దోచి నప్పుడే వానికి కష్టదశలు సంభవించె నింకవీత ఖేదులై యుండుడు.

ధౌమ్య॥ పాండవులారా ?

గీ. భామగొంచునేగె పాపిసైంధవుడదె
బలముముందు నధమ బలుకువాని
గూడముట్టి బాణకోటిచే ననిలోన
గర్వమణచి వేగ కాంతదెండూ.

ధర్మరాజు॥ మహాత్మా ! మీరుపధాయాసంబు దీర్చుకొనుచు నిచ్చటనేయుండుడు పోయివచ్చెదము.

జయంబుగలుగుగాక పోయిరండు.

అంతధర్మజుండు తమ్ములతో రథంబులెక్కి సైంధవబలంబుల గదియబోవుచుండ సింధువిభుండు పాండవుల దవ్వులంగాంచి ద్రౌపదింజూచి.

క. ఓవారిజాక్షి వినుమీ
రేవ్వరునీపతులెఫీర లెవ్వాండెవ్వం

డేవిధమువారో తెలియం
గావలయునెరుంగబల్కు గలుగు తెరంగుల్॥

అనిన ద్రౌపది ఓరిదుర్మార్గా నీతో భాషించిన మహాపాతకంబు సంప్రాప్తంబగునయినను పరమపుణ్యులగు మత్పురుషుల చెరిత్రంబడిగితివి గాన దెల్పెద వారల నెరుగవలెనంటివి.

చ. ఎరిగియునేమి శేయుదిక నెవ్వరుదిక్కు దలంచుభావమం
దెరుగక పాండవేయులకు నెగ్గొనరించితి చేటుమూడెభీ
కరులగుతమ్ములంగలసి కానగవచ్చెనుధర్మజుండిదే
వెరపునడంగెనాకు నరివీరులచేబడిదోరి దుర్మతీ॥

దర్వు - చాపు.

వరే యింకేమి జేశెదుపాండవులదెసీ బింకాల్ మానుముసైంధవా శంకింపాకాను విటు జేరవచ్చిరి నీవంకజూచుభూవరు డౌధర్మజు॥ డిం॥

క. శరణన్న నెట్టి శత్రుని
కరుణనురక్షించునింక గర్వముడిగియా
పురుషుని పదములపైబడు
మరచుననీతప్పునేగు మాసింధుపతీ॥

వ. అతండు క్షత్రియకులంబునబుట్టి పరాక్రమంబువదలి శత్రులకు విధేయుండై మునివృత్తినున్న ధర్మనందనుని శౌర్యధయిర్య గాంభీర్యుండగు నేను శరణని పదంబులు బట్టుకొనియెదనే ఆతలంపులుడుగుమతండు ధర్మనందనుండంటివి తక్కినవారలెవ్వరెరింగింపు.

ద్రౌ॥ దర్వు॥ సాలభూరుహముబోలి రథంబునగ్రాలెడు వీరుడు భీమశేనుండదె॥.

సీ. బకహిడింబకికిమీరుల బాహుబలము
నాజరాసంధు శౌర్యంబు నవనిపాలు
గానోనర్చియు భువినిండు ఘనతగాంచు
నట్టిభీముతో బోరలేరెట్టివారు॥

సైం॥ వ. యితండేనా తిండిబోతు పెనుకువయుద్ధంబుదప్ప శస్త్రా స్త్రంబుల తెరంగేమియు నెరుంగడు నేననేక దివ్యశరంబు లెరింగినవాడ నితనిని నారథంబుపొంతకు గానిత్తునే యింక యీనృథాభ్రమలుడిగి తక్కినవారల నెరింగింపు.

డ్రా॥ దర్వ॥ తాళప్రమాణపు ధనువుచేబూనియు శూలియ నాగా రణశూరుడర్జనుం॥ డింకె॥

సీ. ఇమ్మహాత్ముని బోలువాడెందు లేడు
బాహుబలవిక్రమంబుల ప్రబలుడితడు
కామరోషాదిగుణములు కాలవశత
గలిగినను ధర్మమించుకగడువడితడు॥

వ. ఆహా ? ద్రౌపది యితనిపరాక్రమంబు సందియంబె యట్లనిన బలశాలియగునేని కలకాల మీాయడవులలో నిలచియుండడు ధనుర్విద్య యభ్యశించునంతమాత్రమేకాని ధైర్యహీనుండు నితండు నాతో బోరజాలడుగాన నీవట్టియాశలు కట్టిపెట్టి కడము యిరువురను నెరిగింపుము.

డ్రా-దర్వ-కరమూన గుణమును సహుచుచు నతికోప పరత వెల్గు నతడు నకులుండు.

క. నీతియుతు డిద్ధతేజుడ
రాతి బలాంతకుడు ధర్మరక్షణపరుడున్
భ్రాతుపద శేవకుండును
పాతక నిను ద్రుంపగలడు భండనమందున్.

వ. ఏమీా యితండన్నల నాశ్రయించుకొని వారి మరుగున బ్రతుకుచున్నవాడా ఇట్టివాడు నన్నెదిరించి నిలువగలడే యీాకోరికలవలన ప్రయోజనంబు లేదు. అల్ల చిన్నవాని తెరంగు దెలియబలుకు.

డ్రా-దర్వ- నిరుపమానసుందరుడదె బలముల నరయుచున్న ధీరుడౌ సహదేవుం డింక.

క. కుంతికి ప్రియ పుత్రుడు బల
వంతుడు శిఖచల్లనైన వసుధఁడాగిన ధీ
మంతుడు ధర్మము దప్పం
డెంతటి పనికైన యలకడీసుగుణుండుర్.

సైంధవుండు-వ. ఇతండా బలవంతుండు కడు బాలుండే మత్తైన్యంబులగని దీనుండై వెరగుజెందిన చందం బీతని మొగంబే చెప్పుచున్నది. గాన యీ కానిపోకల బోకు నీపతులందగు బలహీనులే.

క. యీతడు జూడగ బాలుం
డాతండసమర్థుడాతడనిలో భీతుం
డాతండు తిండిపోత
ల్లాతడు పారుండు వీరలందరు ఘనులే.

వ. అనిన ద్రౌపది ఓరీ మదాంధాత్మెలంబై పోవు సమయంబున దీపంబు ప్రజ్వరిల్లి చల్లారురీతి నీకు నాయుష్యంబు పరిపూర్ణంబై కాబోలు ఘనబలులగు మత్పతులహీనులంగా నెంచుచున్నాడవు తొందర పడకు.

దరువు.

జడామతీ సింధూపతీ కుడువగడాగి కూరలరుచులడిగెదేర చెడుదువురా॥ జాడామతీ॥

కలన బలియులగు వారల బలములెరుగ నగునులేరా॥ జడా॥
తుచ్ఛఘోరశరముల నిను గ్రుచ్చు నపుడు దెలియవచ్చు॥ జడా॥
తమ్ములూరి ధాముని మది నమ్మ ఘనులగెలువలేవు॥ జడా॥

సైం-గీ. పల్లవాధరినీపతుల్ బలులటంచు
యుల్లమలరంగనిట్టుల యోటలేక
ప్రల్లదంబులుబల్కిన భయముగలదే
పిల్లిశాపంబునకు నుట్లుత్రుళ్లు నటవే.

వ. నాతీపతులు నాతో పెనంగు సమయంబున నీవే మధ్య వర్తివై మాతారతమ్యంబులు గనుంగొనుచుండు నన్నుదూషింపకుం.

ద్రౌ—ఉత్పలమాల విక్రీడితౌవృత్తము.

తుచ్ఛమదాంధ మీాదిగతి దోచక నీతి విహీనవృత్తిమై చిచ్చొడి గట్టినట్టునను జెచ్చెర దెచ్చితి వెందుబోయెదీ వచ్చెడువారె మత్పతులు వారు పరాక్రములాజిలోననీమచ్చనడంగ చేసెదరు మానముగోల్పడ దోరి దుర్మతీ.

వ. సోదర సమేతుండైన ధర్మనందనుం బొడగంటి నింక నీవలన నాకు భయంబుదోచదేమిసేయువాడ వింక నీతో విశేషభాషణంబులు నాకేల పోపొమ్ము. అని ద్రౌపది మారు మొగంబిడి యూరకుండె నంత పాండవులు, బలంబుల సమీాపించి రందు భీముండు అన్నా ధర్మ రాజా ఇమ్మదగజంబుల మద్దదచే పృథివిపాలుజేయువాడ జూచు చుండు మని రథంబుడిగి గదా హస్తుండై రౌద్రాకారంబున సింహ నాదంబు జేసి.

క. ఓరోరి నిల్వుడిక మిము జేరుతు సంయమినిపురికి జెచ్చెరగానిం కీరూపుతోడ బోవం గారాదిదెనవనిపాలుగా నున్నారల్.

వ. దుర్మార్గులారా ధర్మనందనున కపకారంబుజేసి భీముని కంటికగుపడి నిలపైనిలచు వారలు గలరా. నింకెందు బోగలరు. ఇశ్మా ననంబున మమువిడువక మిత్రులైవర్తించు కాక గ్రుధ్ర జంబుకంబు ల మనంబులానందంబు నొందుచు యథేష్టముగా భుజించునట్లు మీా మాంస రక్తంబులచే భూత సమారాధనంబు జేసెద నిలువుండు పోకు పోకు డనుచు భీముండు మదగజ సముదయంబుంగదశి కొదమ శిం గంబువలె గదచే పృథివిపాలుసేయుచుండ కొందరదరి జయద్రథుం జేరి.

దర్వు—ఆది.

సింధు భూవరా పాండునందనుల్ జేరవచ్చిరి॥ సిం॥
సింధుర వైరిపరాక్రములదె రథ బృందంబుల ధరద్రమందగ జేసి

రి ఘోటకంబులా గీటుచు సామజకోటి జొచ్చిరి మేటి వీరులను నూటిగ శరములు నాటుచు మీసాల్ దీటుచు నీటుగ॥ సింధు॥

వ. రాజేంద్రా వారితో దలపడి యాజ్ఞయొసంగితిరా. దండనాథులారా.

క. తొలగకను నెక్క మొగిగా
దలపడి పోదువ్రంతు వారిదర్ప మడగ మీ
రలు మోచింపక జనుడే
గలుగంగా వెరపికేల కదనములోనన్.

వ. రాజా తమరు శెలవొసంగితిరేని మీసహాయంబు గోరకనే జయించగలము పోవుచున్న వారము అని సైంధవుచే శెలవంది సన్నద్ధులై గజబృందంబులతో గోటి కాస్యుండు భీమసేనుని పదాతులతో త్రిగర్తదేశాధీశుండగు సుధన్వుండు ధర్మనందనుని ఆశ్వినేయదళ సమేతంబుగా క్షేమంకరుండు నకులుని నపారకిరాతులతో సురభుండు సహదేవుని నంగారకుండు మొదలుగా అతి వీరులగు సౌవీరకుమారులు పన్నిరువ్వురు మహారథులు తమ తమ బలంబుంగూడి కంళింగధాత్రీతలనాధు మున్నిడుకొని నర్జునినిందలపడి మహా ఆహావంబుయందు దొడంగి రందు ధర్మనందనుండు రౌద్రాకారుండై సుధన్వబలంబుల పృథివిపాలు జేసి సుధన్వు సమీపించి రథంబు రథంబు గదియదోలించి,

దర్వు - ధర్మరాజు యుద్ధము.

ఓరోరి త్రిగర్త ధారుణీవల్లభ నిరూపుమాపెద నిలువుమురా వీరూని తీరూగమీరీ పల్కెదేర ఘోరాశరంబిదె చేరివచ్చేనురా॥ ఓరీ॥

వ. అనిన వాడు ధర్మనందనా నీశరంబు నాయరదంబు పొంతరాకుండ నరికి వైచితి.

క. ఆపదలకోర్చి సంపద
కాపుర ముండియును కూరగాయలుదినుచున్

బాపలగలశీ మెలంగెడు
నీపటు బలిమిచట సాగనేరదు బొమ్మా.

వ ఇదే మదీయబాణంబున నీధనుర్భంగంబు జేశెద నని శరంబు విడచిన ధర్మ వరే సుధన్వా మత్కోదండ విఖండనంబు జేశితివిగదా, కానిమ్ము అని వేరొక్క విల్లెత్తుకొని ధర్మనందనుండు శౌర్యతేజోమూర్తియై శరంబు సంధించి.

సంధి॥ గీ. వకటి ధనువు రెంట వాజుల మూడింట
కేతునాలుగింట సూతుసిరము
నైదిటను రథంబు నారింటపలుకయు
నేడుబాణములను నేశెనతనీ॥

ఇట్లు సుధన్వునివధియించి ధర్మనందనుండు పేరడవిదహించు దావా నలుండన వెలుంగుచుండె.

నకులునియుద్ధము.

వ. నకులుండు శితశరంబుల నాశ్వినేయులంబలుకుమార్చి క్షేమంకరుదెస నడుచుచు నతనితో వరేభూపాలా నేనుగనెక్కి నేనేబల వంతుండనని నిక్కబోకు.

దరువు.

క్షేమంకరా జేరారారా నీమారెననుబోరగా మానుమాను మిక॥ క్షేమంకరా॥

మదగజమెక్కిటు ముదముజెందకుము మదమణగింతున యెదుటబడితయ్యయ్యో॥ క్షేమం॥

తమ్ములూరీ రాముఁనెమ్మాదినమ్మి రణమ్మూనునుండకా పొమ్ము బ్రతుకుదువు॥ క్షేమంకరా॥

వ. అనిన క్షేమంకరుండు నకులా నన్నెరుగవా?

గీ. నీబలం బెంతచక్కనై నిలుపునకుల
పిదరబోకుము నాచేత బడుదువిపుడె
వుదయమెవ్వరిజూచితో విధికి నెంత
నెక్కుడైతివో నీవునాయెదుటబడితీ॥

వ. అనుచు నిరువదిశరంబుల నకుల కేతనంబు ద్రుంచిన మాత్రే యుండు రౌద్రాకారుండయి గదగొని ధరణికిలంఘించి॥

గీ. తురగములజంపిసూతుని బాలియజేయ
బెగ్గలంబుగవాడిల డిగ్గునెడల
గదశిగదచేత రుధిరంబు గక్కనటుల
శిరము బెట్టిదముగ వ్రేయ ధరణిగూలె॥

వ. ఇట్లు క్షేమంకరుండు బడిన॥

అర్జునిని యుద్ధం.

సౌవీరకుమారులు దర్పంబొప్ప నప్పార్థుపై నొక్కుమొగి పైన్యసమేతంబుగా జుట్టుముట్టిన నతండు గాండీవ చండ కాండంబుల నబ్బలయులనందర రణస్థలికి బలిజేసి కాళింగుపయిం గవసిన నతండర్జునుంజూచి.

దర్వు- చాపు.

ధనుంజయానీవు ఘనుండవని బహుజనంబు లెన్న గవినుండుదున్ గనంగనాతో బెనంగ లేవని మనంబున యోచనంగలిగెనో॥ ధనుం॥

వ. అయినను నీశక్తి సామార్థ్యం బీబాణంబు తప్పించుకొంటి వేని దెలియవచ్చునని యొక్కబాణంబు తెగనిండదీశి విడచిన పార్థుండు నది నడుమనదునిమి॥

అర్జు॥ దర్వు- కళింగనీపటు బలంబెరుంగుదు నిలంగజాలవు దొలంగుమా చెలంగిముందర మెలంగదేని తలం గగనమండలిం నెగరుగ- కళింగ.

వ. అనిన నతండు వశేపార్థ నీవనంగ నాకు పిపీలికా ప్రాయంబురా.

క. ఇదె వాయవ్యాస్త్రము నీ
మదమణచును నింకఁ దొలఁగు మారణమునన
న్నెదరించఁగ జాలవు ద్రో
పదులెందరు వత్తురోడల బ్రాణములుండే॥

వ. కావున నీప్రాణంబులు గాపాడుకొనుము అని వాయవ్యాస్త్రంబు విడచినగాండీవి దదస్త్రంబువలన నాయస్త్రంబుపసంహారించి॥

అర్జునుండు.

గీ. ఓరి కాళింగ నీయస్త్ర మూర్విఁ గలసె
పదర బోకుము గర్వసంపాదివగుచు
బలముగలవాఁడు నీరీతిబలుకునటర
పలికినట్టుల మెలగితఫలము గనుము॥

ఓరి మదాంధా తొందరపడకుమని పార్థుండు.

క. గనలుచు ననలాస్త్రముచే
గానిరుద్రునిభంగిమండి క్రూరాత్మక నీ త
నువుధర దొరుగునని క్రొ
క్కునవక్షస్థలముగాడ గురిగా వైచెన్॥

వ. వైచిన నమ్మహాసీయాస్త్రంబు చిటచిటధ్వనితో మిడుంగురులు చెదర చూపరులు వెరుగంద నతండు వేయు శరంబుల మ్రింగికొనుచు కళింగు రథంబుపయింగవిశి సూతాశ్వరథ సహితంబుగా కళింగుని దహించిన.

తత్సైన్యంబులు చెదరి నలుదిశలకురక పోసీకపాదివినిశితశర పరంపరల నబ్బలంబుల నిలపాలుజేసి గ్రీష్మాదిత్యుండునా వెలుంగుచుండె॥

సహదేవునియుద్ధము.

సహదేవుండును కిరాతపతియగు సరభుండునుం దలపడి సైన్యం

బులకచ్చెరుపాటుదోప నెుండొరులపై బాణంబులు నిగుడించుకొనుచు మాటలకుంజొచ్చి సహదేవుండు సురభునితో.

కం. నీవుకిరాతులరాజవు
గావుననుకిరాతగుణముగలవాడవె దు
ర్భావయటుగాకయుండిన
చోవత్తువె సైంధవునకు చుట్టమవగుచున్॥

వరేపాపి నాకంటికగపడితి వింకెందులకరిగెద వితండు రణవిక్ర ముడగు (సహదేవుండు) వృథా వైరంబునకుజొచ్చి చెడకుము సమ రంబు దొలంగిపొమ్ము అనిన సురథుండు.

గీ. ఓరిసహదేవనాతోడ బోరగలవె
హస్తిమశకపు తారతమ్యంబునునకు
హస్తినేనౌదురా మశకంబవీవ
యిాడుజాలనిపోరు పోరాడనఘము॥

వ. గావున నాతోదీటువదలి తగువానిపై గవయబొమ్ము కా దేని సౌవీరుల నునుముసేయు నరునికడకయిన నరుగు మట్లయిన నిన్ను సాధించువారు లేరు. పశిబాలుండవు పోపొమ్ము అనియొకశక్తివైచిన సహదేవుండు పొడిచేసి॥

దర్వు - చాపు.

వరే పదరుటమేలా దుర్మతీ యిటుపదరుటమేలా దుర్మతీ పద రకురాసిత ప్రదరంబులచే నొమగజేతు దుర్మదననునెరుగక॥ పద॥

కొద్దివాడవని గ్రద్దరించెదీ పెద్దతనము నాకొద్దియు నగుపడు ప దరుటమేలా॥

ధరనుతమ్ములూరి హరిమదిమెచ్చని తరముగాదు నాతోదుర మొనరింపగ॥ పదరుట॥

వ. వరే నన్ను నరునికడ కరుగుమంటివి గదా. నిన్ను శమను పురికనిపి నేనానరునికడకరిగెద ననిన సహదేవుం డొక శరంబున నూతు

నిలబడ వేసిన నతండే రధ్యంబుల నడుపుకొనుచు నొక శరంబున సహా దేవుని ధనుర్భంగంబు జేసి నవ్వుచు.

సీ. బాలుడవు పెక్కుమాటల ప్రేలబోకు
సమరమున నాతొభోరంగ జాల వీవు
ప్రాణములు గాచికొనిపొమ్ము పాపమనుచు
దోచె నామదికిక నెదుట దొలగు తొలగు.

మా॥ శరణని దురంబువిడచి నాకెరుంగబడని మరుంగున డాగి యుండు పోపొమ్ము.

గీ. అనిన సహదేవు డతిరౌద్రుడగుచు నొక్క
దివ్యబాణంబు తెగనిండదీసి విడువ
నదియు వక్షస్థలము దూరి యవనిజొచ్చె
నంత సురధుండు గూలె నయ్యగనమందు

మా. ఇట్లతండు పడిన సహదేవుండు సింహ్వనాదంబు సేయుచు సురధు సైన్యంబుల నురుమాడుచుండె నంత.

భీముని యుద్ధం.

మాటలు. భీమసేనుండు మదగజంబులన్నియు పృథివి పాలుగా వించితి నింక మదాంధుండగు సైంధవుపై కదుగవలయునని భీముండు గదా హస్తుండై సింధుపతిదెసకు నడుచుచుండ గోటికాస్యుండు తన బలంబులంజూచి. దండనాథులారా సకల దళంబులు సమరంబున సమసె పాండవులు బయలున మెరయుచున్న వారు. గదగొని భీముండు జయద్రధుదెసకు చిచ్చుపగిది వచ్చుచున్నవాడు నేట్టి సమయంబున నాజగజెట్టి కడ్డంబుసార మేని ప్రథమ కబళంబురీతి సైంధవుగబళించు గాన నేను భీమసేనుతో దలపడ బోవుచున్న వాడ మీరలు కలసిరండు అని వాడు గదాహస్తుండై జని భీమసేనుని కడ్డంబు నిలచి.

క. ఎందు జనువాడ గాడువు
నందన యే గోటికాస్యుడను నెరుగవె నా

ముందర నీబింకము లా
నొందింపవు నిలువుమిపుడెననిబడవైతుగా.

వ. వరే గోటికాస్యా యేమంటివి.

దర్వు - సంవ్వాదం - చాపు.

ధట్టించి పదమున మట్టుబెట్టెదను మిట్టిపడబోకుర దుర్మతీ నె ట్టాన ద్రౌపదిని బట్టిగొంపోయెదు నట్టితులువచేపట్టీ తివిరనిను॥గో॥ ధ॥

వరే భీమా. కండాలుబెంచూక మొండూగబలుకూచు దండీ వాడనను‌చుండకుమా కొండగుహాల యందుకడు మృగంబుల చెండు గాదఖండ బలుండను॥ కండాల్॥

వరే గోటికాస్యా నాకు ప్రాణపధం బీగద అట్టి.

క. గదకు బహు నాళ్లనుండియు
కదనము లేకుండె నేడుగలిగెను నాపై
విధికెంత ప్రేమయో ని
న్నెదుటను గాన్పింపజేశె నెంతసుదినమో.
వరే భీమసేనా.

క. సమరమున నన్ను మార్కొన
గమకించుట చెడుటకొరకె గర్వమడగునే
నమిత బలుండను నీవీ
క్రమమున బోగలవె గోటికాస్యు నెరుగవే.

భీ ముండు-వరే గోటికాస్యా,

క. ఎరుగుదు నిను నోదుర్మద
యెరుగక నాతోడ నీవు నెదరించితి భీ
కరగదచే బడెనాయువు
సరిపోయెను నింక నెందుజనెదు నిలువుమా.

వ. వరే భీమసేనా గదయని పలుమారు బెదరించెదవు నేనును

గదా యుద్ధంబెరింగిన వాడనే యేల విరథీగద నీగదంకొనరుగుదెంచిన వాడ కదశిరమ్ము నీకుశలంబు గనియెద నని.

క. గదనెత్తికొనుచురాగా
గదచేభీముండువాని గదపొడిశేయన్
గదభగ్నవి కలమానను
గదబెట్టుగద్రిప్పివైవ గాధరగూలెన్॥

వ. ఇట్లు భీముండు కోటికాస్యునివధియించి తద్బలంబులచే జిదియ గొట్టుచుండ.

సైంధవుండు సమరస్థలంబు వీక్షించి అయ్యయో రథ గజ తురగ పదాతిసైన్యంబు లింతకుముందు నేలయీనినట్లుండె నిప్పుడు సమరస్థలంబున నొక్కండు దక్కకుండసమసిరి పాండవులు దీప్తాగ్నుల చందంబు బయలున వెలుంగుచున్నవారింక నెవ్విధంబున ప్రాణంబు గాపాడుకొనియెదనో మనంబు వికలంబగుచున్నదే హా ద్రౌపదీ ?

ఉ. అక్కటసామజాది బలమంతయుదిట్టిన యెట్లుగూలెనిన్నిక్కడగొంచురాగనిటు హీనతవాటిలె నీదుకూర్మిమా
కెక్కెశిరంబు కింకదిగుమియరదంబుననుండి వేగనో
రక్కసివెంతదాన రణరంగముజూడగ దుఃఖమాగదే॥

వ. నిన్నుగొనివచ్చినమాత్రమునకే యింతజన భక్షణంబుజేసితివి నిన్నను భవయోగ్యగా జేసుకొనువారి తనువుమనునె మహారాక్షసివి కావునగదా పంచపతుల వరియించితివట్టి నీపొందుచాలుచ్చాలు నింకనీయరదంబుననుండక దిగిపొమ్ము అనిన నాననంబున చిరునగవంకురింప ద్రౌపది సైంధవుతో.

క. ఈ తెలివి మున్నె గలిగిన
నీ తెరగున సకలబలము లిలపాలగునా

మా. వరే సైంధవ నీవుచేసిన దోసఫలంబు సైన్యహరణంబుతో బోనే

కృతార్థుండవే నన్ను దిగమని నీవెచటకయిన నరిగి డాగి ప్రాణంబుగాపా డుకొనవలెయునని జూచుచున్నవాడ వదిపొసగనేరదు.

క. భూతలమును దూరిననునీ
శాతశరంబులనుగూల్చు శక్రసుతుండు౯॥

తప్పదు నామాటనమ్ము ప్రాణంబుపైయ్యాశవదలుమని ద్రౌపది. రథంబుదిగి నిలచిన సైంధవుండు దనమనంబున.

గీ. ఒంటిజిక్కినాడ బంటులు సమసిరి
యక్కటక్కటయెందు నరుగువాడ
పాండుసుతులబారి బడకుండప్రాణంబు
గాచుకొనెడు పథము గానరాదు॥

మాటలు.

ఈస్థలంబువిడచి రథంబుదోలుకొని గానవచ్చుచున్న నల్లాతరుషండంబుదాటి ఘోరారణ్యంబుప్రవేశించితినేని పాండవులు గనజాలరు. నావద్ద పాండవాంగన లేనందున నాజాడవారలంతగా పరిశీలింపరు ద్రౌపదిందోట్కొని యాశ్రమంబునకరుగుదురు. తదనంతరంబ మరియొక మార్గంబున పురంబునకుబోయెద.

గీ. ఇప్పటికిజూడనిదిదప్ప హితవులేదు
పరిహసింతురు నింతేకా పారెనంచు
పల్వురంగనలొత్తురు ప్రాణమున్న
లవణమమ్ముక బ్రతుకవచ్చునియందురా॥

వ॥ అనికృతనిశ్చయుండై రథంబు సత్వరంబుగా దరముకొను చరుగుచుండె.

నిట శత్రుసేనా సంరంభంబుననున్న భీమసేనుంజూచి పార్థుండు.

ఉ. పారదొడంగెసైంధవుడు భామినినొంటిగడించిభీతుడై
నేరణమందుసైన్యముల నేలవృధావధియించెదింకనా

క్రూరునివెంటనంటి శరకోటులబల్విడిద్రుంచి వైతమో
ధీరపరాక్రమప్రకట తేజుడవేచనుదెమ్ము మగ్రజా॥

వ. అనిపలుకు పార్థుపలుకులాలించి భీముండు సమరంబుచాలించి ధర్మజ నకుల సహదేవులంజూచి॥

క. రమ్మగ్రజరానుకులా
రమ్మాసహదేవవేగ రమ్మాదరుదూ
రమ్మేగ సైంధవుకుమన
కొమ్మను దిగవిడచిసైన్యమూకలనడపన్॥

వ॥ అనిన ధర్మజనకుల సహదేవులు భీమసేనుంగదిశి వారలు నలువురు పార్థుండున్నయెడకరగి రందరుంగూడుకొని ద్రుపదనందన యున్న చోటికి జనుదెంచి రంత ద్రౌపదిపతుల కెదురుగాజని వారలు రథంబులు డిగిన యనంతరంబా సమీపించి హస్తంబులుమొగిచి పతుల నవలోకించి॥

దర్వు - ఆది.

వందనములు మీచరణారవిందములకు నాథులార॥ వంద॥

సింధువిభుని బలములానిల ప్రమందగానాడెందము కానందము గల్గించితిరిదె॥ వంద॥

వంటరిగను నాశ్రమమున జంటనెవరు లేరనినా కంటకుండు గానివచ్చెనుయాతుంటరియగు కొంటెయుమీవంటిపతులుగల్గవిడచె॥ వం॥

ధరనురాఘవరావునేలు పరగసీతారాములా కరుణయుండగంటి నీ శుభచరితుల నరివీరుల కురువరులను పావనులనుమిము॥ వం॥

పదివేలవందనములు నాథులారా ?

మానినీ సమస్త సన్మంగళాభివంతు॥

వ॥ అనిదీవించి ధర్మజుండు పరమహర్షంబున ద్రౌపదింజూచి॥

క॥ మానిను శత్రునిచే నవ
మానము వడకుండమాకు మదిరంజిల్లన్
గానగు పడితివి పుణ్యావ
మానపతివ్రతవనిన్ను నొరులంటుదురే॥

వ॥ సుదతి మేమెవ్వరములేనితరి నొంటరిగా నక్కంటకునిచేబడి యెంత భీతినొందితివో కదా.

అనిన ద్రౌపది ధర్మరాజుతో.

ఉ. అనుపమధర్మతత్పరుడవాహవశౌర్యులు నీదుసోదరుల్
ఘనభుజ లేవురెల్లపుడు గంటికిరెప్ప దెరంగుమీరలున్
ననుదగగావనుండగ నన్మతిపొందదలంపమేనితో
వనునెభవత్సతీమణికి బాధలుగల్గునె ప్రాణనాయకా॥

అనిన ధర్మనందనుండు.

వ. ద్రౌపదీ సురక్షితవై మాకంటికగుపడితివిగాన మనకిది మంచి కాలంబనుచుండ భీముండు ధర్మనందనునితో॥

గీ. ధౌమ్యసహదేవనకులులు ద్రౌపదియును
గలశిమీరాశ్రమమునకు గదలుడెంతొ
దప్పిగొన్నారలాహవస్థలమునందు
సైంధవుడుదక్కబలములు సమసెదేవా.

వ. మరియు ధౌమ్యమునీంద్రులు చాలాపథశ్రాంతులయి యున్నవారు అగ్నిహోత్రకాలం బతిక్రమించుచున్నదిగాన వీరలందోటొక్కని యాశ్రమంబున కరుగుండు.

ఉ. ఏనును పార్థుడర్జునియు నీశ్వరుసత్వము లేర్పడంగనా
హీనుడుమింటికేగిన దహీంతుము వారిధిలోనడాగినన్
దీనతజెంది వేడినను తేజము సంగరమందు మాన్పియున్
వానిశిరంబుదెత్తుమిట వారిజలోచన సంతసింపగన్.

ఆదురాత్ముండు చాలాదూరంబరిగియుండును వేవేగబోయెదము గాన శలవొసంగు ధర్మజా అనిన ధర్మజుండు భీమునితో.

దర్వు- ఆది.

అనిలనందనా వాని దునుమదగునా॥ అని॥

అనిలో మనలగని దీనతవని దూరగజనె భయమున ననిలనంద బలములెల్లనూ మనవలననీల్గెనూ॥

నిలువలేకపారువాని తలగోయుట కులధర్మమె॥ య॥

జడునికొరకు నీతివిడువగాబోకు పుడమి తమ్మలూరిశౌరి యుడుకునుమన నడవడిగని॥ అనిలనంద॥

వ. మనకాంతనువదలి ప్రాణంబుకాపాడుకొన కాననంబున కరిగె. సమస్త సయిన్యంబులు సమసె వానికిదె ప్రాయశ్చిత్తం బీచిన్నతనంబు చాలదేభీమా.

అనిన భీముండు రౌద్రాకారుండయి ధర్మజుంజూచి యేమీ నీ ధర్మంబు చాలుచాలు.

దర్వు - చాపు.

పాపాత్మునికృపజూడకు మిపుడో భూపకులాదీ॥ పాపా॥

యీపట్లను మత్పదమునవానిని రూపుమాపెదను కోపగించకుడు॥ పాపా॥

సోదరినెత్తుక గొంపోయెడు హీను నాదరింపదగునా యీాదృప దాత్మజ మోదముబొందగ నాదురాత్మకుని ననిబడవై చెద॥ పా॥

ఇలనుతమ్మలూరి నిలయుడుమెచ్చగ శలవొసంగుదేవా వలదను పలుకులు బలకకుడాతని తలదునిమియు మిముదలచెదనిలచెద॥ పా॥

వ॥ అని భీముండు బల్కుచుండ ద్రౌపది ధర్మరాజుంజూచి

రాధా ?

ఉ॥ చుట్టమటంచు నెంచి ప్రియసూక్తులపూజన లాచరించిరన్
నెట్టనమీరు లేనితరి నేనొక దానననుండవాడు తో
బుట్టువనంటగూడదని బుద్ధులునే నెరిగింపనోడకన్
బెట్టుగస్యందనంబు పై బెట్టినతుచ్ఛుని నాదరించెదే॥

వ॥ ప్రాణసాధా నా ప్రార్థనయంగీకరించి యీభీమపార్థుల నంపి తి. రేని క్షణమాత్రంబున ధరణిపాలు గావింతురుగాన నొద్దనబోకుము.

దరువు.

ధారుణీవరా వానికరుణింతురా మీరి క్రూరసర్పములకు క్షీర ములిడి పెంతురా॥ ధారు॥

సిగ్గువిడచెనా దగ్గరాజేరె నగ్గుణహీనుబ్రోవమీద నెగ్గుదలచు మీకయ్యోయో॥ ధారు॥

యెంచదాగునా మన్నించగూడునా వంచెనమీసతిని యో చించకగొంపోవు॥ హీను॥

జాలిజెందగా నన్నూ కాలద్రోచెగా ఇలనుతమ్ములూరిరాము డల రుపీని ద్రుంపగా॥ ధారు॥

మాటలు.

మానినీ యమ్మానవాధముండు కానిపనికిబూని సైన్యహానియు నపకీర్తియు సంపాదించుకొనియె నపకారికి నుపకారంబు సేయుట యు త్తమధర్మంబని పలుకుదురింక వానితో డిదేమి మనకు శాశ్వత కీర్తి యు శరణాగతరక్షణంబు జేసిన ఫలంబు గలుగునుగాన వేగిరపడకుము భీమ పార్థులారా.

గీ. అరయకుమతియైన నెరచి రణంబున
పారనేని వాని పట్టజనదు
కరుణనన్ను గూర్చి కావుడ త్తులువను
జంపవలదు ధర్మ చరితులారా॥

వ. ధర్మబాహ్యంబయి యెంతసుఖంబు గలిగినను ప్రయోజనంబుం డదుగాన ధర్మంబువిడువకు డనుజులారా॥

(అనినభీముండు కోపంబుతో).

ఏమీా వావి వరుసవదలి సోదరిని గవయగోరి బలాత్కారంబుగానెత్తుకొనిచను దుర్మార్గుఁడు డధర్మాత్ముండు నట్టిదురాచారుని బరిమార్పనరుగుమే మధర్మపరులమా ? కలకాలం బిటుల పలుకుటవలనగదా మనకీ దురవస్థలు సంభవించె నాసుయోధనుండుచేయు దుష్కార్యంబు లపుడేమరచితిరి॥

సీ. కాలకూటంబిడి కాలసర్పంబుల గరపించెగంగలో గట్టివైచె। మరచి
నిద్రించెడు తరిలక్కయింటిలో చిచ్చిడిజూదాన శిరిహరించె। పాం
చాలపుత్రిని పలువురసన్నిధి తలపట్టియీడ్పించె వలువలొలిచె। న
డలెడుమనలను నడవికంపియుఘోష యాత్రనెపంబున నపహసింప।
రమణులతోవచ్చి గంధర్వరాజుచేత। కట్టువడగాచితివి ధృతరాష్ట్రు
సుతుల। నిపుడుచంపంగవలదంటి వితనినింక। నెటులరాజ్యంబు రా
నేర్చు నిట్టులయినా॥

వ. గాన వీని మన్నింపబోకుడు అగ్రజా అనిన ధర్మనందనుండు భీమసేనా నీవాడినతెరంగు యదార్థఁబె అయినను గతజలసేతుబంధనంబు ఆదుర్యోధను నన్నితప్పులకు మన్నించితి నీసైంధవుం దుస్సలందలంచి యొకతప్పులోగొనవలయు.

క. కురుపాండవ్రులకు సోదరి
యరయగ దుస్సలదురాత్మవనిలో ద్రుంపఁగ
పురపురబొక్కిన మనకా
దురితముదప్పకనునంటు దోర్భుజశౌర్యా॥

నిదియునుంగాక.

గీ. ఏకపుత్రికవై ధవ్య మేర్పడంగ
నందులకు నాంబికేయుడు నతనిభార్య

గీ. అనిలనందనగను రథమతిజవమున
దోలుకొనిపోవుచున్నాడు దూరమునకు
శరములచే ఘోటకంబుల సమయ సేతు
నెందుజననీక పట్టుమా సింధుపతిన్.

వ. అనుచు సైంధవుని దురంగంబుల భూమిపయింబడ నేసిన విరథుండయి మరలచూచి.

గీ. ఎందుబోవువాడ విదె పాండునందనుల్
సేరవచ్చి రేమి సేయుదకట
పరమపుణ్యవతిని బట్టినదోషంబు
తప్పకిపుడె వెంట దగిలెనహహా॥

మాటలు.

హా ! ఈశ్వర ఇంతవిపత్తుకలుగునని కలనయిన నెరుంగనయితిని సయిన్యంబులన్నియు సమయుటయేగాక నాకునపాయంబు కలుగుకాలంబుసమీపించె. హా యింక నేరీతి నీగండంబు గడుపుకొని బ్రతుకు నాడ.

సైంధవునిదరువు- శోకవిరాళి- ఆదితాళం.

దైవరాయ యెదారిలేదాయె కావబూనునాట్టి ఘనులు లేరాయె॥ దైవ॥

ప్రాణమూకాపాడుకొను టెట్లో నేడూ కాననమూనా నొంటిగా జిక్కి తినయ్యో॥ దైవ॥

ధరతమ్ములూరీహరి కరుణాలేకానరి శరమూలబడ్డానుదుటా విరించివ్రాశేనే నకటా॥ దైవ॥

వ. అనిదుఃఖించుచు మరలిచూడ పాండవరథంబులు సమీపించి వచుచ్చుండ.

గీ. అక్కటా పార్థివోత్తము లరుగుదెంచి
రేమి శేయుదు నెటుబోదు నింక నేడు

తలపులొక్కటి దైవంబుతలపులొకటి
పెండ్లికనిరాగ నీపెద్దపెండ్లియయ్యె॥

వ. హా ! విధియేమి శేయుదు నెట్లు తప్పించుకొనుదు యిప్పటి కల్లా పొదలోదూరి శత్రువులకగుపడకుండా పర్ణములు గప్పుకొనియుండె దనని సత్వరంబుగాజని గుల్మంబుప్రవేశించుచుండ భీముండు రథంబు డిగ్గి గూడంబారి పొదలోదూరుచున్న సైంధవుందాకి.

గీ. ఓరిసైంధవ యింకెందుదూరగలవు
కంటికగుపడితల్ల ముక్కంటికైన
పడినబోవచ్చునే నీవుపాపమునకు
జొచ్చిప్రాణాంతమునకును దెచ్చుకుంటి॥

వ. అని తన వామకరంబున వానికరంబుబట్టుకొని లాగుచూ.

దర్వు- మధ్యమావతి జుల్వ.

రమ్ము రమ్మువేగసైంధవ లేచిరమ్ము

అమ్మదిరాక్షిని సొమ్మనిగోరితి విమ్మహి నీవివాహమ్ము శే తుగా॥ రమ్ము॥

పందవై బలములు పకపకనగ పదినుందిజూడగ రణమందుండ పారితివి॥ రమ్ము॥

ఇదెనీకు మృత్యువై యేగుదెంచినాడ పొదయెందుడాగినా బో నిత్తునానిన్ను॥ రమ్ము॥

ధరతమ్మలూగి శ్రీహరివిన్న చీయనుదురమూనజచ్చిన సుర గతిగల్గురా॥ రమ్ము॥

వ. వరే నీకొరకై వచ్చినవాడ నేనేయంతకుండ మత్కరంబే కాలదండంబు నీప్రాణంబుగొనకమాన నింక వెలుపలరమ్మలని బెట్టి దంబుగాలాగిన నతండు కరంబున గుల్మంబు గట్టిగాబట్టుకొని.

క. అయ్యో ననులాగకు మ
ఒరే విడువను వెలుపలరా.

క. యయ్యో బ్రతుకంగజాల నంగమునెచ్చె

వ. ఏమీ ద్రౌపదిని రథంబున నిడుకొని వచ్చునపుడు శరీరంబు నొవ్వలేదా నీచా యీపలుకుల ప్రయోజనంబు లేదు ఛీ రమ్ము.

క. అయ్యో కానకచేసితి

వ. వరే గానుగలో చెయ్యినిడి పరమేశ్వరుని కృపయుండవలయు నన్ను చెయ్యి నలుగకమానునా గనిచేసినను కానకచేసినను మానునా డగాను బయిటికిరమ్ము.

క. అయ్యో యికదెలిశె గావుమయ్యాభీమా ?

వ. ఒరే తుచ్ఛా యింతకుముందు నావలననేమి లాభంబుగలిగె గాన దెలిశెనంటివి. నీవు మాకు బంధుండవు రాకరాకవచ్చినవాడవు లేచిరమ్ము ముష్టిఘాతంబుల విందుసేసెదనని బలాత్కారంబుగా లాగిన సైంధవుండు నిలువనోపక.

క. హావిధికి నేమిదురితము
గావించితో నింక నెట్లుగానున్నానో
చావుకు మరి చావగునా
నీవిధముననన్ను వదల డీతండకటా॥

వ. అని తెంపుచేసి భీముపయింగవిసి హస్తంబుల నతని బిగియబట్టిన భీముండు పట్టువదలించుకొని మరలవాని నొడిసిపట్టి బెట్టుగా పయికి నెత్తి భూమిపయింబడవైచి యతికోపంబున పాదతాడనంబుసేయుచు.

దర్వు - శంకర-ఆది

బెనగొనియెదవా సైంధవా నాతో బెనగొనియెదవా సైంధవా- నినునదిన్యంచగ జనియించితిరా ఘనతరముష్టి నవనిపాల్ సేతుర.

వ. భీమసేనమహారాజా యీగ్రుద్దులకు తాళజాలకావుమయ్యా.

ద॥ శాతశరంబుల ప్రీతిగ నీతలగోతుర యికనీతాతయడ్డమా॥ బెన॥

వ॥ అయ్యో భండనవీరా నీశరంబుజూడగానె నా ప్రాణంబులు తావు లుదప్పె చంపకు చంపకు రక్షించుస్వామీ॥

ద॥ పాతకినేడు నాచేతబడూమాని ధాత నుదుట మూడు గీతల వ్రాశెరా॥ బెన॥

వ॥ పాండవవంశోద్ధారకా నేనాలుబిడ్డలుగలవాడ కుటుంబ దానం బుజేయు యీతన్నులకు బ్రతుకజాల.

ద. ధరనుతమ్మలూరి సరసిజనాభుడు కరుణగాచినను బోరిగోం దురనిను॥ బెన॥

వ. అని భీముండు బెట్టుగాతన్నుచుండ సైంధవుండు.

దర్వు - అఠాణా ఏక.

పాదతాడనములకోర్వపావనిననుగావుమా బాధగల్గె దేహమెల్ల పగిలిరుధిరమెడలెమీ॥ పాద॥

దాసరిచేయుతప్పులు దండముతో సరిగాజూడుమా దోసిలొగ్గి నాడ ప్రాణముగాసిజెందె విడువుమా॥ పాద॥

పరగరాఘవరావునేలు వరదసీతారాముల౯ మరువకను స్మరి యింతునీకు శరణు శరణూ బ్రోవిక౯॥ పాద॥

అనిన.

వ. వరే మదాంధా యీనక్క వినయంబులుమాను నీవెంతదుః ఖించినను నీవుచేసినపనికి నీయందు నాకు కరుణ లేశమునునుదోపదు నీప్రాణంబు గొనకమాననని వక్షస్థలంబుపైగూర్చుని కరవాలంబుచే బూన సైంధవుండు గొప్పగా కేకవేయుచు అయ్యయ్యో భీమా చంప కు చంపకు నన్నురక్షించు నీకు వందనంబులుదేవా అని దుఃఖించు చుండ నర్జునుండు సమీపించి.

క. ఓవాయుపుత్ర జంపకు
నేవచ్చుచునున్న వాడ నిలువుమాతన్నం

గావలదు దీనరక్షణ
భావంబుననిల్పువాని పాపము భీమా.

వ॥ అని పార్థుండుపలుక భీముండు వక్షస్థలంబువిడచి భూమిపై నిలువంబడియె వాడును మెల్లమెల్లగాపొరలి కూర్చుండ నింతలో పార్థుండు రా సైంధవుండు హస్తంబులుమోడ్చి॥

దర్వు - ముఖారి - ఆది.

పార్థా శరణాగతరక్షక నా ప్రాణముగాపాడూ
నిదాన యాత్మకుడై భీముడుగ్రుద్దె మేన బ్రద్దలాయె॥ పార్థ॥
మానా కనునే జేసినదోసము మానసమందుంచకుమా దీనూ డనుచుజనుడ బంధుడగాన కరుణగాచి విడువు॥ పార్థ॥
వాసీ గలిగిన తమ్ములూరి పురవాసుని మదిదలచుచు మీదాసూ డానని సభలందున దోసిలొగ్గిబతుకువాడ॥ పార్థా॥

వ. అనిన పార్థుండు సైంధవుని జూచి.

ఉ. ఏమనగూడు నింక నతిహీనుని నింద్రియలోలు నిన్ను నీ
భూమిని యిట్టితుచ్ఛునినుబుట్టగ జేయుట బ్రహ్మతప్పు సం
గ్రామముగోరిరాగ ననుగావుము వేడెదు ప్రాణరక్షకై
నేమిముదాక లేననుచు నేడ్చెదు నీతను వేలగాల్ప నే,

వ. అని యయ్యర్జునుండు జయద్రధుతో బలుకుచుండ భీముండు.

దర్వు - కాంభోజి - ఏక - సంవాదం.

భీ.—కరుణించబోకు పార్థవీని గర్వమణగ నీ దురితాత్ముడితని శిరము
మత్సరమున దరిగెదను॥ కరుణిం॥

సైం—అయ్యోయ్యో భీమా ఆన్న పలుకులాదరింపుమా అయ్యా మా
తనయు కరుణపాత్రుడయ్యె వీని విడువుమా॥

భీ—వాడామ పార్థవీనివిడువగాదు నాకిక క్రోధామునంతకంత కధి
కమూ ద్రౌపదివిన్న నేమనుర॥ కరు॥

అ—వాదగును భీమసేన వీనిబాధసేయగా మోదంబుగల్గునట్టుగాని
ద్రౌపదీకి బోధసేయుదుర॥

భీ—యింతగనూ పార్థనీకిదేలవీసిపై కృపా సంతోషమూసమంధమూని
కాంతగాదె ద్రౌపదీ।

అ—దుర్మార్గుడితడు భీమసేన ద్రౌపదీసతే ధర్మాత్మమాట మిగుల
తమ్మలూరిథాముడూ చునసేమనూ॥

భీ—సీ. పార్థ ధర్మజురీతిపల్కెదు నీవు మీయిద్దరి ధర్మంబునింత జేసె।
నిలగల నృపులనూ గెలచి కూర్చినయట్టి ధనము సుయోధను
డును హరించె। నారచీరెలుగట్టి నారీమణినిగూడి ఘోరకాం
తారముల్ సేరవలసె। మనము భుజింపజేర్చిన వస్తువులు శత్రు
జనములు సుఖముగా ననుభవించి। రనుమ దినమును తలపగా
రానియట్టి చింతచేనుండ నేటికిజిక్కె వీడు।విడువువిడుమనియెదు
నెట్లు నీనుడువవచ్చె చాలు పదివేలు నీనీతిచాలు చాలూ.
అనిన పార్థుండూ.

వ. భీమసేనా తొందరపడకు మన మెంత శౌర్యవంతులమై
నను ధర్మజునికీర్తి జగద్వ్యాపితంబై సర్వము నీశ్వరవనీయంబై శ్రీ
కృష్ణ వ్యాస విదుర కృపగాంగేయ ద్రోణ సమ్మతంబై యొప్పుచున్న
దట్టి ధర్మనందను పలుకులు మిగులంగూడదదియునుం గాక.

గీ. ధర్మపథమునుదప్పడా ధార్మికుండు
నగ్రజునియాజ్ఞ మిగులరాదనిలతనయ
జూతుమేరాజువడశె నజాతశత్రు
షనెడునభిధాన మదిమది గనగదయ్యా॥

వ. మనకంటే నతిసుకుమారుండయిన ధర్మజుండడవుల నిడుమలు
గుడుచుచుండుట నీవుగానవా నమ్మహాత్మునియాజ్ఞ మీరితిమేని మనబ
లంబులు శస్త్రాస్త్రపటుత్వంబులు సత్వహీనంబులుగావే అపకారిని ర
క్షించుట యుత్తమంబుగదా, కావున.

గీ. అయ్యయోయింక గాసి జేయంగ జచ్చు
ధర్మజునియాజ్ఞమీరుట దగదుమనకు
కంఠగతమయ్యె ప్రాణంబు గావవలయు
వీనుమీదాసుననె విడువిడువుమయ్యా॥

వ. ఇంక నితనిని ధర్మనందనునికడకు గొంపోవుద మితనికిదియె ప్రాయశ్చిత్తంబు ఆశ్రమనివాసులు ద్రౌపదిమొదలగువారలుచూచి పరిహసింతురు దాహంబగుచున్న దింక శాంతిపొందుమగ్రజా అనిన భీముండు ధనుంజయా వీనికిదియెచాలు విడువుమనియెదవా విడచెదను గాని ధర్మజువద్ద కీరూపంబుతోగొంపోవ నితనిని విరూపినిజేసెదనని ఖడ్గంబుచేబూని సైంధవు సిరోజంబులుబట్టి.

దర్వు- కాంభోజి రూపకం.

బావా యీవేళసిచేరేవులు బడగొరిగెదరా బావా నీవెన్నడు పరవనితలగావలెనబోవుగదాయిక॥ బావా॥

బంధుండవు నీవెందులకిం దరుదెంచెదవన్నపుడు మాయెందు గలకృపచే మాసుందరిగోరితి సందేహింపక॥ బావా॥

అప్పూడపుడుమముగన తప్పరా యిప్పటివలె గొప్పగానిను జూతుము చెప్పకొనుము నీతిప్పలుకురుసభ॥ బావా॥

భాసూ రంబగుతమ్మలూరి వాసునిమదిదలచియునీ మీసంబును గడ్డంబునుగోసి వివాహము జేసి విడుతురా॥ బావా॥

వ. అనిభీముండు శరంబుచే నొకచంపయు మీసంబును గడ్డంబునుంగొరిగి విరూపింజేశి విజయుండునవ్వుచుండ రథంబునకంటగట్టి భీముండు సైంధవుంజూచి॥

గీ. జూడుసైంధవ యెవ్వరివాడవీవు—అనిన సైంధవుండు
పాండవోత్తమ మీశేవకుండనగుదు—అనినభీముండు
సభలలోపలనేమని చెప్పుదువికను—అనినసైంధవుండు
పాండుసుతులకు ముఖ్యదాసుండనందు—అనినభీముండు

వ. వశే ధర్మనందనుకడకు వచ్చెదవా దేవా మీయాజ్ఞకు బద్ధుండ

నయి మీారెచ్చటికి గొంపోయినను వచ్చువాడ ధనుంజయూరథంబెక్కి, పోవుదము అని సైంధవసహితంబుగా రథంబులుదోలుకొని యాశ్రమంబునకు వచ్చుచుండిరి నిట ధర్మనందన ద్రౌపది ధౌమ్య నకులసహదేవులాశ్రమంబుననుండి ధర్మజుడు ధౌమ్యునింజూచి మునీంద్రా సోదరులురారయిరి ఆదురాత్ముండు చాలా దూరంబరగియుండవచ్చును.

ధౌమ్య—రాజేంద్రా వచ్చుసమయంబయ్యెననుచుండ భీమార్జునులు సైంధవుంగొనివచ్చి ధర్మజునియదట నివేదించిన ధౌమ్యముసీంద్రుండు సయింధవుంజూచి॥

చ. పరమపతివ్రతామణియు పాండుతనూజులధర్మపత్ని
నీవెరుగకగోరదక్కదరివీరులు నాహావరంగమందుదు
ర్భరశరజాలముల్ బరపి పంచతనొందగ జేతురంచునే
గరపిన వాక్యముల్ మదికి గావుగదాయిపుడయినదోచెగా.

వ॥ ఛీదుర్మార్గా యిప్పటిదోసంబిపుడే యనుభవించితివిగదా నీతోమాటలాడ మహాపాతకంబునగునని ధౌమ్యుండుబలుకుచుండ నకులుండు సైంధవుం జేరి ఓరిదుర్మార్గాగ్రేసరా.

చ. పరసతిగోరువాడు నతిపాపియటంద్రుమునీంద్రులెల్లసో
దరిగవయంగబూను నతిధర్మవిరుద్ధుని గన్నదోసమీా
దురితముకెట్టులోర్చెమదిదుర్గుణఛీనగిరందరింకనీ
వురివిషమగ్నిశస్త్రముల నుర్విదొలంగుము మేనుదుర్జనా॥

వ. ఈరూపంబున పురంబునకరిగి దారసుతాదిజనుల గనుటకంటె యీావనమృగంబులకు తనువప్పగించుటమంచిది అనిన సహదేవుండుఃపీడికాబిడియంబుండెనేని సమరంబుననే హారణంబుగాడె.

ఒరే సయింధవా విను.

ఉ. తుచ్ఛపుజన్మమెత్తి యిటుఃదుర్గుణజాలము లెల్లనేర్చిని
యిచ్ఛకువచ్చురీతి జరియించుచుసంగరధాత్రి నిల్వలే
కిచ్చటికేలపందవయి హీనతవచ్చితి సవ్యసాచిచే
జచ్చిననేమియుంగనలు సంతసమందరె స్వర్గమబ్బదే.

వ. నీచా నీసంబంధంబువలన నూభరతవంశంబంతయు మలినంబ య్యె నిట్టి నిన్నుగొనివచ్చి ప్రాణంబుతో మాయదటనిల్పిన భీమార్జు నులను ననవలె ఛీపొమ్ము అని సహదేవుండుబలుక ద్రౌపది భీమునకు సైంధవుంజూపి.

దర్వు- కాంభోజి ఆది.

ఈతడెవ్వడనిలనందనా వీనినీతీరుజేసిన నీతిబలశాలెవ్వ॥ రీత॥

వ. అనిన భీముండు ద్రౌపదితో.

దర్వు- పట్టినవీడు సైంధవుండు కామలోలునెరుగవటవే॥ భామ॥
నేడు నామహోగ్రవుశక్తినీ మహిమవడసెను యెంతపనిచేసితి
రి నుతింపదరమె నాధమీ॥ రెంత॥
మదిచింతదీరె వీనికింతప్రాయఃచిత్త॥ మెంత॥
ధాఁణిలో తమ్ములూరి ధాముని కృపయుండగా నిన్నుకోరి నిల్చు
వారే జేరారె యమపురి॥ భామ॥

వ. నాధా మంచిపనిగావించితిరైనను వీడు నన్నుగొంపోవుచు వచించరాని దుర్భాషణంబులనేకంబులాడె నట్టిక్రించునియెడల మంచి దలంపక.

గీ. ప్రాణనాధులార వీనిగావకుడిట్టి
వానివిడువజగతి మానవతులు
నెట్టునిల్తురిపుడ నిగతసత్వగా
జేసిపుచ్చుడిదియు దోసమనకా॥

వ. అని ద్రౌపదిపలుక కట్లలోనుండి సైంధవుండు దనమనంబున అక్కటా ? అక్కడ భీమార్జునుల ప్రార్థించి చావు దప్పించుకుంటి నిక్కడ ద్రౌపది మరల వీరలకు రోసంబులుబెంచుచున్నదే అయ్యొ యోనింకనెవ్విధంబున వీరిబారి దప్పించుకొని తొలంగువాడ ననిపాండు నందనులంజూచి హస్తంబులుమొగిచి దీనాననుండయి హీనస్వరంబున.

దర్వు- తోడి అట.

పాండవోత్తములార మీరాసుండ నన్నికగావరే భండనంబున నోడినాడను బ్రతుకుపొమ్మని విడువరే॥

వ. అని ప్రార్థించుచుండ ధౌమ్యుండు పాండవులంజూచి.

క. విడువగదగ దీతని మద
మడగించుచుండ పుడమికపకారియు
మీాపడతినివడి రథమునవిడి
యుడుగడు జడియడు పాండవోత్తములారా.

వ. అనిన సైంధవుండు భయంబుతో పాండవులజూచి॥

దర్వు॥ తప్పులెన్న బోకుడీమీాదయకుపాత్రుడబ్రోవుడీ తప్పు జేశితి భీతగదని చెప్పి విడచీవుచ్చుడీ॥

మా॥ అనిన ద్రౌపది నాథులారా వీనివినయంబులు చాలాగల వితండాచరించిన కార్యంబు మదినదలంచు డిదియునుంగాక॥

క. దుర్మార్గుల శిక్షించుచు
ధర్మపరుల రక్షసేయ దగున్నృపులకునీ
దుర్మదు వదలిననాదు
ష్కర్మము మిమునంటుగావగాదగదితనిన్॥

వ. అని ద్రౌపదిబలుక సింధువిభుండు కౌంతేయులతో.

దర్వు॥ దారసుతులను జేరగా నిలుజేరనిండికమెల్లగా నేరనను చును చంపలేమకోరపోరాయచుశికా॥ తప్పులెన్న॥

వ. అనన ద్రౌపద సైంధవుంజూచి.

క. దారసుతులుండినను పర
దారలగోరుదువ దుర్మదా నినుధరలో
నేరీతి విధిసృజించెర
జారచోరుడవుతుచ్ఛ ఛా ఛిపోరా.

వ. అని ద్రౌపది యేమియుంబలుకకయుండె సైంధవుండూ॥

దరువు॥ పన్నగనుధర తమ్ములూరి పన్నగాంతకవాహను నెన్నుకొను చు నికెన్నటికిని చిన్నిపనులకుపోవనూ పాండవోత్తములార మీాదా నుండ నన్నికగావరే॥

వ. కురువంశపావనా ధర్మనందన వందనంబులు.

గీ. సకల సయిన్యములును సమసెరణంబున
మొనసిప్రాణమానములునుబోయె
నింకనన్ను విడువు మిందుకులేశ్వర
పట్టణంబు కేగి బ్రతుకువాడా॥

అనిన ధర్మజుండు సైంధవుతో.

ఉ. బంధుడవయ్యి సైన్యములు పార్థివుడంచును నిన్నుగొల్వగా
నెందును నెవ్వరెయ్యెడలనీగతిగా చెరియించియుందురే
నిందెకునోర్చినాడవహానింద్రియలోజనిధర్మబాహ్యకా
మాంధునికెట్లుదున్నలను నక్కటమాధృతరాష్ట్రుడిచ్చెనో॥

వ. దుర్జనశిఖామణియగు దుర్యోధను సాంగత్యపరుండవగుటచే నీకాదుర్గుణంబు లలవడియె గతజలసేతుబంధనంబు తమ్ములారా? యింతపని యేలచేసితిరి॥

క. దునుమగువాని ననిలో
దునుముటతగు నితడుబంధుడును తలమీాసం
బును గడ్డంబును దరుగుట
తనవుదరుగుటకంటె తుచ్ఛతన మనిలసుతా॥

వ. గావున వీనికర్మంబు వీనినేబాధించు. నయ్యయో వీనికిదియే చాలు నింకనయినను.

గీ. కట్లువదలించుడితడెటకైననేగు
పరితపించెడు దీనుడయిప్రాణభీతి

మనకుదాసుఁడనని యెనీ మునులువినఁగ
నింకనొండొనబోక మన్నించివిడుదూ.

వ. అనిన ధర్మజుతో ధౌమ్యుండు.

ఉ. ఏమనవచ్చునీదగు దయెంతనమార్య చరిత్రనేఁడుమీ
భామనుబల్మినెత్తుకొని పాఱనహీనుని నిట్లుగాచితో
సోమకులావతంసగన చోద్యమునీకెయజాతశత్రుడన్
నామముచెల్లునిద్ధరణి నంతటవ్యాపితమయ్యె కీర్తియున్॥

వ. అని ధౌమ్యుండు ధర్మజు శాంతగుణంబులు ప్రస్తుతించుచుండ భీముండు సైంధవుంజేరి కట్లువిడచుచు సైంధవా నీకుమంచికాలంబయి పార్థుండు నావెంటవచ్చినవాడు రానిచో నిన్నా పాదసమీపంబున నే పాతిపెట్టనే॥

క. ఇంతగ వేఁడియు బ్రతికే
దింతుల చరబట్టదలచితివిభీమా భూ
కాంతుడు విడుమనె జనుని
కాంతామణిసూత్రమిపుడు ఘుట్టిదియయ్యెన్॥

వ. అనివిడచిన సైంధవుండు శరీరంబు సవరించుకొని ధర్మరాజుంజూచి మానవేంద్రా వందనంబులు.

దర్వా- హింందూ రూ.

ధర్మప్రభో దయాజూడుభూవిభో దురాత్ముఁడనూ దుష్కర్ముఁడనయ్యోయెూ॥ ధర్మ॥

నాతప్పుగావ్వానను కృపబ్రోవ్రా పాతాకీ పాపాత్ముని ప్రాణదానమివ్వు॥ ధర్మ॥

భండానభీకూడు పాండావదాసూడ దండీగాతమ్మలూరి ధామూనివేడువాడ॥ ధర్మ॥

వ. మహాత్మా మీదాసుండ నాయజ్ఞానంబు సహించి వదలుం

షు తమనామంబు దలంచుచు బ్రతుకగలవాడనని ధర్మజుతో బలుకుచుండ ద్రౌపతి సైంధవుంజూచి నవ్వుచూ॥

ఉ. బాహుబలుండ పాండవుల భండనమందున దృంతునంటివా
సాహసమెందుబోయె బలసంఘుముయెక్కడ దాగియుండెనో
త్సాహముదక్కనందరును సారెకునవ్వ విరూపివై తిపీ
వాహవవిక్రమోద్ధతులటంచును మత్పతులన్ యెరుంగుదే॥

వ. ఇంతమాత్రంబునకే నంతగా మిట్టిపడవలెనా ఛీ దురాత్మా నిన్నుజూచిన మహాపాతకంబు సంప్రాప్తంబగు నీవున్న నీపుణ్యాశ్రమంబు చెడు నని ధర్మజుంజూచి ప్రాణనాథా పీడుభవదాసుండననియె నీయుత్తమస్థానంబున తవసన్నిధిన నీఖలుండుండతగండు గాన వదలుడు అనిన ధర్మజుండు సైంధవుంజూచి॥

దర్వు- శం. ఏక.

ఏనుననగు నింకాబోమ్మా కామలోలవిన్ భూమిమీద దుర్యశంబు బొందుసార్వకాలమున్॥ యే॥

హీనమతీ యెన్నడిటుల కానిపనికి జొరకుమా మానప్రాణములకుచాలా హానిగలుగునెరుగుమా॥ యే॥

నాదు వచనముసకు మిగుల గాదని మత్సోదరుల్ నీదు ప్రాణమునకు దెగకనిల్చి నారు ఘనభుజుల్॥ యే॥

ధారుణీవర తమ్మలూరి ధాము రాముదలచుచున్ జేరుపురము సుదినమనుచు మీరదగు నె కాలమున్॥

గీ. నింక నెన్నడు నీలాటి హీతవుగాని
పనులకును బోక పూర్వుల పద్ధతిగను
బుద్ధిమంతుడవై రాజ్యభోగములను
ననుభవించుచు సుతులతో మనుము జనుమూ.

వ. అని కరుణగాబలికిన ధర్మనందనునకు నమస్కరించి సైంధవుండచ్చోటు విడిచి తిరిగి తిరిగి పాండవుల గనుంగొనుచు తృణబిందుని

యాశ్రమంబుదాటి యేకాంగియై ఘోరారణ్యంబు జొచ్చి కొంతదూ రం బరిగి యొక వృక్షంబు నీడన గూరుచుండి పెల్లడరు శోకంబుడుప జాలక తన శరీరంబు నూచుకొనుచు మనంబున.

దరువు - నాథనామక్రియా - ఏక.

ఈ రూపమున పురి కేరీతి జేరుదు హా సారసాక్షి నాసతిగని యేమి విచారము పగునో హా॥

విధి కెంత పాపము మొదల జేశితినో హా మదమణగెనదుర్మద యని నల ద్రౌపదిచే బడనాయె హా॥

సింధురాశ్వరథ బృందంబులు సమసె నిందపాలైతి నహా
బంధువుల యెదుట పదిమంది నవ్వంగనె పందనైపారితిహా
తమ్ములూరి పురిధాముడై రాముని దయ లేక పోయెనహా॥
ఇమ్మహీపయి నతిహీనవృత్తి బ్రతుకాయె నెమ్మోయి యీజనుదూనహా॥

హా యీశ్వరా సరివారిలో తలవంచు కొనునటుల జేశితివిగా భీమసేనుని పాదతాడనముల గాయంబు లెంత కాలంబునకు మానునో శరీరంబంతయు రుధిరంబుగారబిగించి కట్టినకట్ల దద్దులతో నెవ్విధంబున పురంబున కేగి దార సుతాదుల కెదుట బడువాడ హా ఏమీ యీ కాలంబు.

ఉ. ఏటికి రాజ్యమింక తనువేటికి దారసుతాదు లేటికి
ఘోటక సింధు సైన్యములు గొప్పగు శస్త్రధనాది సంపదల్
దీటగు వారి సన్నిధిని ద్రెక్కొనరాని పరాభవంబు నా
బోటి నృపాలుకుంగలిగె భూమినియుండిన చావ నొక్కటే.

వ. హా పరమేశ దేహత్యాగంబు జేసుకుంటినేని ఆత్మహత్యా దోషంబు ప్రాపించు నదియునుంగాక గతించియెను పాండవుల నేమి సాధించువాడ నగుదు.

గీ. గాన యీలాగు పురికి బోగాదునాకు
నవ్వరే విన్న దుర్యోధనాది బంధు

లకటగంగకు జని యీ శునాత్మనిలిపి
తపముజేశియు పాండవుల్దర్ప మడతూ.

వ. అని కృతనిశ్చయుండై దిగ్గునలేచిఁ గంగా ద్వారంబునకరిగి స్నానం బాడి ధౌతపరిధానుండై వార్చి పశుపతి నుద్దేశించి తపంబు శేయ నారంభించి.

దరువు - శంక - ఏక.

వందే భవానీపతీ ముని వందితనీవేగతీ పొందూగ నీపద బృంద ములె నమ్మ్మాతి సందేహములు బాపుమా ననుగావ్వూము వం॥

శంకారభక్తావ శంకారనేని కింకారుడగావుమా లేదా ప్రేమ వందేభవానీ॥

దక్షాధ్వరధ్వంస ప్రత్యక్షమై భక్తరక్షాణ శేయూశివా కృపా భావ॥ వందే॥

తమ్మాలూరీ పురిధామూని చెలికాడ నమ్మ్మాతినీబ్రోవరా యిం దూరార వందేభవానీపతీ॥

చ. హితమతి నిన్ను వేడెదను యీశ్వర సర్వశరణ్య పార్వతీ
పతికరకంఠ దేవముని పద్మజవంద్య పురారిశంకరా
రతిపతివైరిదాస జనరక్షణ యిందుధరాకపర్దిగో
పతిరత శూలపాణి హరపాపవిమోచన వహ్నిలోచనా.

వ. అని యిట్లు నమ్మహాదేవుని సంస్తుతించి పంచాక్షర మంత్రంబు జపియించుచు పాదాంగుష్ఠంబున నిలచి నిరాహారుండై యత్యుగ్రతపంబు జేశిన. ఈశ్వరుండు సంతుష్టాంత రంగుండై కైలాసంబున పార్వతిం జూచి

దర్వు - కేదా - ఆది.

సతీమణీ శింధుపతికి వరమివ్వ నతిత్వరితగతి నేగుదమా॥

అతిస్థిరమతిన్మతీననూ పశుపతీయనుచు గొనియాడె సుమా అనిన పార్వతి యీలోపల తపంబులు శేయడము వరంబు లివ్వడము లేక చాలాకాలంబాయె ఇప్పుడేదో తటస్తంబుగా బోవుచున్నదే.

క. కైలాసవాస సైంధవ్ర పాలికి జనవలదు పరమభక్తుడుగానీ
చాలును సానందునకై కాలునిపురికోలుపోవ గలిగిన కారుల్.

భవానీ యిటు బల్కెను.

దర్పమించీ కామూని జేయించీ క్రోధములడంచి తనుకృశించాగనూ పంచాక్షరిని శేవించీ తపముసాధించీ నను నాశించెగనూ॥ స॥

వ. నాధా నామనివివిను దాసులకై బహు ఆయాసంబు పడిన వారము మీరెరుంగరా.

క. దేవా మార్కండేయునకై వధియించితిరి మున్ను కాలునినభవా
కావ్రము దిక్కనిశ్యామలదేవియు బహుగోడుజెంద దీనశరణ్యా.

వ. సర్వేశ్వరః తన్విధమేయిపుడు సంభవింప బోవుచున్నటుల గన్పించుచున్నది.

అనిన శంభుండు సుదతీ వెరువకు.

ద॥ శరాణాంచు నన్మపవకను సురచిరా భక్తివేడగా కరుణించకున్న ధరా తమ్మలూరి హరీవిని యిది సరీయనడుగా.

పార్వతి నాధా బాగాయున్నది మురహరుండు సరియనడు అని గాబోలు భక్తులకు వరంబు లివ్వడము.

గీ. చాలు మొరులకునై మనకేల బాధ
వారు పేరందరనెదరు వారికేమి
పరుల బిడ్డల భావిలోబడగ నెట్టి
లోతుగనెడు మహాత్ములా ధాత హరియూ.

వ. భవాని హరియు విరించియు నేమిజేశిరి వారలననబోకు విను.

క. ఎక్కటివై యె గంగానది ప్రక్కనభూతేశ నీవె ప్రభువనినాకుఁ
మ్రొక్కఁగ చేతులుగొట్టుట నక్కటతగువగునే దేవుడందురె తరుణీ.

వ. ఫాలాక్షా రక్షించుమనిన వరమిచ్చుట మంచిదే.

క. కొంచపు వరమివ్వరు మిము
నెంచి తపముశేయు భక్తులేమడిగిన కరు
ణించుమురల భస్మాసురునుంచి పడిన
వెతలు దలుప నెదవుఁ భయముఁ.

వ. కావున నాతలంపులునుగు డోకరెవిరక్షించరైతిరేని మి
మ్ముల నికతలంచక మానుదురు మనకేయుపాధిలేక సుఖంబుగానుం
నుము॥ అనిన పరమేశ్వరుండు.

క. యిందు ముఖ భస్మదానపు
చందంబున నందరకుగ జాలుదురటె నా
డెందమునకు మరుపౌదవడు
సైంధవునకు స్వల్పవర మొసంగుదు రమ్మా.

వ. నాధా మీరిచ్చుట నిపుడీరీతిగానే బలుకుదురు భక్తునిచూడ
శరీరంబు పొంగి తనువైన దాపక నొసంగుదురు గాన.

క. మీారెటు బోవగనేటికి బారెడు గ్రుంగంగనేల పరమేశ్వరమీా
రూరక గనుచుండుడువా రేరీతిని జనిననేమి యీశ్వరమనకుఁ.

వ. కాంతా నీవు భక్తరక్షణివిగావా సైంధవుండు కంఠగత
ప్రాణుండై యున్న వాడు మనమరుగమేని నతండు దేహంబువదలు నా
హత్యమనకు ప్రాపించు నిప్పటికొక హత్యచేతపించుచున్న వాడఁగాన.

గీ. హిమనగతనూజ గనుము యీా సమయమునను
తగినవరములు నిత్తమాతనికి లెమ్ము.

మా॥ కాల కంధర మిమ్మింతగా నిర్బంధించ గలదాననా.

గీ. ప్రాణనాయక మీావాంఛ బాపనేల
లెండు జనుదము సైంధవు దండకభవా.

వ. అని పార్వతి బలుక పరమేశ్వరుండు సంతసించియుమా సమేతంబుగా.

క. యురమున శశి మెరయగ తన
కరమున శూలంబుదాల్చి కరకంఠుండున్
గిరివర తనయతో సా
త్కారుడయ్యెను సింధుపతికి గామితమొసగన్.

వ. ఇట్లు హరుండు ప్రత్యక్షంబై వత్సా నింక తపంబు చాలించుమని తన కరంబున నతని శరీరంబునిమిరినం దెలశి. సర్వాంగ భూసంగతంబగు దండ ప్రణామంబాచరించి కరకమలంబులు ఫాలంబునం గదియించి.

క. వందనము దురితహరణా
వందన మసురారి యమరవందిత చరణా
వందే పన్నగ భరణా
వందనమిదె దేవదేవ వరమృగధరణా.

దరువు.

కాలకంధరా కరుణించు శంకరా ఫాలనేత్ర కరుణాలవాలా భక్తపాల మునిజనలోలా ॥ కాలకం॥

సంగరహిత సర్వమంగళార్ధదేహాంగజ హతసురపుంగవనుతపద॥

తమ్మలూరి పురిధాముని సఖినిను నమ్మితి బ్రోవవె నరహరివరదా॥ కాలకంధర॥

వ. అని యనేకవిధంబుల బ్రస్తుతించుచుండ యురగ భూషణుండు పరమదయాళుండై యిట్లనియె.

క. సింధుపతి నీదు తపముకు
డెందము నానందమొందె దెల్పుము కోర్కెల్
సందేహమేల విను నీ
యందున కృపగలిగె నడుగుమయ్య వరంబుల్.

అనిన సైంధవుండు కరంబులు మోడ్చి.

చ. వరదశశాంకమౌళి హరవత్సలతం గరుణించెదేని
భీకరులగు పాండునందనుల గర్వమడంగగ సంగరోర్వి మ
త్సరముల కోడునట్టులుగ సల్పుము నాకిదె యీప్సితంబు మా
వరపరమేశ శూలధర వాసుకి భూషణ భక్తపోషణా.

వ. అనిన ఈశ్వరుండు సైంధవా యీకోరిక నీకు నెరవేరదె ట్లనిన.

సీ. పాండునందనులలఘుబాహుబలాఢ్యులు ధర్మార్జితులు తపో ధైర్యధనులు। శరణాగత త్రాణబిరుదులు శౌర్యులు పరమార్థకోవిదుల్ పార్థుల మలు।లరి భీకరులు శాంతపరులు దురాచార హరులు సత్య వ్రతాచరితులార్యు।లాహా వదతులు నాశ్రిత రక్షులు ననఘులనంత విక్రమను తేజు । లట్టివారల గెలువ నీకరిదివత్స నందునరుడింతవాడన నలవిగాదు । సంతతోత్సాహి మాకు నేకాంతభక్తుండమరులచె దివ్యశరముల నందె నతడూ. కావున సైంధవా.

దరువు.

నరుని గెలువ నీతరమగునటరా పరమ పురుషుడవ్యయుడల మురహరుడుగలడు తోడా॥ న॥

సురపతి మొదలగు దిక్పతులచె నరిభీకరములైన శరములుగొనె నా యిరుకరములచేతను గాండీవము సరిగదిగియ నేర్పుగలుగు॥ న॥ అని లోవెరువకను నొక్కటి మార్గాని మును ననుగెలచిన ఘన విక్రముడా॥ నరు॥ మెచ్చి పాశుపత శరమా పార్థునకేనిచ్చినాడ హెచ్చునీరుడా॥ నరు॥ తమ్ములూరి ధాముని మదిలో నమ్మియుండు నమ్మహా బలుండా॥ నరుని॥ మరియు॥

గీ. పోర రణమున నన్నైన మీరు వాడు
నేజయింపగనోపగా నేరవిజయు
డస్త్రశస్త్రాది విద్యల నధికుడెందు
నిక్కమది నమ్ము గెలువంగ నీకుగాదూ.

వ. అని నిరాశగా బలికిన పరమేశునకు నమస్కరించి సైంధ
వుండు.

క. దేవా తనువు గృశింపగ
నీవిధమున తపమొనర్చి నినుబొడగంటిన్
నావాంఛిత మింకెవ్వరు
గావింపెదు వారలీవుగాదనభవా.

వ. ఈ పంచాగ్ని మధ్యంబున దారసుతాదులన్ విడచి నీరీతి
దపంబు జేసి.

క. మిమ్ముగని నామనోరథ మిమ్మెయి విఫలంబుగాగనే నెటుపురికిన్
నెమ్మెనితోడ జనియెద నిమ్మహదాటవిని నసువులిడిచెద దేవా.

వ. అనిన ఈశ్వరుండు సైంధవా యింత తెంపు శేయదగునా
మాకశక్యంబగు కోరికకోరిన లభించునా మంచది యెవ్విధంబుననైనను
నీవాంఛితంబు సఫలంబు శేయవలయునుగదా నొక సదుపాయంబు
దెల్పెద వినుము.

చ. విజయుడు లేనివేళ నతివిక్రమ శౌర్యముదాల్చి నీవు ధ
ర్మజనలినాత్మజాకవలమార్కొని నాహావమందు నోర్తుగా
క జసురసంఘమొక్కటియునైన జయింపనసాధ్య మమ్మహా
భుజునతివీరునిం దలువబోలునె యేటికి వెఱ్ఱి సైంధవా.

వ. గాన నొక్కనాటి కయ్యంబున ధర్మజ భీమ నకుల సహ
దేవుల జయించగలవు నావచనంబు దప్పనేరదు యింక నీపురంబున
కరుగు. నేను బోవుచున్నవాడనని యీశ్వరుండదృశ్యుండైన సైంధ
వుండు అర్జునుని జయించునట్లుగా పరమేశ్వరుండు వరంబొసంగడాయె
నయినను అతండు నాయెడ నింత విరోధిగాడు నన్ను విడిపించినవాడే
పార్థుండు నాకు ప్రత్యుపకారి భీముండు గదా.

మ. నను బంధుండని యెంచకా తడనిలో నన్పాదఘాతంబులన్
తనువెల్లన్ రుధిరంబు గ్రక్కనశిచేత న్మిసముద్రొంచె

దుర్జనుడా భీమునిగెల్తు నింకమదికిన్ సంతోషమహాభ్యుదయం
బును సాకల్యముజెందె నింకపురిలో సంపూజ్యునై యుండెదన్.

వ. అని గమనోన్ముఖుండై యరణ్యంబుదాటి మెల్లమెల్లన తన పురంబునకేగి రాత్రికాలంబున నెరికెన్ గానరాకుండ నంతఃపురంబుజేరి మంత్రినిం బిలుపించిన నతండుజనుదెంచి దీర్ఘకేశ వికృతాకారుండగు సింధుభూవరుంగని ఆశ్చర్యమగ్నుండై రాజా మన రథగజతురగ పదాదులు తమ మిత్రులు యెందు జనినవారు తామొంటిగా జనుదెంచుటకు కారణంబేమి రాజా.

అనిన సైంధవుండు.

ఉ. కారణమేమి చెల్పుదును కానన సీమనమిత్రసంఘముల్
వారణఘోటకాదుల నివారిత సత్వరమేగుచుండని
ష్కారణవృత్తి పాండవులఖండ పరాక్రములై బలంబులన్
జేరిచిరంతకాలయము చిక్కిటి నొక్కని సంగరంబునన్.

వ. అట్టి పరాక్రమవంతుల నేనొక్కరుండ నోర్పువాడనే అయినను సరివారల యెదుట భంగమునొందకుండ నానేర్పున మెల్లగా తప్పించుకొని తృణబిందుని యాశ్రమంబుగడచి గంగా ద్వారంబునకరిగి నుమేశుగూర్చి తపంబునేసిన దక్షాధ్వరనాశకుండు ప్రత్యక్షుండై.

క. ఖండేందుమౌళి బలికెన
ఖండిత బలవిక్రమమున కదనములోనన్
చండ పరాక్రములగు
నప్పాండవుల జయించగలవు పటుబాణములన్

వ. అని కరుణించి యురగభూషణుండు గిరినివాసంబునకేగె ఇట్టి ఘట్టివరంబు సంపాదించుకొని వచ్చినవాడ పరమూఢః యేటి కడపట కౌంతేయులు రాజ్యకాంక్షులై గజపురంబున కరుగు దెంతురు తత్సమయంబున సుయోధనాదులు సంతసింప నాపకీర్పు కొనియెద నిది మదీయవృత్తాంతంబు.

మంత్రి—మహారాజ.

క. యెంతపని జేశితిరి మీ
యంతటి ఘనులకును దప్పనల వెయొరులకున్
సంతసమాయెను మదిక
క్కాంతేయులనోర్చు బలముగలిగె మహాత్మా.

వ. అని యిట్లుబలుకు మంత్రి వర్యునింగలశి సైంధవుండు తాను బడిన దురవస్థలెరింగింపక మరుంగుననుంచి భూరక్షణం బాచరించుచుండె నిట పాండవులు కామ్యకవనంబున మునిసంఘుంబుతో సుఖంబుండి ధౌమ్యుండు ప్రస్తాపవశంబున సైంధవు పరిభవంబునాటి పాండవ పరాక్రమంబుదలంచి వారలతో నిట్లనియె.

ధర్మనందనా.

గీ. తపమునందున ధర్మ తత్పరతసాధు
చరితమున విప్రసేవల శత్రు హరణ
దక్షులన మీకె తగుశరఘాటి సింధు
పతిని బట్టంగగంటె మీబలము నాడూ.

వ. మరియు నీ భీమార్జునల పరాక్రమం బేమనవచ్చు హా.

మ. మదవత్సింధుర బృందకందరములన్ మండంగ నీభీముడున్
నెదురై వచ్చు పదాతులన్ శరములన్ న్నీల్గంగ భీభత్సుడున్
యుదయార్కోజ్వల మూర్తులంగవిశి నెందున్ తారమైదోచిరో
కదనం బేమనవచ్చు నిట్టిబలులంగానంగ రాదెయ్యెడన్.

వ. అనిన ధర్మనందనుండు.

గీ. ధౌమ్యమునివర్యద్రుపదనందనపవిత్ర
చరితగావున సైంధవజనుడు జిక్కె
నోడుబుచ్చెనె దుశ్శాసనుండు సభను
వలువలొలువంగ లేకతా నిలచెనోడి.

వ. సాక్షాత్పుండరీకాక్షుం డక్షయవలువలొసంగెఁ నమ్మహాత్ముండు తోడునీడవై నిమ్మానిని రక్షించుచుండుఁగానఁ నీసుదతి కొక్క దురితం బొరయ నేరదనిన. తన్ను మెచ్చుకొను ధర్మనందనునకు నమస్కరించి పతులనందర నాలోకించి.

సీ. ప్రాణేశులార మీ ప్రాపుగల్గుటజేసి యుర్వినెల్లెడలను యోగ్యనైతి। ప్రాణేశులార మీ ప్రాపుగల్గుటజేసి మునుల పాదంబులు మొక్కనైతి। ప్రాణేశులార మీ ప్రాపుగల్గుటజేసి నాశ్రమంబులు ద్రొక్కనర్హనైతి! ప్రాణేశులార మీ ప్రాపుగల్గుటజేసి సతులలో నుత్తమ చరితనైతి। శత్రుఖండనులగు పుత్రజననినైతి పరగ యాగంబులను ధర్మపత్నినైతి।కలిహరణ సర్వతీర్థాభిగమననైతి వీరులగు మిమ్ముజేరి పవిత్రనైతి.

వ. నాథులారా! మీయఖండదయ నాయందుండుటంజేసి దుశ్శాసన సైంధవాది దుష్టలోకంబు పాలుగాక సుఖినై.యున్నదాన నట్టి నన్ను రక్షించిన మీకనవరతము శరణనై మీమరుగున బ్రతుకుదాన అనిన ధర్మనందనుండు.

భామినీ! నీయందు మేమందరము సములమె భీముండతిశయాంతఃకరుణ గలవాడనుట సైంధవ పరిభవంబు నాటిపరాక్రమంబే దెలియ జేయుచున్నది గదా యనిన ద్రౌపది భీమసేనునకు నమస్కరించి.

సీ. దీనపోషక భీమసేన నీకృపగల్గ కాననంబుల దిరుగాడగంటి! దీనపోషక భీమసేన నీకృపగల్గ కిమ్మీరసురబారికిని దొగితి।. దీనపోషక భీమసేన నీకృపగల్గ దండిజటదానవుండండవిడచె। దీనపోషక భీమసేన నీకృపగల్గ పాపిసైంధవు పరాభవముగంటి। గాన నీబాహువు స్థియు గలుగ నెరుల వలన నెక్కింత భయము నావంకజనదు। భండనోద్దండ చండ ప్రచండతేజ ఖండితారాతి సన్మునిఖ్యాతి నీతి.

వ. మహాత్మా నీవలన నేనును ధర్మజాదులు ననేక విపత్తులు గడువగంటిమి అనిన భీముండు॥ ద్రౌపదిం జూచి.

ఉ. మానిని నన్ను నిట్లు బహుమానము శేయుచు బల్కనేల నీ
మానవనాథు ధర్మజు నమానుష తేజున కెగ్గుజూచు య
వ్వానికి ధాత్రిపై నిలువవల్లగు నాద్రుతరాష్ట్ర సూనులన్
పూని మదీయ బాహులచె బోదురు నూర్వురు కాలుద్రాలికిన్.

వ. అని సరససల్లాప సంభాషణంబులు సేయుచుండ పరమ మునీంద్ర శిఖామణియగు మార్కండేయుండు పాండవ దర్శనార్థియై.

దరువు.

శ్రీ సదాశివ శంభోశంకర వాసుకి భూషణ దోషహరణ శివ॥ స్మరహరగిరిజా వరసుగుణాకర పరమపురుష గంగాధరత్ర్యయంబక॥ తమ్మలూరి పురిధాముని వరసఖనమ్మితి బ్రోవుమునాగ కంకణ॥ అని శివస్మరణ శేయుచు వచ్చునెడ.

వ. ధౌమ్యుండు దూరంబునం బొడగాంచి ధర్మరాజుతో రాజేంద్రా ఆది మునీంద్రుండగు మార్కండేయుల వారు వొచ్చుచున్న వారే మేమి నీపుణ్యంబు॥ అనినం ధర్మనందనుండు అనుజ ధౌమ్య ద్రౌపది బ్రాహ్మణ సమేతంబుగా నెదురేగి నమస్కరించి నమ్మునీంద్రుని దోట్కొని వచ్చి యజినాసనంబు పయిం గూర్చుండబెట్టి యర్ఘ్య పాద్యాది విధులం బూజించి. ధర్మరాజు వరముని చంద్రావందనం.

యిది పల్లవి.

దురిత హరణ శుభచరణయుమావర స్మరణాకరుణా భరణా మీకిదె॥ వరము॥

సాధుచరిత సమ్మోదమానసా భేదరహిత కల్పాది జీవితా॥ వర॥ తమ్మలూరి పురిధాముని ప్రియసఖు సమ్మతిగను మది నమ్మినట్టిమికు॥ వరముని చంద్రా వందనం,

వ. అని నమిస్కరించిన నంత శ్రీరస్తు సమస్త మంగళాని భవంతు ధర్మజా యీా పుణ్యవతి మీా ధర్మపత్ని యేనా? అగును మహాత్మా

అనిన ద్రౌపది మునీంద్రావందనంబులు దీర్ఘసుమంగళీభవ॥ అని దీవించిన యనంతరంబ.

ధర్మజుండు హ స్తంబులుమోడ్చి మార్కండేయుతో.

ఉ. మీ పదరాజిసోకి వనమెల్ల పవిత్రతజెంది వెల్గెను
దీపిత బ్రహ్మతేజునతిదీర్ఘ తరాయుని జూడ దుఃఖ సం
తాపముదీరె పుణ్యమును దాకొనె తొల్లిటి జన్మమందు నే
నిపదకంజముల్ గనుటకేమి తపంబొనరించి నాడనో.

వ. అని నుతించిన. ధర్మరాజా!

క. మీ యాశ్రమ వాసులు శుభు
లాయుష్మంతులరె మీరలందరి జూడఁగ
గాయుత్సాహము బొడమియు
నేయిందులకొచ్చి నాడ నిజమునరేంద్రా.

వ. సత్యప్రతిజ్ఞా పరిపాలకులై సతీ సహితంబుగా మీరలు వనంబులనశేషతీర్థంబు లాడుచున్న వారలని దేవేంద్ర సభయందు మీ కీ ర్తివిని మీతోగలసి యేనును తీర్థంబులాడవచ్చిన వాడ యుధిష్టరా అనిన ధర్మజుండు. మహాత్మా మాజన్మంబులు కడతేర మాయందు శిష్య వాత్సల్యతనుంచి మీరిం దరుదెంచితిరిగాన కృతార్థులమైతిమి అయినను మీరు దెలియని వ ర్తమానంబులుండవు మాకష్టంబు లెరిం గించెద వినుండు.

ధర్మరాజు దరువు.

మానిచంద్రా వినుమా వెతాలు యిట్లుపూనిరె తొల్లింటి నృపులూ॥ మా॥ కానన సీమలలోన సానుజాలతోడగూడి మేనులవియ సొలశియుండఁగా నాయసంతతము॥ మాని॥

భీకర మృగంబులరచు కేకలాకు నోర్వకను వ్యాకులమును జెం మను నీకోకిలవాణియు॥ మా॥ పథములందురుధిరధారలొదవ కఠినశిలల దొక్కి యదచలించి కదలలేకపొదిలు ద్రాపదదుగో॥

పంతగించి దుర్యోధనుడింతకు కారణము మమ్ము కాంతార సులకణిపి శ్రీమంతుండై యుండెను.

చింతలపూడి రాఘవ మంత్రినేలునట్టి సీతా కాంతునికి కరుణ లేక చింతా జెందవలసె॥ మా॥

వ. మునీంద్రా సమస్త భోగంబులు వదలి యీ ఘోరా రణ్యంబు చేరినను మాపూర్వకృతకర్మంబులు వెంటదగిలి యిక్కడను బాధించుచున్నవి.

ఉ. పరమ మునీంద్ర మేముమృగపంక్తులదృంచగనేగనాశ్రమాం
తరమున నొంటి నున్న ద్రుపదాత్మజనార్తినిమగ్న సింధుభూ
వరుడు రథంబుపైనిడి యవారిత సత్వరనేగుచుండ ద
త్కరితురగాదులందునుమకామినిడించియు పారెనాతడుగ్.

యీ విపత్తు తమ యనుగ్రహంబుచే కడతేరి యిట్లియ్యాశ్ర మంబున నున్నవారము మహాత్మా.

వ. ధర్మరాజా నీవు సోదర సహితంబుగా పత్ని వెంటనుండ మూలభృత్య బ్రాహ్మణ నివహంబుతో నరణ్యంబుల దిరుగుచున్న వాడవు తొల్లి॥

ఉ. రాముడు తొల్లి జానకిని రావణుచేతను గోలుపోయి చిం
తాముఖుడై వనంబులను దమ్ముడు గొల్చుచురాగ వానర
స్తోమము నాశ్రయించి యతి శూరత నాదశకంఠుద్రుంచి శ్రీ
ధాముడయోధ్యనేలడె సితంబగు కీర్తి సుఖంబునొందడే.

వ. ధర్మజా సాకేతాధ్యక్షుండగు రాముడు కాలవశతచేత పదునాలుగు వత్సరంబులు జటావల్కలంబులు ధరియించి కాననంబున సంచరించి కాంతను గోల్పోయి యనుజసహితుండై కొంత కాలంబు వర్తించి పిదప సీతాంగనా సమేతుండై సుఖంబనుభవించె దేహ ధారి యగు దేహికి ప్రారబ్ధకర్మంబులు దప్పనేరవు నీవు సామాన్యుండవే నిన్నోర్వరులు జయించగలవారలే చెప్పెద విను.

సీ. జపతప స్వాధ్యాయచరిత ప్రవృద్ధుండు విమలమానసుడు ధౌ
మ్యమునివరుండు । సత్యక్షమాదానశాంతి సదాచారమయశాలి వీవు
ధర్మప్రభుండ । వీరశత్రు మదాపహారి యుగ్రగదా విహారి విక్రముడు
కిమ్మీరవైరి । చండమార్తాండ తేజః కీర్తిమండల గాండీవధరుడు అఖం
డల సుతు।ఁడన్యోన్య సౌభ్రాత్రు లస్త్రశస్త్రాధికులాహవదక్షులువైన కవ
లు । సాధ్వీపుణ్యవ్రతాయోని సంభవసతి వంశవర్ధనులాహవ వైరిజితు
లు । నందనులు ప్రతివింధ్యాదు లధికయశులుఁ। గలరు నీసాటి ధాత్రిలో
గలరె నృపులూ.

వ. నిదియునుం గాక సకల లోకరక్షకుండగు నధోక్షజుండు తన
చెలియలిని పార్థునకొసంగి నీతో సంబంధంబుచేసె గావున.

దరువు.

ఏమనవచ్చును రాజా నీసరి యెవరిలరవి తేజా సామజార్తి హర
ణుఁడే వైకుంఠుఁడు మీమేన మరిది యట నీభాగ్యం॥ బే॥

హితుడై నీకాశ్రితుడై సంతసమతియై మిమ్ముల సతతముఁబ్రోవగ॥

చెలికాడగుచును చెప్పిన పనులనునిలచితలచగా నెరవేర్చును హా॥

బృందారక ముని బృందంబులకును నందరాని హరిబంధుండట
నిన్నే॥ మ॥

తమ్ములూరి పురిధాముడు కృష్ణుడు సమ్మతిగను నీతమ్ముని సారథి॥

వ. అనిన ధర్మజుండు మేమేనా బలవంతుల మచ్చటనుండు మా
పగతు లల్పులే.

గీ. గురుడు నాతని పుత్రుండు శరపటిష్టు
లాహవబలుండు కృపుడు పితామహుండు
చండ విక్రముడును కర్ణ శకుని దుర్యో
ధనులు శూరులు గెలువగాదరమె మాకూ,

వ. వారలం దలంచిన నాకేయికంటికి నిద్ర బోరయకుండునట్టి ఘోర శస్త్రాస్త్ర పారీణులగు.

క. కురువిభు కర్ణుల ననిలో
బరిమార్చియు రాజ్యపదవి బడసెదవోగా
కరుల మది సంతసింపగ
తరుణితో సిట్లడవి నెపుడు తగ దిరిగెదవో.

వ. మునీంద్రా సందేహ నివృత్తిసేయుము కురుసభయందు మాపడిన యవమానంబు ద్రౌపదికొడవిన యుపద్రవంబు యింతని యెరుంగ బలుకజాల ననుచుండ ద్రౌపది సమీపించి మునీంద్రా వందనంబులు నామొరా లింపుడు.

సీ. పతుల సన్నిధిని నాపమ్యోదబట్టియు సభలోన నీడ్చె దుశ్శాసనుండు। వన్నెలాడీయని సన్న జేసియు తన కురువెక్కరమ్మనె కురువిభుండు। జూదమందోడని నాథునిగోరికొమ్మని పరిహాసంబులాడె కర్ణులిందరీరీతిగా నిందింపవిని మదిరంజిల్లియుండె ధృతరాష్ట్ర నృపతి। దక్కగల వారలిదితగదనుచు బలుక।నెల్ల రప్పుడు వలువలునూడ్చిరట్టి। పరిభవముజెంది హీనత బ్రతుకవలసె। ధర్మజుని తాల్మికొరకునై తాపసేంద్రా॥

వ. మహాత్మా నన్నట్లు పరిహాసంబులాడిన దుష్టాత్ములెన్నటికి నష్టంబగుదురెరింగింపుడు. అని దుఃఖించిన ద్రౌపదిం జూచి మార్కండేయుండు.

క. మానిని దుఃఖింపకు నవ
మానము నినుజేయుకుటిల మతులను ననిలో
పూని వధియింతురీరల
నూన శ్రీవిభవయుక్తవమ్యేదు సాధ్వీ.

సా. పదమూడవ యేటి కడపట నీమనోరథంబు సఫలంబగు నిం

క చింతింపకు పుణ్యవతీయని మార్కండేయుండు ద్రౌపది నూరార్చి ధర్మనందనుం జూచి యందరు వినుచుండ నిట్లనియె.

సీ. రాజశేఖర శత్రురాజిని బరిమార్చి వసుమతీ రాజ్యంబు వడయ గలవు। గాంగేయ కృప ద్రోణ కర్ణసుయోధనులాదిగాగల వీరయోధులెల్ల। పార్థునమోఘాస్త్ర బాణపాతంబుల బడు వారలిది నిజంబగు విధంబు। పరమ సాధ్విని సభబరిభవించిన కీడు బ్రతుకనిచ్చునె వారి పాపమతుల। సత్యవ్రతమును నెరులకు జనునె జరుప। శాంత మూర్తివి నీకు నజాతశత్రు। డనెడి సత్కీర్తిదగునయ్య నవనివినవే। ధర్మమేవర్ధతీ యన ధర్మతనయా.

వ. కావున ధర్మంబును నధర్మంబు జయింపనోపదు మీకీ కష్టంబులేమనిన పూర్వ జన్మసుకృత దుష్కృతంబులు జీవులకు వెంట నంటియుండి సుఖదుఃఖంబు లనుభవింపజేయునది ద్రోయ కర్మబద్ధుం డైన జీవునకు నలవిగాదు ప్రాణికోటికి కర్మంబువలన జన్మంబు సంభ వించు జన్మంబున కర్మక్షోభంబైన కాలంబున జీవుండు భోక్తయైయుం డు. సకల జన్మంబుల మానవజన్మంబు దుర్లభంబు యీ జన్మంబున సకల జన్మంబుల తొల్లి యార్జించిన దుష్కృతంబు లడప జీవునికి తగిన యుపాధి సాధనంబులగు జ్ఞానేంద్రియ కర్మేంద్రియంబులు నితర జన్మల కంటె సుకరంబై యుండుంగావున మీ ధర్మంబు మిమ్ముల జయింపజేయు. కౌరవుల కధర్మంబు జయంబును నీరీతినే దలంపుము వారల యధర్మం బు తుదకు వారలందునుముటయే గాక దురాత్ములను దుష్కీర్తి శా శ్వతంబుగా పొందగలరు కావున సుస్థిరుండవై యరణ్యవాసకౌరత దివ సంబుల పుణ్యతీర్థావ గాహనంబుసేసి తదుపరియొక సంవత్సరంబజ్ఞాత వాస కష్టంబనుభవించి పిదప శత్రువులను జయించి పితృపితామహా సం ప్రాప్తంబగు రాజ్యంబు పూజ్యంబుగానేలగలవు ధర్మనందనా యని మార్కండేయుండు. పాండవులను ద్రౌపదిని సంతుష్టాంతరంగులం గా వించి వారలంగలసి యాయా తీర్థంబులాడుచు రామాయణాది పుణ్య కథలు వినుపించుచుండ కౌంతేయు లత్యంతానందమగ్నులై మార్కం

జేయ ధౌమ్య బ్రాహ్మణ వివహంబుతో కామ్యక వనంబున సుఖ బుండిరని భారతసుందరణ్య పర్వములో నుండు సైంధవుని పాండవుల పరిభవ మొనరించు కథ.

క. జనమేజయ రాజేంద్రున
కును వైశంపాయనుడు దెల్పె కోరినయట్లే
నును రాఘవమంత్రి స
జ్జన భూషణ నాటకముగ విన జెప్పితిని.

క. తరణి శశియును గ్రహములు
సురగిరి గంగాది నదులు సూనృతవాదుల్
ధరగల కాలముసితమై
నరసత శ్రీధర్మరాజ చరితము వెలయున్.

సీ. శ్రీరస్తు బంధురాశ్రితపోషణోస్తు దీర్ఘాయుష్య మస్త్వలంకారమస్తు । సంతత ప్రియమస్తు శౌర్యగాంభీర్య మాస్తానందమస్తు సన్మానితస్తు । ధనధాన్య వాహనదంపతీ సహితోస్తు వినయోస్తు సత్కీర్తి విస్తరస్తు । కళ్యాణమస్తు సత్కార్యనిర్వాహాస్తు సత్పుత్ర పౌత్ర భాస్వత జయోస్తు । మిత్రజనరక్షణాస్తు యిమ్మేదినందు। వినుత చింతలపుడివంశ వృద్ధిరస్తు । రాఘవామాత్య బుధజనరంజనస్తు ప్రముఖునమస్తు శాశ్వతైశ్వర్యమస్తు॥ శ్రీరమానాధు సత్కృప స్థిరస్తు॥

మంగళ హారతి.

మంగళంబిదే సీతాంగనాపతే॥

మంగళంబు ఖగతురంగ దనుజభంగ సంగరహిత మునిపుంగవ నుత నీకు॥ మం॥

భండనోద్దండ మార్తాండ వంశోద్ధార ఖండిత దశముఖచండ విక్రమ జయ॥ మంగళం॥

సుందర వదనార వింద సంక్రందన వందితపద ముచుకుంద్దవరద జయ॥ మంగళం॥

సీలకరుణాల వాల రాఘవ మంత్రి పాల తమ్మలూారిలోల రామ నృపాల॥ మంగళంబిదే సీతాంగనాప తే॥

క. మంగళము రామచంద్రా
మంగళ మమరేంద్ర సేవ్యమాన నరేంద్రా
మంగళము సుగుణ సాంద్రా
మంగళ మిదె తమ్మలూరి మధుదైత్యారీ.

గద్య.

ఇతి శ్రీ సీతారామచరణారవింద శేవా ధురంధర నారాయణాన్వయ పారావార సుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర సచ్చరిత్ర పిచ్చ యార్య పుత్ర సుజనవిధేయ కవితవిద్యావిశారద సుబ్రహ్మణ్య నామధేయ ప్రణీతంబైన ధర్మరాజవిజయంబను యక్షగాన ప్రబంధంబునందు సర్వంబును సంపూర్ణము.

సర్వం శ్రీ సీతారామ చంద్ర సద్గురు పరబ్రహ్మార్పణమస్తు.